ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 264 పేజీలు: 8+16 వెల: 6.50

భారత్- చైనా సరిహద్దుల్లో పెట్రోలింగ్ ఒప్పందం 5
24న ఎపి, తెలంగాణ సమస్యలపై సమావేశం 7

సోమవారం హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న గ్రూప్-1 అభ్యర్థులు

మొదలైన గ్రూప్ -1

మొదటి రోజు ఇంగ్లీష్ పరీక్ష

అరగంట ముందే గేట్లు మూసేసిన అధికారులు

27 వరకు కొనసాగనున్న పరీక్షలు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలను వాయిదా వేయాలన్న అభ్యర్థుల ఆందోళనల మధ్య పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో.. పరీక్షలు సాఫీగా ప్రారంభమయ్యాయి. మెయిన్స్ పరీక్షలు ఈ నెల 27 వరకు కొనసాగనున్నాయి. మొదటి రోజైన సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ అయిన జనరల్ ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కాగా.. మధ్యాహ్నం 1.30 గంటల లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించారు. ఆ తరువాత వచ్చిన వారిని పోలీసులు అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన కొందరు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదు. సికింద్రాబాద్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థి గోడదూకి లోనికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి బయటికి తీసుకొచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష కొనసాగింది. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టు >>2

వాయిదాకి సుప్రీం నో

నవంబర్ 20లోపు విచారణ పూర్తి చేయాలి

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన >>2

ట్రాఫిక్ సమస్యకు ఎఐతో చెక్

ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ పౌరులకే

నేరగాళ్లపై కఠిన చర్యలు

పోలీసులకు ఇచ్చే నష్ట పరిహారం పెంపు

అమరవీరుల సంస్మరణ సభలో సిఎం రేవంత్

సోమవారం హైదరాబాద్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సిఎం రేవంత్, డిజిపి జితేందర్, సిపి ఆనంద్

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ఫ్రెండ్లీ పోలీసింగ్ ఇకముందు సాధారణ పౌరులకే పరిమితమని, నేరగాళ్ల విషయంలో కఠినంగా వుండాలని సిఎం రేవంత్ రెడ్డి పోలీసులను కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అందరికి అమలు చేయడం వల్ల అనర్థాలు వస్తున్నందున చట్టాన్ని గౌరవించే సామాన్యులకు మాత్రమే అమలు చేయాల ని ఆయన తెలిపారు. గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం అనేక విషయాలపై పోలీసు శాఖకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా వున్నపుడే అభివృద్ధి జరుగుతుందని, పెట్టుబడులు వస్తాయని, ఇవన్నీ జరగాలంటే బలమైన పోలీసు వ్యవస్థ వుండాలని ఆయన అన్నారు. తెలంగాణ పోలీసు శాఖ దేశానికే తలమానికంగా వుందని ఆయన కొనియాడారు. సైబర్ నేరాల నివారణకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబడుతున్న చర్యలను ఇటీవల కేంద్రం ప్రశంసించడం ఇందుకు ఉదాహరణగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని, సైబర్ నేరాలను తుడిచి పెట్టాలని, ఈ విషయంలో >>2

108 తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లు

టోల్ ఫ్రీ నంబర్ - 1912

అత్యవసర సేవల కోసం ఏర్పాటు: డి.సిఎం భట్టి

సోమవారం హైదరాబాద్‌లో విద్యుత్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న డి.సిఎం భట్టి విక్రమార్క

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనిరీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అంబులెన్స్ (108) తరహాలో ప్రత్యేక వాహనాలను సమకూర్చింది. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెనువెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సిబిడి(సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్ట పరిచేందుకు అన్ని డివిజన్లలో ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలను సోమవారం నాడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ విడిజన్లు ఉన్నాయని, ప్రతి డివిజన్‌కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామన్నారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్,వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామన్నారు.ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తి >>2

నవంబర్ 1 నుంచి రిజిస్ట్రేషన్లకు కొత్త ఛార్జీలు

నిబంధనల ప్రకారం యేడాదికోసారి భూముల మార్కెట్ విలువ సవరణ

2021లో చివరి సారిగా భూముల విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణలో భూమల మార్కెట్ విలువలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నవంబరు 1 నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు అమలులోకి రానున్నాయి. కాంట్రాక్టు ఏజెన్సీ అయిన సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ (సీఈజీఐఎస్) ఇచ్చే నివేదికపైనే ఆధారపడకుండా రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల నుంచి కూడా ప్రతిపాదనలు పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, ప్రస్తుతం చదరపు అడుగు ఫ్లాట్ ధర రిజిస్ట్రేషన్ శాఖ విలువ ప్రకారం నగరాల్లో సగటున రూ.3200గా ఉంది. దీన్ని 30శాతం రూ.960 మించకుండా పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సాగుభూములు, స్థలాల విషయంలో ఇప్పుడున్న విలువను సవరించి గజం ధర రూ.1000 ఉంటే దాన్ని సవరించి రూ.2 వేలకు పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. తెలంగాణలో భూముల మార్కెట్ విలువను సవరించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ, స్టాంపు డ్యూటీ సవరణపై సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గత ఏడాది ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు అనూహ్యంగా పెరిగినా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం మాత్రం అందుకు తగ్గట్టుగా పెరగడం లేదని దీనికి గల కారణాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. మార్కెట్ విలువకు, భూముల వాస్తవ విక్రయ ధరకు మధ్య వ్యత్యాసం ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆ శాఖ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కాగా, నిబంధనల ప్రకారం ప్రతీ ఏటా భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉన్నా అది పాటించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో భూముల విలువ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. అయితే, అప్పటికి, ఇప్పటికీ చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, అమ్మకపు దరకు భారీ వ్యత్యాసం ఉందని సమావేశంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో భూములకు రికార్డుల ప్రకారం ఉన్న ధర, వాస్తవ మార్కెట్ ధరకు ఎంత వ్యత్యాసం ఉన్నదో అధ్యయనం చేసి ఆమేరకు రిజిస్ట్రేషన్ చార్జీలు ఎంతమేరకు పెంచవచ్చో అధ్యయనం చేయాలని సూచించారు. దీంతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించే దిశగా భూముల మార్కెట్ ధరలను సవరించాలని సూచించారు. రాష్ట్ర >>2

తెలంగాణ భవన్‌లో సోమవారం మీడియాతో కెటిఆర్

ప్రజలపై విద్యుత్ భారం 18 వేల కోట్లు

విద్యుత్ నియంత్రణ మండలిని కలిసిన కెటిఆర్ బృందం

కాంగ్రెస్, బిజెపి నేతలవి రహస్య ఒప్పందాలు: కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21: విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలకు తిరస్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) చైర్మన్ రంగారావును కలిసి వారు వినతి పత్రాన్ని అందించారు. తర్వాత తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పేర్లు చెప్పి రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందన్నారు. ఇంత భారీగా ప్రజలపైన విద్యుత్ భారాన్ని మోపడం దారుణం. ఇప్పటికే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని పారిశ్రామికరంగం వరకుఅన్ని సంక్షోభంలో కూరుకుపోయాయని కెటిఆర్ ధ్వజమెత్తారు. గృహ వినియోగదారులకు సైతం స్థిర చార్జీల పేరుతో విద్యుత్ భారం వేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పారిశ్రామిక రంగానికి సంబంధించి అన్ని కేటగిరీలకు ఒకటే రేటు నిర్ణయించాలన్న ప్రయత్నం చేస్తుందన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ ద్వారా >>2

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

ఐదుగురు మావోయిస్టులు మృతి

పోలీసులకు గాయాలు

మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహదుల్లో ఘటన

చర్ల ప్రభాతవార్త: మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సరిహద్దు ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని నారాయణపూర్ జిల్లా కోపర్షి బుమ్రాగఢ్ అటవి ప్రాంతంలో బద్రతా బలగాలకు మావోయిస్టులకీ భీమర ఎదురుకాల్పులు రిగాయి. కోప్రి భామ్రాగడ్ డివిజన్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఐదురుగు మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు మావోయిస్టులుల సామాగ్రి లభ్యంమైయ్యాయి. త్వరలో మహారాష్ట్రలో >>2

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న తెలంగాణ మంత్రుల బృందం

సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రుల బృందం

మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్ సందర్శన

హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎంపిలు చామల కిరణ్‌కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, పురపాలక శాఖ ప్రన్సిపల్ సెక్రటరీ దానకిషోర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు. సియోల్‌లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌లను ఈ బృందం సందర్శించింది. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీ సైక్లింగ్‌కు వేస్ట్ టూ ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగర పాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రచారం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 సంవత్సరాలలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తుంది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. >>2

పూడికే పుత్తడి!

28317 క్యూబిక్ మీటర్ పూడిక 1టిఎంసి నీటితో సమానం

28317 క్యూబిక్ మీటర్లలో 8వేల క్యూబిక్ మీటర్ల ఇసుక

పూడికలోని ఇసుకతో రూ.1710.60 కోట్లు సీనరేజి ఆదాయం

జిఎస్‌టీ రోడ్డుపన్నులు ఆదాయంతో పాటు వ్యవసాయాభివృద్ధి

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త: తెలంగాణ నీటిపారుదలశాఖ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక పుత్తడిగా మారి ప్రభుత్వానికి కాసుల వర్షం కురిపించబోతున్నది. రాష్ట్రంలోని159 భారీ,మధ్యతరహా ప్రాజెక్టుల్లో 280టిఎంసిల నీటిసామర్థ్యం పూడిక కారణంగా కోల్పోయామని నీటిపారుదలశాఖ గణాంకాలు వివరిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల్లో పూడిక తొలగిస్తే అందులో ఇసుక నుంచే రూ.1710 కోట్లు సీనరేజి కింద మరో 59 కోట్లు సిజిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి ద్వారా, సర్వీసుటాక్స్‌రోడ్ రిపేర్ టాక్స్ కింద మరో వంద కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టులలో 28317 క్యూబిక్‌మీటర్ల పూడిక చేరితే ఒక టిఎంసి నీటి నిలుపుకొనే సామర్థ్యం తగ్గుతుంది. ఒక టిఎంసి నీటి పరిమాణం తగ్గించిన పూడికలో కనిష్ఠంగా 7నుంచి 8వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ఉంటుంది. మిగితాది మట్టి ఇతర వ్యర్థపదార్థరాలు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో పూడిక తీయడం అత్యధిక ప్రాధాన్యత అంశంగా తీసుకొంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేషనల్ ఫ్రేమ్ వర్క్‌కింద 14 ప్రాజెక్టులలో పూడికపై అధ్యయనం చేసింది. తెలంగాణ ఇంజనీరింగ్ రిసెర్చ్‌లాబ్ 8 ప్రాజెక్టులను అధ్యయనం చేసింది. వీటిలో 18 ప్రాజెక్టులలో పూడిక తీసేందుకు ప్రభుత్వం గ్లోబల్ టెండర్లు పిలిచేందుకు సన్నద్ధం అవుతోంది. ఆధునికయంత్రాలతో పూడికనుంచి ఇసుకను వేరుచేసి దానిని కూడా విక్రయించి ప్రాజెక్టుల అభివృద్ధికి ఖర్చు చేయాలనే సంకల్పంతో నీటిపారుదలశాఖ కార్యచరణ రూపొందించుకొంటున్నట్లు తెలిసింది. గోదావరిలో సెడిమెంటేషన్ అధికంగా ఉండటంతో అక్కడి ప్రాజెక్టులో చేరిన పూడికలో అత్యధికంగా >>7

సోమవారం న్యూఢిల్లీలో ఎన్‌డిటివి వరల్డ్ సమ్మిట్-2024లో పాల్గొన్న ప్రధాని మోడీ

108 తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లు

>> స్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని పేర్కొన్నారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్‌తో 24 గంటల పాటు సిద్ధంగా ఉంటారన్నారు. ప్రతి వాహనంలో థర్మో విజన్ కెమెరాలు,పవర్ రంపము మిషన్, నిచ్చెనలు,ఇన్సులేటర్లు,కండక్టర్లు,కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలు, సాధనాలతో ఈ వాహనం సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయని, వాహనాలు ట్రాన్స్‌ఫార్మర్లను లాగ గలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని, ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువ సమయంలో తరలించడానికి,మార్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.టిజిఎఐఎంఎస్ యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుందని, సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ వాహనాలను విద్యుత్ అంబులెన్స్‌లు అని పిలవచ్చు,ఇవి ఎలక్ట్రికల్ ఎమెర్జెన్సీలను అత్యవసరంగా సరిదిద్దడానికి సహాయపడుతాయని,తద్వారా వినియోగదారులకు వేగంగా,మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ వాహనాలు దిగ్విజయంగా సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,సిఎండీలు ముషారఫ్ అలీ, వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదలైన గ్రూప్ -1

>> ఆశ్రయించిన నేపథ్యంలో కోర్టు పరీక్షల నిర్వహణను వాయిదా వేయడానికి నిరాకరించింది. దీంతో అభ్యర్థులు సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించగా.. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ.. పరీక్షల నిర్వహణను ఈ సమయంలో వాయిదా వేయలేమని స్పష్టం చేయడంతో పరీక్షలు సోమవారం సాఫీగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. జూన్ 9న రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 897 కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. పరీక్షకి 4,03,667 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,03,645 మందికి హాల్ టికెట్లను టీజీపీఎస్‌సీ జారీ చేయసింది. అందులో 3,02,172 మంది పరీక్షకి హాజరయ్యారు.

వారిలో 31,383 మంది 1:50 మెరిట్ ప్రకారం మెయిన్స్ పరీక్షలకి ఎంపిక చేస్తూ హాల్ టికెట్లను జారీ చేసింది టీజీపీఎస్‌సీ. అక్టోబరు22న పేపర్-1 జనరల్ ఎస్సె, అక్టోబర్23న పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండర్ జియోగ్రఫీ, అక్టోబర్ 24న పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్, అక్టోబర్ 25న పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, అక్టోబర్ 26న పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్, అక్టోబర్ 27న పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ సబ్జెక్టులపై వ్యాసరూప విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి ... మొత్తం 46 కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర ఒక ఎస్ఐ, ఒక మహిళా కానిస్టేబుల్‌తోపాటు మొత్తం ఆరు మంది కానిస్టేబుల్స్‌లో భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రం దగ్గర ఐదు మంది కంటే ఎక్కువ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

>> జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు విఘాతం కల్పించేందుకు ఈ సమావేశం అయినట్లు మహారాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించినట్లు తెలిసింది. గడ్చిరోలి అడిషనల్ సూపర్‌డెంట్ ఆఫ్ పోలీస్ యతీష్ దేశ్ ముఖ్ అడిషనల్ సూపరిండెంట్ పోలీస్(అడ్మినిస్ట్రేషన్) ఎం.రమేష్ నేతృత్వంలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో సి-60 పాత్ ఫైండర్ సిఆర్‌పిఎఫ్ బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు.

నవంబర్ 1 నుంచి రిజిస్ట్రేషన్ కొత్త ఛార్జీలు

>> బడ్జెట్‌లో నిర్దేశించిన మేరకు వార్షిక లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ మధ్య కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా తగ్గుముఖం పట్టింది. దీంతో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖకు ఆదాయం గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో దీంతో ప్రస్తుతం ఉన్న దరలకు అనుగుణంగా 30 నుంచి 60 శాతం మేర మార్కెట్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు అమలులోకి వస్తే రూ.50 లక్షలు ఉన్న ఫ్లాట్‌పై అదనంగా మరో రూ.12 లక్షల భారం కొనుగోలు దారునిపై పడనుంది. ఇప్పటికే సవరించిన రిజిస్ట్రేషన్ చార్జీలపై నివేదిక సిద్ధం చేసిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు దానిని సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించినట్లు సమాచారం. దీనికి అనుమతి రాగానే కొత్త దరల పెంపు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఆ తరువాత నవంబర్ 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి రానున్నాయి.

సియోల్‌లో పర్యటిస్తున్న

మంత్రుల బృందం

>> సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలో నాలుగవైపులకు తరలిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో ఎనిమిది వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకేవైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు.

ట్రాఫిక్ సమస్యకు ఎఐతో చెక్

>> పోలీసులకు తాను పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని సిఎం తెలిపారు. డ్రగ్స్ విషయంలో పంజాబ్ నేడు ఎలా వుందో అందరు చూస్తున్నారని, ఈ పరిస్థితి తెలంగాణకు రా కుండా వుండాలంటే ఇప్పటి నుంచే కఠినంగా వుండాలని, తెలంగాణ మీదుగా జరిగే గంజాయి రవాణను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని ఆయన కోరారు. పోలీసులు సా మాన్యుల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని, తమ బాధలను చెప్పుకునేందుకు వచ్చే వారితో మర్యాదగా వుండాలని సిఎం కోరారు. పోలీసుల పనితీరు ఆధార ంగానే ప్రభుత్వం పనితీరు ఆధారపడి వుందని, ఈ విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రజలు పోలీసు శాఖ గురించి గొప్పగా చెప్పుకునే విధం గా పోలీసుల పనితీరు వుండాలని ఆయన కోరారు. సామాన్యుల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు కృషి చేయాలని, ఇదే సమయంలో నేరగాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఆయన కోరారు. నగరంలో కొన్నిచోట్ల దేవాలయాలను కొందరు టార్గెట్ చేయడం కేవలం స్వార్థ రాజకీయల కోసమేనని ఆయన అన్నారు. ఈ తరహా ఘటనలకు పాల్పడే వారిపై కఠినంగా వుండాలని ఆయన ఆదేశించారు. జంట నగరాలతో పాటు శివార్లలో ట్రాఫిక్ గజిబిజిని చక్కదిద్దేందుకు కృత్రిమ మేధస్సు(ఎఐ) ను వాడాలని సిఎం సూచించారు. ఈ తరహా టెక్నాలజి కొన్నిచోట్ల వాడుతూ మంచి ఫలితాలు సాధిస్తున్నందున హైదరాబాద్‌లో దీనిని అమలు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘనుల విషయంలోనూ కఠినంగా వుండాలని ఆయన సూచించారు. గ్రేటర్ హైద రాబాద్‌లో ట్రాఫిక్ సమస్య మరింత ముదరక ముందే ప రిష్కారం చూడాలని ఆయన కోరారు.

విధి నిర్వహణలో మరణించిన పోలీసులకు ఇచ్చే నష్ట పరిహారం పెంపు

పోలీసుల ఉద్యోగాన్ని కొందరు చులకన చేయడం సరైంది కాదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీసు ఉద్యోగం అంటే ఒక బావోద్వేగం, ఒక బాధ్యతగా ఆయన అ భివర్ణించారు. పోలీసు శాఖలో కానిస్టేబుళ్లు కూడా ఉన్నత విద్యావంతులు వున్నారని, వారంతా దేశానికి సేవ చేసేందుకు వచ్చారని ఆయన తెలిపారు. విధి నిర్వహణ లో మరణించి పోలీసులకు ఇచ్చే నష్ట పరిహారం భారీగా పెంచినట్లు సిఎం ప్రకటించారు. కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు విధుల్లో వుండి ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం అందుతుందని సిఎం తెలిపారు. ఎస్ఐ నుంచి ఇన్‌స్పెక్టర్ల వరకు విధుల్లో వుండి చనిపోతే వారి కుటుంబాలకు కో టి 25 లక్షల రూపాయలు, డిఎస్‌పి, అదనపు ఎస్పీ స్థాయి అధికారులు విధుల్లో వుండి చనిపోతే వారి కుటుంబాలకు కోటి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం, ఎ స్‌పి నుంచి అంతకు పై స్థాయి ఐపిఎస్ అధికారులు విధుల్లో వుండి చనిపోతే వారి కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్ట పరిహారం ఇస్తామని సిఎం తెలిపారు. ఇదే సమయంలో విధి నిర్వహణ సందర్భంగా శాశ్వత అంగ వైకల్యం కలిగిన వారికి కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు 50 లక్షల రూపాయలు, ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, డిఎస్‌పి, అదనపు ఎస్‌పి వరకు 60 లక్షల రూపాయలు, ఎస్‌పి నుంచి అంతకు పై స్థాయి ఐపిఎస్ అధికారులకు కోటి రూపాయలు సహాయంగా అందిస్తామని ఆయన తెలిపారు. దీంతో పాటు తీవ్రంగా గాయపడ్డ వారు కానిస్టేబుల్ నుంచి అదనపు ఎస్‌పి వరకు పది లక్షల రూపాయలు అంతకు పైస్థాయి అధికారులకు మరిం త సహాయం ఇస్తామని సిఎం తెలిపారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు సర్కారు ఎల్లవేళలా అండగా వుంటుందని సిఎం తెలిపారు. ఈ ఏడాది నక్సల్స్ ఆపరే షన్‌లో చనిపోయిన గ్రే హౌండ్స్ కమాండర్ ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని సిఎం ఈ పందర్భంగా పరామర్శించారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ ఈ ఏడాది దేశ వా ప్తంగా 214 మంది పోలీసులు అమరులు కాగా అందులో తెలంగాణలో ఒకరున్నారని తెలిపారు. పోలీసు శాఖ పటిష్టతకు సర్కారు అందిస్తున్న చేయూతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తాతో పాటు సిటీ కొత్వాల్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు, విశ్రాంత డిజిపిలు హాజర య్యారు.

కోర్టుకు నవంబర్ 22న వ్యక్తిగతంగా హాజరు కండి

పవన్ కల్యాణ్‌కు సిటీ సివిల్ కోర్టు సమన్లు జారీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు హైదరాబాద్‌లోని సిటి సివిల్ కోర్టు సమన్లు జారీ చేసింది. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో ఈ సమన్లు జారీ చేసింది. లడ్డూ నాణ్యతపై పవన్ చేసిన వ్యాఖ్యలతో హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ రామారావు అనే న్యాయవాది పిటీషన్ వేశారు. ఆధారాలు లేకుండా లడ్డూ నాణ్యతపై వ్యాఖ్యలు చేశారని తన పిటీషన్‌లో రామారావు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా గ్యాగ్ ఆర్డర్ ఇవ్వాలని కోర్టును కోరారు. పవన్‌తో పాటు తెలంగాణ సిఎస్‌కూ,హోం ప్రిన్సిపల్ సెక్రటరీకి నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో పవన్ వ్యాఖ్యలను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ కోరారు. ఈ పిటీషన్‌ను విచారించిన సిటీ సివిల్ కోర్టు పవన్‌కు సమన్లు జారీ చేసింది. నవంబర్ 22న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని సమన్లలో పేర్కొంది. తదుపరి విచారణను 23కు వాయిదా వేసింది.

గవర్నర్‌తో బిసి కమిషన్ భేటీ

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో బీసీ కమిషన్ భేటీ అయింది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను నిర్ణయించేందుకు జరగనున్న అన్ని కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సమగ్ర సర్వే షెడ్యూల్‌కి సంబంధించిన వివరాలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి సోమవారం రాజ్‌భవన్‌లో కలిసి వివరించినట్టు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీతో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. బీసీ కమిషన్ ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాల, సమగ్రంగా సేకరించిన కులాల వివరాలను గవర్నర్ దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ నెల 28 నుంచి నవంబర్ 8 వరకు ఉమ్మడి 10 జిల్లాల్లో పర్యటించనున్నట్టు బీసీ కమిషన్ చైర్మన్ తెలిపారు. జిల్లాల్లో కలెక్టర్ల అధ్వర్యంలో కులాల వారీగా సమగ్రంగా వివరాలను సేకరిస్తామని నిరంజన్ తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర కుల గణనను చేపట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీసీ కమిషన్ జిల్లాల పర్యటను ఖరారు చేసింది.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం ఢిల్లీలోని జాతీయ పోలీసు మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

ప్రజలపై విద్యుత్ భారం 18 వేల కోట్లు

>> మోపాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు.గతంలో ట్రూఅప్ చార్జీలు రూ.12,500 కోట్లు పెంచాలని విద్యుత్ సంస్థల కోరాయని, ఆ భారాన్ని గతంలో ప్రభుత్వమే భరించిందని,ప్రజలపై వేయలేదన్నారు. 300 యూనిట్లు దాటితే ప్రస్తుతం యూనిట్‌కు రూ.10 ఫిక్స్‌డ్ చార్జీ వసూలు చేయాలని, ఏకంగా రూ.50కు పెంచాలని ప్రతిపాదన చేశారని, ప్రస్తుతం ఉన్నతానికంటే 5 రెట్లు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని,య ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని, ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితిని ఇబ్బందుల్లోకి నెడుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను కోరినట్లు తెలిపారు. తక్షణమే విద్యుత్ చార్జీలను పెంచాలని 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని, డిస్కంలు ఇచ్చిన ప్రతిపాదన ప్రజలపై అత్యంత భారాన్ని మోపుతుందన్నారు. గతంలో ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలపైన విద్యుత్ చార్జీల భారాన్ని వేయలేదని, కాంగ్రెస్ పార్టీ అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఉన్న విద్యుత్‌ను ఊడగొట్టే ప్రయత్నం చేస్తుందని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు రహస్య మిత్రులని కెటిఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కు అంత బాధ ఎందుకని ప్రశ్నించారు. బండి సంజయ్ కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంగ్రెస్,బిజెపి నేతలని రహస్య ఒప్పందాలని, ఖచ్చితంగా బయటకు వస్తాయని కెటిఆర్ అన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ అశోక్‌నగర్‌కు వచ్చి వార్షి కోత్సవం జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. ముత్యాలమ్మ గుడిపై దాడిని తాను ఖండిస్తే తప్పేంటీ అని ప్రశ్నించారు. తాను ట్వీట్ చేసినందుకు సైబర్ క్రైమ్ అధికారులు లేఖ పంపారని అన్నారు. పరిశ్రమలన్నింటికీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని కెటిఆర్ అన్నారు. ఇది చాలా అసంబద్ధమైన,సిల్లీ ఆలోచన పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్రా అంటున్నారని, కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తర్వాత కేస్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై కూడా ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని కెటిఆర్ అన్నారు. అడ్డగోలుగా చార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ చైర్మన్‌ను కోరామని పేర్కొన్నారు. ఈనెల 23న పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొనాలని ఈఆర్సీ చైర్మన్ కోరారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్నయాలకు వ్యతిరేకంగా ఈనెల 23న హియరింగ్స్‌లో మా వాదనలు వినిపిస్తామని చెప్పారు.

వారం - వర్జ్యం

తేది : 22-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా.1.29
ఆరుద్ర తె.5.38
వర్జ్యం : మ.2.10-3.45
దు.ఉ.8.30-9.17,(2) రా.10.30-11.17
శుభసమయం:ఉ.7.30-8.20, సా.5.00-5.30
రాహుకాలం - మ.3.00-4.30

వార్తాఫలం

మేషం : బంధువులతో ఏర్పడిన మనస్పర్థలు పరిష్కరించుకొంటారు. పెట్టుబడులలో స్వల్పలాభాలు పొందుతారు.

వృషభం : ఆర్థిక వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. ఇంటా బయటా చికాకులు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

మిథునం: ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

కర్కాటకం : భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

సింహం: ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాహ యత్నాలు నిదానంగా సాగుతాయి.

కన్య : కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. పెట్టుబడులకు తగిన సమయం.

తుల : దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు.

వృశ్చికం: బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

ధనుస్సు: ఆర్థిక వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

మకరం: మిత్రుల సాయంతో ముందుకు సాగుతారు. కాంట్రాక్టులు పొందుతారు. వృత్తి,వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

కుంభం: దీర్ఘకాలిక సమస్యలు చాకచక్యంగా పరిష్కరించుకొంటారు. నంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

మీనం : ఉద్యోగులకు విధి నిర్వహణలో ఎదురైన చికాకులు తొలగించుకొంటారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సుప్రీం నో

>> పిటిషన్లపై విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకూ సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించలేదు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్న సమయంలో ఇప్పుడు జోక్యం చేసుకోవడం భావ్యంకాదని, తమ తుది తీర్పునకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా చెప్పిందని సీజేఐ గుర్తు చేశారు. విచారణ సందర్భంగా అభ్యర్థుల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సుమారు 14 సంవత్సరాల తరువాత గ్రూప్-1 పరీక్ష జరుగుతోందని.. 2014లో రాష్ట్రం విడిపోయిన తరువాత తొలిసారి పరీక్ష జరుగుతోందని కోర్టుదృష్టికి తీసుకొచ్చారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29 తీసుకొచ్చిందని.. ఆ కారణంగా వేల మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకి దూరం అవుతున్నారని.. వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వారు కూడా ఉన్నారని చెప్పారు. తమకు కూడా పరీక్ష నిర్వహించాలని.. అందుకు అనుగుణంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కపిల్ సిబలన కోర్టును కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని.. హైకోర్టు తుది తీర్పునకు లోబడి తదుపరి చర్యలు ఉండాలని ఆదేశాల్లో ఉందని.. అందుకు అనుగునంగానే తాము గ్రూప్-1 పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అన్ని విషయాలు రాష్ట్ర హైకోర్టు చూసుకుంటుందని .. సోమవారం జరిగే పరీక్షను నిలుపుదల చేయడం సాధ్యం కాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న ఈ పరిస్థితుల్లో తాము జోక్యం చేసుకోవడం భావ్యం కాదని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారం హైకోర్టులో ఇంకా పెండింగ్‌లో ఉన్నందున హైకోర్టు తుది విచారణ చేపడుతుందన్నారు. నవంబర్ 20లోపు గ్రూప్-1 వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై తుది విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సీజేఐ ధర్మాసనం హైకోర్టుకి సూచించింది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల విడుదలకు ముందే ఈ కేసులో తుది విచారణను ముగించాలని ధర్మాసనం హైకోర్టుకి సూచించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారరణను ముగిస్తూ సోమవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 250292
2nd Prize Rs.7000/- 01442
3rd Prize Rs.3500/-
13531 13793 22822 40827 48101
49618 53881 64071 66218 96773
4th Prize Rs.200/-
2230 2324 4264 4424 5054
6076 6822 8183 8493 9118
5th Prize Rs.100/-
0145 1037 2296 4061 4066
5175 6106 9119 9174 9505
6th Prize Rs.50/-
0070 1672 3494 5287 6572 8671
0126 1757 3514 5300 6633 8677
0152 2049 3623 5360 6701 8768
0269 2055 3692 5506 6778 8814
0276 2305 3718 5543 7054 8867
0407 2319 3783 5574 7079 9190
1122 2330 3786 5771 7141 9278
1187 2413 3795 5772 7364 9465
1217 2449 3894 5779 7371 9643
1281 2527 3960 5857 7416 9707
1355 2618 3987 5864 7475 9718
1405 2676 4097 5890 7861 9771
1431 2805 4343 6304 7986 9821
1470 2939 4529 6432 7997 9898
1489 3360 4533 6441 8126 9977
1567 3396 4961 6463 8146
1568 3476 5222 6557 8150

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 613507
2nd Prize Rs.7000/- 63077
3rd Prize Rs.3500/-
05802 10127 14715 16030 24590
25789 25870 55456 59856 65732
4th Prize Rs.200/-
0051 0638 0986 2879 3767
4365 4693 6987 8445 8494
5th Prize Rs.100/-
1019 2214 2518 4089 4649
5686 6705 8327 9152 9253
6th Prize Rs.50/-
0026 1104 3144 4991 6960 8935
0186 1120 3184 5063 6966 9032
0215 1235 3355 5213 7061 9180
0442 1386 3454 5266 7137 9192
0501 1420 3471 5446 7442 9245
0542 1427 3550 5492 7809 9248
0641 1527 3563 5513 7867 9475
0716 1576 3637 5543 7898 9482
0763 1753 3915 5584 8006 9553
0766 1849 4387 5745 8052 9615
0777 1897 4560 5866 8075 9677
0800 1906 4579 5997 8143 9774
0877 1948 4618 6199 8189 9805
0959 2029 4705 6569 8344 9809
0988 2366 4816 6605 8438 9872
0993 2562 4940 6723 8485
1074 2782 4957 6841 8807

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 254929
2nd Prize Rs.7000/- 65949
3rd Prize Rs.3500/-
19230 23382 40783 43493 61844
67335 67565 75102 77941 78381
4th Prize Rs.200/-
0914 3782 4237 5947 6166
7252 7987 8017 9284 9917
5th Prize Rs.100/-
0030 0415 0738 0850 3074
3519 4125 5424 6071 8925
6th Prize Rs.50/-
0133 1423 3151 4948 6520 8545
0211 1494 3162 5294 6562 8646
0259 1533 3266 5321 6586 8736
0402 1632 3276 5428 6628 8810
0486 1662 3297 5468 7016 9062
0498 1686 3361 5481 7362 9084
0598 1739 3700 5521 7441 9489
0625 1934 3738 5740 7473 9495
0767 1969 3882 5807 7629 9554
0880 2027 3909 6004 7685 9640
1024 2080 3925 6011 7703 9827
1073 2211 3938 6059 7911 9848
1190 2327 3993 6093 7972 9899
1228 2465 4428 6180 8161 9906
1249 2708 4521 6316 8202 9996
1352 2795 4606 6325 8239
1419 3015 4826 6496 8470

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 572322
2nd Prize Rs.7000/- 30421
3rd Prize Rs.3500/-
25399 29189 35914 42143 44524
48747 59942 61229 88295 94808
4th Prize Rs.200/-
1062 1741 2331 2610 3167
5774 6946 7183 7281 7457
5th Prize Rs.100/-
2997 3343 3369 3452 3538
4814 5177 5357 8904 9805
6th Prize Rs.50/-
0071 2276 4582 6202 7753 8377
0291 2388 4636 6294 7791 8383
0470 2648 4777 6382 7815 8426
0666 2816 4824 6719 7833 8677
0670 2869 4878 6857 7870 8845
0723 2900 4916 6863 7889 8919
0965 2907 4961 6908 7898 8

గ్రూప్-1పై తుదిదాకా పోరాటం

హైకోర్టు నిర్ణయం వరకు ఫలితాలు వెల్లడించొద్దన్న సుప్రీం

జిఒ 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం: కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21: గ్రూప్1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తేల్చి చెప్పారు. జీవో 29,జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరఫున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణకుమార్,దాసోజు శ్రవణ్... 10 మంది గ్రూప్1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. తమ పిటీషన్ తరఫున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు, సోమవారం పరీక్ష ఉంది కాబట్టి... ఈ సమయంలో ఆపడం సరైంది కాదని కోర్టు భావించింది. గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటీషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కెటిఆర్ తెలిపారు.

కెసిఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చామని, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చామన్నారు. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చామన్నారు. జీవో 29పై తాము జూన్,జూలై నుంచి మొత్తుకుం టున్నామన్నారు. అసెంబ్లీలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్సీ,దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య నిర్వహించారని కెటిఆర్ ధ్వజమెత్తారు. 563 పోస్టులకు 30వేల మందికి పైగా పోటీ పడుతున్నారని, వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ, ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది. తుది తీర్పు వచ్చేదాక ఆగండి అంటే కూడా కనికరించలేదు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జీవో 55కి తూట్లు పొడిచింది. తెంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరి స్తోందని, హైకోర్టులో కూడా గ్రూప్1 అభ్యర్థులు తరఫున కొట్లాడుతామని, టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు, ఇప్పుడేమో వారిని జీవో29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారని అన్నారు.

మళ్లీ బెదరింపు కాల్‌చేస్తే నోఫ్లైజోన్‌లో చేరుస్తా..

కఠిన చర్యలకు అనుగుణంగా చట్టంలో సవరణలు

కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: విమానయాన భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యతాంశమని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ

ఇప్పటివరకూ వచ్చిన బెదరింపులన్నీ బూటకమేనని అన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉందని, దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఈ బెదరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి అత్యంత సునిశితంగా ఉంటుందని, అంతర్జాతీయ విధి విధానాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. బెదరింపు కాల్స్, సోషల్‌మీడియా పోస్టులు పెట్టేవారికి జీవితఖైదు విధించేలా చట్ట పరమైన మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విమానంలోకి బోర్డింగ్ అయ్యాక బెదరింపులకు పాల్పడితే ఇలాంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయని, కానీ ఇతరప్రాంతాల్లో బెదరించిన వారికి కూడా వీటిని వర్తింపచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు. అక్టోబరు 14నుంచి విమానాలకు సుమారు 100కిపైగా బెదరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమాన్‌యాన భద్రత నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతోకూడా చర్చలుజరుపుతుననట్లు తెలిపారు. గతవారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించామని, అత్యంత వేగంగా దిద్దుబాటుచర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. తప్పుడు బెదిరింపులే అయినా భద్రత, సురక్షిత విషయంలో రాజీలేదన్నారు. ప్రయాణీకుల ప్రాణాలేమాకు ముఖ్యమని అదే సమ యంలో ఒక్కవిమానాన్నయినా దారిమళ్లించాలనో, జాప్యం చేయాలనో మేం అనుకోవడంలేదని హోంశాఖ ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతంచేస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు శనివారం ఒక్కరోజే 30కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా ఆదివారం ఒక్కరోజే 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తోపాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపారు. అయితే ఈవారంలో వచ్చిన ఫిర్యాదుల్లో 90శాతం బూటకపు బెదిరింపులేనని మంత్రి వివరించారు.

పంటల డిజిటల్ సర్వేపై పునరాలోచించాలి

వ్యవసాయ విస్తరణ అధికారుల డిమాండ్

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణలో చేపట్టిన వ్యవసాయ పంటల డిజిటల్ సర్వేపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులు డిమాండ్ చేశారు. ఏడేళ్ల క్రితం రాష్ట్రంలో నియమితులైన 2,100 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు నియామకం జరిగిన నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏండ్లలో విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను చర్చించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ అడ్‌హాక్ కమిటీకి ఛైర్మన్‌గా రాజ్‌కుమార్ బచావత్, కన్వీనర్లుగా పంజాల రాజు, కల్లేపల్లి పరుశురాం, బండెల సుమన్, కల్యాణిలను నియమించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 32 జిల్లాలకు కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. తదుపరి అడ్‌హాక్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నానా కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 49 రకాల సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ తరుణంలో తమను ప్రభుత్వం డిజిటల్ సర్వే చేయమనడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

వద్దంటే వాన, ధాన్యానికి లేని రక్షణ

ధాన్యం కుప్పల వద్ద రైతుల ఇక్కట్లు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: రైతులు పండించిన పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. తెలంగాణలో వరి కోతలు ప్రారంభమైన ప్రస్తుత పరిస్థితిలో వద్దంటే వానలు పడుతున్నాయి. ఎప్పుడు వాతావరణం మార్పు చోటు చేసుకుంటుందో తెలియని పరిస్థితి. వర్షం కురిస్తే టార్పాలిన్లు పట్టుకొని వరికుప్పలవైపు పరుగులు పెడుతున్నారు. ధాన్యం కొద్దిగా తడిచినా నాణ్యత ప్రమాణాలు లేవని తేమ ఎక్కువగా ఉందని కోతలు పెడుతున్నారు. కుమురంభీం తిర్యాని మండలం గిన్నిధరలిలో ఆదివారం 57 మి.మి అత్యధిక వర్షం కురిసింది. నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, ఆదిలాబాద్, యాదాద్రి మెదక్, సిద్దిపేట, ములుగు జిల్లాలలో ఓ మోస్తారు వర్షం కురియడంతో రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు. సోమవారం కూడా వరంగల్ గీసుకొండలో 72మి.మి. కాజిపేటలో 65మిమి, కరీంనగర్ చిగురుమామిడిలో 61మిమి, రాజన్నసిరిసిల్లలో 58మి.మి, మెదక్ పాతూరులో ఖమ్మం జిల్లా కొనిజర్లలో 53 మి.మి, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, జిల్లాలో 36.మి.మివర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా నారాయణ రావుపేటలో అత్యల్ప వర్షపాతం 36.3మిమి నమోదైంది. రైతు కుటుంబాలు ఇంటిల్లిపాదిగా వరి కుప్పల వద్దే దిగాలుగా కూర్చొంటున్నారు. కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యం ఆరబెట్టుకొనేందుకు వసతులు కూడా లేకపోవడంతో తీవ్రంగా రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఏటేటా కొనుగోలు కేంద్రా సంఖ్య పెరుగుతున్నా వసతులు మాత్రం మెరుగుపడడంలేదు. తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు 7139 కొనుగోలు కేంద్రాలను సివిల్‌సప్లయ్‌శాఖ ఏర్పాటు చేశారు. ప్రతి సారి మెరుగైన వసుతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు కానీ చర్యలు మాత్రం శూన్యం ఈ సారి కొత్తగా మాత్రం సన్నాలకు దొడ్డ రకాలకు వేరువేరు కొనుగోలు కేంద్రానలు ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకోవడానికి ఎలాంటి ప్లాట్ఫారమ్‌లు నిర్మించలేదు. తేమ లేదని చెబితే మళ్ళీ వెనక్కి తీసుకెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. కేంద్రాల వద్ద మైదాన, బహిరంగ ప్రదేశాల్లో ఆరబెడితే వర్షం ఎప్పుడు వస్తుందో తెలియదు. ఉపాధిహామి పథకంలో భాగంగా రాయితీతో కల్లాలను నిర్మించేందుకు గతంలో ఉన్న పథకం రైతులు తెలుసుకొని ఆదిశగా అడుగులువేస్తున్న క్రమంలో రెండేళ్ళక్రితం ఆ పథకం రద్దుచేశారు. దీనితో గ్రామాల్లో ధాన్యం ఆరబెట్టుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు.వర్షం వస్తున్న ప్రస్తుత సీజన్‌లో రేకులషెడ్డులు కొనుగోలు కేంద్రాలలోఉంటే ధాన్యంకు రక్షణ దొరికేది. ప్రతిసారి సింగిల్‌విండో కేంద్రాలు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో ప్లాట్‌ఫారం, వే బ్రిడ్జి రేకులషెడ్డు నిర్మిస్తామని హామిలు ఇవ్వడం పంట కొనుగోలు చేశాక ఈ ప్రతిపాదనలు అటుకెక్కించడం రివాజుగా మారింది. ఖరీఫ్‌లో 60.39లక్షల ఎకరాలలో వరిపంటను సాగుచేశారు. ప్రస్తుతం 146.28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

దిగుబడి అవుతుందని అంచనవేస్తున్నారు. ఇందులో 91.28లక్షల మెట్రిక్ టన్నులధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకొంది. దీనికిగాను 40లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిల్వచేయడానికి సిద్ధం చేశామని ప్రభుత్వం ప్రకటనలు చేసింది. ధాన్యం సేకరణలో పాల్గొంటున్న సింగిల్‌విండో, ఐకెపి, మెప్మా వంటి సంస్థలకు ధాన్యం నిల్వచేసుకొనే గోదాములు, వేబ్రిడ్జిలు లేవు. దీంతో కొనుగోలు చేసిన ధాన్యం లారీలు వచ్చే వరకు ఆరు బయటే నిల్వ చేయాల్సి వస్తున్నది.

కొనుగోలు కేంద్రాల్లో కూలీల కొరత

కొనుగోలు కేంద్రాలలో కూలీల కొరత కూడా అధికంగా ఉంది. పంట దిగుబడులను నిల్వ చేసేందుకు గ్రామాల్లో స్థలభావం కూడా ఉంది. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు పడదో తెలియని పరిస్థితి నెలకొంది.వర్షం కారణంగా వరిధాన్యమే కాదు ఇతర పంటలు మొక్క జొన్న, పత్తి కొనేవారు కరువైనారు.టార్పాలిన్లు లేవు. ధాన్యం గింజపొడవు అధికంగా ఉంటే అది కామన్ రకం అవుంది. సన్నధాన్యంకు కొలతలు చూసేందుకు ఊక తొలగించే పరికరం, వెర్నియర్ కాలిపర్స్ వంటి పరికరాలు చాలాచోట్ల అందుబాటులో లేవు. సన్నం దొడ్డు రకాలనిర్ధారణచేసే సాంకేతిక నిపుణులు కూడా అందుబాటులో లేరు.

యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌కు సిఎం శంకుస్థాపన

వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు

పోలీసులను స్వప్రయోజనాలకు వాడుకున్న గత ప్రభుత్వం : మంత్రి శ్రీధర్‌బాబు

యంగ్ ఇండియా పోలీసు స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: నగర శివార్లలోని మంచిరేవుల వద్ద వున్న గ్రే హౌండ్స్ విభాగంలో పోలీసులు, అగ్నిమాపక విభాగం, అబ్కారీ, ఎస్‌పిఎఫ్, జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది పిల్లల కోసం 50 ఎకరాలలో నిర్మిస్తున్న అధునాతన పాఠశాలకు సోమవారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. యంగ్ ఇండియా పోలీసు స్కూల్ పేరిట ఈ అధునాతన పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం తెలిపారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, మొదటి విడతగా ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు వుంటుందని, ఆ తరువాత దశల వారిగా డిగ్రి, పిజి వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. నేషనల్ డిఫెన్స్ అకాడమి తరహాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక వసతులతో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ వుంటుందని సిఎం తెలిపారు. హోం గార్డుల నుంచి డిజిపి స్థాయి అధికారుల పిల్లలకు ఈ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తామని ఆయన తెలిపారు. పోలీసుల సమస్యలను పరిష్కరించేందుకు తమ సర్కారు ఎల్లవేళలా సిద్ధంగా వుందని ఆయన వెల్లడించారు. పోలీసు ఉద్యోగం అంటే ఆషామాషీ కాదని, ఎంతో బాధ్యతతో కూడుకు న్నదని సిఎం తెలిపారు. మంత్రి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం స్వప్రయోజనాలకు పోలీసులను వాడుకుందని ఆరోపించారు. తమ ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుందని. ఇందులో భాగంగా పోలీసు యూనిఫాం కలిగి సిబ్బంది పిల్లల కోసం ప్రత్యేకంగా యంగ్ ఇండియా పోలీసు స్కూల్ పేరి ట అధునాతన మౌలిక వసతులతో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్న పోలీసులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో యువత కోసం మొదట యంగ్ ఇండియా యూనివర్శిటీని ఏర్పాటు చేయగా ఇప్పుడు పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను నెలకొల్పు తు న్నామని మంత్రి తెలిపారు. ఈ పాఠశాల కోసం సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారని, ఇటువంటి పాఠశాల దేశంలో ఎక్కడా లేదని ఆయన తెలిపారు. యూనిఫాం సిబ్బంది ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న క్రమంలో వారి పిల్లల కోసం ఈ తరహా పాఠశాలను ఏ ర్పాటు చేయడం ఆనందకరమని అన్నారు. భవిష్య త్తులో ఈ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు గొప్ప వారుగా సమాజానికి సేవలందించాలని ఆయన అభిలషించారు. గత ప్రభుత్వం కనీసం గ్రూప్ వన్ పరీక్షలు కూ డా నిర్వహించలేక పోయిందని, తాము ఏకంగా ఉద్యోగాలనే భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పాఠశాలకు అక్టోబరు 21వ తేదీన శంకుస్థాప చేయనున్నట్లు ఇం తకు ముందే సిఎం ప్రకటించగా దీనికి అనుగుణంగానే సోమవారం ఉదయం సచివాలయం నుంచి జిఓ విడుదలయ్యింది. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటల కు సిఎం రేవంత్ రెడ్డి సహచర మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి గ్రే హౌండ్స్ అకాడమికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో పాటు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, డిజిపి జి తేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్, గ్రే హౌండ్స్ అదనపు డిజి స్టీఫెన్ రవీంద్ర, సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి తదితరులు హాజరయ్యారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత రెండు మూడు నెలలుగా ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రజల్లో అభాసుపాలవుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో సెన్షేషనల్ కామెంట్స్‌తో ప్రజలను అయోమయానికి గురిచేస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు కప్పం కట్టడానికి ఒక్కొ నెల ఎత్తుగడ వేస్తూ ప్రజలను ఇబ్బండి పెడుతున్నారు. మేనిఫెస్టో అనేది భగవద్గీత లాంటిది అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలోని అంశాలను, హామీలను నెరవేర్చి తరువాత కొతనత అంశాలను ఎజెండాగా తీసుకుంటుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అంశాలను పక్కనపెట్టి కొత్తగా సెన్షేషనల్ విషయాలను తెరపైకి తెస్తోందన్నారు.

ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు 15,510 మంది దరఖాస్తు

రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగింపు

460 మంది వెబ్‌ఆప్షన్లు, 25 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

28న సీట్ల కేటాయింపు, 9,531 సీట్లకు కౌన్సెలింగ్

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎఎ ్సెట్- 2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌కి 15,510 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారం భమైన విషయం తెలిసిందే. సోమవారం నుంచి విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఈ నెల 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగ నుంది. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీ ఫార్మసీతో పాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టనున్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 460 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.

అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. నేటి(మంగళవారం) వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది.

212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు.. 72 ఫార్మాడీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండు కా లేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలే జీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఇరాన్‌కు పారిపోయిన హెజ్‌బొల్లా డిప్యూటీ చీఫ్

బీరూట్, అక్టోబరు 21: లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం భారీ స్థాయిలో దాడులు కొనసాగుతున్న క్రమంలో హెజ్‌బొల్లా డిప్యూటి చీఫ్ ఉన్న నయీమ్ ఖాసిమ్ ప్రాణభయంతో లెబనాన్‌ను విడిచి పారి పోయినట్లు ఇజ్రాయెల్ గుర్తిం చింది. డిప్యూటీచీఫ్ ఖాసిమ్ ఇరాన్‌కు పారిపోయినట్లు అంతర్జాతీయ పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఇపుడు హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఏకకాలంలో విభిన్న దాడులకు ఉపక్రమించింది. ఈ క్రమంలోనే హెజ్‌బొల్లా డిప్యూటీచీఫ్ నయీమ్ అక్టోబరు ఐదోతేదీనే బీరూట్‌ను విడిచి పెట్టినట్లు

వార్తలు వచ్చాయి. యుఎఇకి చెందిన ఎరెమ్‌న్యూస్ ప్రసారంచేసింది. లెబనాన్; సిరియా పర్యటనకు వెళ్లిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగచి విమానంలోనే ఆయన బీరూట్ నుంచి ఇరాన్‌కువెళ్లినట్లు తెలు స్తోంది. ఇజ్రాయెల్ ఆయనను హత్యచేసే ఛాన్స్ ఉండటంతో ఇస్లామిక్ రిపబ్లిక్‌నేతల హెచ్చరికలతోనే నయీమ్ ఖాసిమ్ లెబనాన్‌ను వదిలేసినట్లు వెల్లడించింది. గత సెప్టెంబరు 27న ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా చనిపోయాడు. నస్రల్లా మృతి తర్వాత నయీమ్ ఖాసిమ్ మూడుసార్లు మాట్లాడాడు. అందులో ఒకటి బీరూట్‌నుంచి కాగా మిగిలిరెండుసార్లు టెహ్రాన్‌నుంచి మాట్లాడారని ఈ పత్రికలు ఉటంకించాయి.

నస్రల్లా మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రైమ్‌టార్గెట్‌గా నయీమ్ ఉన్నాడు. దీనితో ఆయన ప్రాణభయంతో లెబనాన్‌నుంచి ఇరాన్‌పారిపోయాడు. మిలిటెంట్ గ్రూపుల్లో ఒకటైన షియా రాజకీయ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో నయీమ్‌ఖాసిమ్ ఒకడు. ఇజ్రాయెల్ టార్గెట్ ఉందన్న సమాచారంతోనే నస్రల్లా అజ్ఞాతంలోకి వెళ్లిన తర్వాతసభలు, ఇంటర్వ్యూలు ఇతర బహిరంగ కార్యక్రమాల్లో డిప్యూటి చీఫ్ నయీమ్‌ఖాసిమ్ నిర్వహించాడు.

నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా చీఫ్ బాధ్యతలు ఖాసిమ్‌కు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇవిఎంలను హ్యాక్ చేస్తారు.. బ్యాలట్ పత్రాలే నయం

టెస్లా అధినేత ఎలాన్‌మస్క్

వాషింగ్టన్, అక్టోబరు 21: అమెరికా అధ్యక్ష ఎన్నికలకు రెండు వారాలు మాత్రమే వ్యవధి ఉన్న తరుణంలో అటు అభ్యర్థులు, ఇటు అభ్యర్థుల తరఫున మద్దతుదారులు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ఎన్నికల్లో ఈవీఎంలకంటే బ్యాలట్ పత్రాలే

నయం అని వ్యాఖ్యలు చేసారు. ఈవీఎంలను సులభంగా హ్యాక్‌చేసే ప్రమాదం ఉందని, అదే బ్యాలట్ పత్రాలయితే ఓటర్లు యధేచ్ఛగా నిష్పాక్షికంగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోగలుగుతారని అన్నారు. ఈవిఎంలు ఎన్నికల్లో రిగ్గింగ్ చేస్తున్నారని, కృత్రిమ మేధ పరిజ్ఞానంతో ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చన్నారు. బ్యాలట్ పత్రంతో నిర్వహిస్తే చేత్తో ఓట్ల లెక్కింపు ఎన్నికలను ఎలాన్ మస్క్ సమర్థించారు. పెన్సిల్వేనియాలో ఒక ప్రచార సభలోమస్క్ మాట్లాడుతూ నేను ఒక టెక్నాలజిస్ట్ అని కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను సులభంగా హ్యాక్ చేయవచ్చని అన్నారు. ఎన్నికల్లో డొమినియన్ కంపెనీ ఇవిఎంల వాడకాన్ని మస్క్ వ్యతిరేకించారు. దేశమంతా బ్యాలట్ పేపర్‌తో ఎన్నికలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రచారంకోసం ట్రంప్‌కు భారీ స్థాయిలో నిధులిస్తానని ప్రకటించిన మస్క్ డెమొక్రట్ అభ్యర్థికంటే రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి అన్నివిధాలా అర్హులని ప్రచారం హోరెత్తించారు.

నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం

4న జరగాల్సి ఉండగా వాయిదాపడిన భేటీ

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి నియామకం కోసం ఏర్పాటు చేసిన సెర్చ్ కమిటీ సమావేశం నేడు(మంగళవారం) జరగనుంది. ఈ నెల 4న సెర్చ్ కమిటీ సమావేశం జరగాల్సి ఉండగా.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నామినీ అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సమావేశం నేడు జరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని 8 యూనివర్సిటీలకి సెర్చ్ కమిటీలు జరగగా.. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీతోపాటు జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్

వార్త

మాట ఇవ్వడానికి తొందరపడొద్దు, ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు. మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

-లియో టాల్‌స్టాయ్

కష్టాల సాగులో కర్షకులు!

డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈసంపాదన ఆరాటంలో మంచి, చెడు, నీతి నియమాలన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదని చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్దిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే సెలవిచ్చారు. బడ్జెట్‌లు పరిశీలిస్తే వేలు, లక్షల కోట్లు కేటాయిస్తున్నారు, వెచ్చిస్తున్నట్లు చెప్తున్నారు. ఆ కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థం కావడంలేదు. భూమిని నమ్ముకున్న వారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగామారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయనిరాకరణ, మరోపక్క తోటిమనిషిచేస్తున్న దోపిడీకి అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు పాల్పడుతున్నారు. మరో జీవనోపాధిలేక, రాక, ఏ అవకాశం లేకనేగ్రామాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాల బాటపట్టారు. కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమందివ్యవసాయ కూలీలు, రైతులు వలస వెళ్లారో బయటపడింది. ప్రకృతి కూడా రైతుపై పగబట్టినట్టుగా వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో అతలాకుతలం అవుతున్నారు. నిన్న, మొన్నటి వరకు కుంభవృష్టి వర్షాలతో అన్నదాతలను అల్లాడించిన వర్షాలు ఇప్పటికి ఇంకా వదిలివెళ్లడం లేదు. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో మరికొన్ని ప్రాంతాల్లో రాబోయే నాలుగు రోజుల్లో వర్షాలు కురిసేఅవకాశం ఉందని వాతావరణశాఖ అప్రమత్తంచేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని సమాచారం ఇచ్చింది. అది మంగళవారం నాటికి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మరింతగా బలపడి వాయుగుండంగా మారుతుందని స్పష్టంచేసింది. బుధవారం నాటికి పశ్చిమ మధ్యబంగాళాఖాతంపై తుఫాన్‌గా మారుతుందని కూడా హెచ్చరిస్తుంది. ఇప్పుడు తెలంగాణలో వరికోతల సీజన్ ఆరంభమైంది. ఈ వర్షాలను ఎలా తట్టుకోవాలనో రైతులకు అగమ్యగోచరంగా కన్పిస్తున్నది. రైతులకు ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలుకానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందించే కార్యక్రమాన్ని ఏనాటి నుంచో ప్రారంభించారు. ఇంత చేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహాకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీల్లో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు అందుతున్నాయి? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. రుణమాఫీ హామీ ఒకరాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో అందివ్వకపోవడంతో వడ్డీలకు వడ్డీలు పెరిగి ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. మరొకపక్క ఈ రుణమాఫీ ఆశతో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు ఒక గుదిబండగా తయారవుతున్నది. మళ్లీ కొత్త అప్పులు పుట్టడంలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించని పరిస్థితుల నుంచి రైతులు బయటపడలేకపోతున్నారు. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతివెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం గురించి చెప్పాల్సిన పనిలేదు. నలభైశాతం మందికిపైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా 15 శాతం నుంచి 30శాతం వరకు చక్రవడ్డీలకే తెచ్చుకుంటున్నారు. మరొకపక్క రైతులకు రుణసహాయం అందించడంకోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయజోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ నాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెడుతున్నాయి. ఇందులో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా వ్యవసాయానికి మూలమైన విత్తనాల నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతున్నది. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులు అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాలు కల్తీవో లేక నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. ఇలాంటి కారణాలెన్నో వ్యవసాయాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నాయి. భారతదేశం గ్రామాల్లో ఉందని, గ్రామ స్వరాజ్యం సాధించిన నాడే ఆ ఫలాలు సామాన్యులకు అందినట్లు మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో పాలకులు ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావలసింది వాత్సల్యం కాదు. వారు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

మాఫియా చేతుల్లో మద్యం షాపులు!

ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మద్యం విక్రయాల యెడల ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయి. మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మద్యం నుండి వచ్చే ఆదాయమే ముఖ్యంగా భావిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు వారి కుటుంబాల రక్షణ బాధ్యతను పక్కన పెట్టాయి. విద్యార్థులను, యువకులను దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, ఆర్థిక సంక్షోభాలకు, నిరుద్యోగానికి కారణాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమించకుండా మద్యంమత్తులో పడేలా చేస్తున్నాయి. ప్రజావ్యతిరేక దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాలు ఉన్నంతకాలం మద్యం విక్రయాలు పెరుగుతూనే ఉంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు క్షీణించి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూనే ఉంటాయి. ఈ వాస్తవాన్ని గ్రహించి పేదలు, విద్యార్థి, యువజనులు మద్యం సేవించటానికి దూరంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం, అదుపులేని మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం రాజకీయాలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా ప్రజలను మద్యానికి బానిసలను చేసి పెద్ద ఎత్తున ఆదాయం పొందటమే కాకుండా, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆలోచించకుండా మత్తులో కూరుకుపోయేలా చేస్తున్నది. మద్యపానాన్ని, విక్రయాలను అదుపు చేస్తామని ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలు, వాగ్దానాలుచేస్తూ, అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 2017లో మద్యం ప్రైవేట్ పాలసీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పట్లో 4,380 మద్యం దుకాణాలకు టెండర్లు పిలవగా 76వేల దరఖాస్తులు వచ్చాయి. ఎక్సైజ్‌శాఖకు 474 కోట్ల ఆదాయం వచ్చింది. మద్యం షాపులను ప్రైవేట్ వ్యక్తులకు ముఖ్యంగా తన అనుయాయులకు చంద్రబాబు కట్టబెట్టారు. మంత్రుల వాటామంత్రులకు వచ్చింది. ప్రభుత్వం వేలకోట్ల రూపాయల ఆదాయం పొందింది. మద్యం షాపులు పొందిన వారు ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపులు పెట్టి ఇంటింటికి మద్యం అందించారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారింది. పేదలు కష్టపడి పొందిన డబ్బు సారాషాపులకు చేరింది. పేద కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. 2019సాధారణ ఎన్నికల ప్రచారంలోనూ, వైసీపీ ఎన్నికల ప్రణాళికలోను మద్యపాన నిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం విక్రయం, షాపులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది. మద్యం ధరలను రెట్టింపుచేసింది. మద్యం షాపులు, విక్రయాలు తగ్గించినట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం లెక్కలు చెప్పింది. ప్రభుత్వం చెప్పిన అధికారిక లెక్కల ప్రకారం 2018-19లో బీరు అమ్మకాలు 2.77కోట్ల కేసులుంటే, 2022-23నాటికి 1.16కోట్లకు పడిపోయింది. ఐఎంఎల్ అమ్మకాలు 3.84 కోట్ల కేసుల నుంచి 3.35 కోట్ల కేసులకు తగ్గాయి. ఇవి వైసీపీ ప్రభుత్వం చెప్పేలెక్కలు. ప్రభుత్వం చెప్పినట్లు విక్రయాలు తగ్గితే వచ్చే ఆదాయం తగ్గాలి. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ పాలనలో 72,284 కోట్ల ఆదాయం లభించగా, 2019-24 వరకు వైసీపీ ప్రభుత్వపాలనలో కోటి,10లక్షలకు చేరింది. 2018-19 సంవత్సరంలో మద్యం ద్వారా ఆదాయం 20.128 కోట్లుగా ఉంటే 2022-23 నాటికి 28.113 కోట్ల రూపాయలకు పెరిగింది. దీన్ని గమనించినప్పుడు మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందే కాని తగ్గలేదు. దశలవారి మద్యనిషేధం మాటే క్రమంగా ప్రభుత్వం మర్చిపోయింది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చిందని, మద్యం ధరలను విపరీతంగా పెంచిందని, పేదల సంపాదన అంతా మద్యం షాపులకే పోతున్నదని, అనేక కుంభకోణాలు జరిగాయని 2024 సాధారణ ఎన్నికల్లో ప్రచారంచేసి, కూటమి అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని, నాణ్యమైన మద్యాన్ని చౌకగా అందిస్తామని, కుంభకోణాలపై విచారణ జరిపిస్తామని కూటమి నాయకులందరూ చెప్పారు. మద్యంతో పాటు అనేక వాగ్దానాలు చేసి కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వ మద్యం పాలసీ స్థానంలో కొత్త పాలసీని ప్రకటించింది. ప్రభుత్వ నిర్వహణలో ఉన్నమద్యం దుకాణాలను రద్దుచేసింది. 2017 నాటి ప్రైవేట్ మద్యం పాలసీని ప్రకటించింది. వేలంపాటల నిర్ణయం తీసుకుని 3,396 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. 90వేల దాకా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ద్వారా రెండు వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఒక్కో దరఖాస్తుకు తిరిగి చెల్లించని ఫీజు 2లక్షలు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు.

మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను బట్టి నాలుగు శ్లాబుల్లో లైసెన్స్ రుసుం నిర్ణయించారు. తొలి సంవత్సరం 19వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో 50 లక్షలు, ఐదు లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో 85 లక్షలు రుసుం చెల్లించాలి. రెండవ సంవత్సరం 10 శాతం పెంచి వసూలుచేస్తారు. రిటైల్ వ్యాపారం చేసే లైసెన్స్‌దారులకు 20శాతం మేర మార్జిన్ ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ 17నుంచి కొత్త మద్యంపాలసీ అమల్లోకి వస్తుంది. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారుప్రభుత్వ కమీషన్‌గా 30 శాతం ఇవ్వాలి. లైసెన్సులు ఏకపక్షంగా దక్కించుకునేందుకు టిడిపి ఎంపిలు, ఎంఎల్‌ఏలు టెండర్లు వేసిన వారిపై బెదిరింపులకు దిగారు. అనేక జిల్లాల్లోని ఎంఎల్‌ఏలు మద్యం దుకాణాలు పొందినవారు 30శాతం కమిషన్ ఇవ్వాలని బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు. ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం భారతదేశంలో ప్రతి వ్యక్తి ఆల్కహాల్ వినియోగం 1919లో 5 లీటర్లు ఉండగా, 2023 నాటికి 7 లీటర్లుగా ఉంది. దేశవ్యాప్తంగా మద్యం ఆదాయం 45 బిలియన్ల అమెరికా డాలర్లు. ప్రపంచంలో 8వ అతిపెద్ద ఆల్కహాల్ మార్కెట్‌గా భారతదేశం ఉంది. భారతదేశంలో మద్యపానం సేవించటం వలన ప్రతి లక్ష జనాభాలో 38.5మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మద్యం సేవించటానికి, అమ్మకాలకు ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే, మద్యం సేవించటానికి 18-21 సంవత్సరాలు నిండని బాలలకు ఎవరైనా మద్యం అమ్మితే, ఆ అమ్మకందారుకు 7సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్షరూపాయల జరిమానా లేక రెండూ విధించవచ్చు. దేశంలో 30లక్షలమంది మైనర్లు మద్యానికి బానిసలు అయ్యారని నేషనల్ డ్రగ్ డిపెండెన్స్ ట్రీట్‌మెంట్ సెంటర్ (ఎన్‌డీడీటీసీ), ఎయిమ్స్, ఢిల్లీల ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మాత్రిత్వశాఖ 2021లో నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో పిల్లల మద్యపానం విషయంలో అనేకవిషయాలు వెల్లడిఅయ్యాయి. దక్షిణాది రాష్ట్రాల్లో 45 శాతం మద్యం సేవిస్తున్నారని మరో అంచనా. ప్రభుత్వాలు, వాటి ఆదాయంలో 6 వంతు ఎక్సైజ్ సుంకం ద్వారానే పొందుతున్నాయి. మద్యం సేవించటం ప్రజల వ్యక్తిగత బలహీనత. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే వారిని ప్రజలు చిన్నచూపు చూసేవారు. గ్రామీణ ప్రాంతంలో తాటి, ఈత కల్లు సీజనల్ వారీగా లభించేది. ఆ కల్లును మాత్రమే కొందరు సేవించేవారు. ఈ కల్లు హానికరమైంది కాకపోగా, కొన్ని ఔషధ గుణాలు కూడా కలిగి ఉంది. గ్రామీణ గీత వృత్తిదారులకు కొన్ని రోజులు ఉపాధి కల్పించింది. అటవీ ప్రాంతంలో గిరిజనులు జీలుగు చెట్ల నుంచి లభించే కల్లు తాగేవారు. నేడు సంప్రదాయ మద్య పానీయాల స్థానంలో సారా, బ్రాందిలాంటి మద్యం దేశం, రాష్ట్రంలో విస్తృత విక్ర యాలు జరుగుతున్నాయి. ప్రజలు మద్యం సేవించటానికి ఏ ప్రభుత్వం ప్రోత్సహించకూడదు. మద్యం ప్రమాదకరమని, ప్రాణాలకు ముప్పుతెస్తుందని తెలిసి కూడా చంద్రబాబు ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వటమే కాకుండా, తక్కువ ధరలకు ఆహార వస్తువులు అందించకుండా, మద్యం మాత్రం తక్కువ ధరలకే అందిస్తానని చెబుతూ మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నది. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వటం లేదు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు మద్యం అమ్మకం నేరమని తెలిసినా దాన్ని షాపు యజమానులు పట్టించుకోకుండా విక్రయిస్తున్నారు. ప్రభుత్వాలు చట్టం అమలు చేసే బాధ్యత నుంచి తప్పుకున్నాయి. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మద్యం విక్రయాల యెడల ఒకే విధానాన్ని అనుసరిస్తున్నాయి. మద్యం సేవించటాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మద్యం నుండి వచ్చే ఆదాయమే ముఖ్యంగా భావిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు వారి కుటుంబాల రక్షణ బాధ్యతను పక్కన పెట్టాయి. విద్యార్థులను, యువకులను దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, ఆర్థిక సంక్షోభాలకు, నిరుద్యోగానికి కారణాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఉద్యమించకుండా మద్యం మత్తులో పడేలా చేస్తున్నాయి. ప్రజా వ్యతిరేక దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యంవహించే ప్రభుత్వాలు ఉన్నంత కాలం మద్యం విక్రయాలు పెరుగుతూనే ఉంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు క్షీణించి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూనే ఉంటాయి. ఈవాస్తవాన్ని గ్రహించి పేదలు, విద్యార్థి, యువ జనులు మద్యం సేవించటానికి దూరంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం, అదుపు లేని మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. ●

విద్యుత్ లేని గృహం సూర్యుడు లేని భూగ్రహమే!

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

విద్యుత్ వెలుగుల్లేని గృహం సూర్యుడు లేని భూగ్రహంతో సమానం. డిజిటల్ యుగంలో మనుషుల్ని నడిపే ఏకైక సాధనం శక్తిమాత్రమే. స్మార్ట్‌ఫోన్ పలకాలన్నా, కరెంట్ బల్బు వెలుగులు చిమ్మాలన్నా, టివీ బొమ్మ ఆడాలన్నా, విశ్వాన్ని కుగ్రామం చేయాలన్నా, ప్రగతి పరుగులు పెట్టాలన్నా, పరిశ్రమలు ఉత్పత్తి చేయాలన్నా, ప్రపంచ మానవాళి ఊపిరి పీల్చాలన్నా, కావలసింది ఏదో ఒకశక్తి రూపం, సర్వ కార్యసాధనం. అది ప్రత్యామ్నాయమే లేని ప్రగతి రథం. పవర్ లేని జీవితం చీకటిమయం. నాటి రాతియుగంనుంచి నేటి నానో డిజిటల్ యుగం వరకు వనరులను నడిపించేది శక్తి లేదా విద్యుత్ ఒక్కటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 850మిలియన్ల ప్రజలకు విద్యుత్ సదుపాయం లేదని, 3.5బిలియన్ల ప్రజలకు క్లీన్ కుకింగ్ ఎనర్జీ అందుబాటులో లేదని తెలుస్తున్నది. ఆధునిక మానవుని దినచర్యలో అనుక్షణం శక్తివినియోగం తప్పనిసరి. తలసరి శక్తి వినియోగం ఆధారంగా దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆధునిక స్థితికి ప్రపంచం చేరినరోజులివి. దేశంలోని జనాభా సగటున వాడేశక్తి పరిమాణాన్ని బట్టి దేశ సంపన్నత లేదా ప్రగతి రేటు వివరించబడుతున్నది. శక్తి ఉత్పత్తి, వాడకం, సేవల విస్తరణతో దేశభవిష్యత్తు నిర్వచించబడుతుంది. భూమాతకు ప్రసాదించిన అతి గొప్ప సహజ శక్తి వనరు సూర్యుడే. శక్తి వనరుల్లో తరిగే సాంప్రదాయ (పునరుత్పాదకం కాలేని)నాన్ రెన్యువబుల్ శిలాజ ఇంధనాలు (బొగ్గు, వంటచెరుకు, పెట్రోలియం సహజ వాయువు లాంటివి), తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలు (సౌరశక్తి, పవనశక్తి, అలల శక్తి, భూఉష్ణం, బయోమాస్ లాంటివి) ఉంటాయి. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, రవాణా, వ్యవసాయం, గృహావసరాలు వంటి రంగాల్లో శక్తి వినియోగమే వాటికి ప్రాణ సమానం. విద్యుచ్ఛక్తితోనే గ్రామీణ వ్యవసాయాధార ప్రగతి సైతం సుసాధ్యపడుతుంది. తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధన వినియోగం జరుగుతున్నప్పటికీ వీటితో పర్యావరణానికి, జీవ మనుగడకు హాని కలుగుట అనివార్యమేనిగమనించాలి. శిలాజ ఇంధనాల వాడకంతో అడవుల నరికివేత, ఇంధన నిల్వలు తరుగుతూ కోరత ఏర్పడటం, పర్యావరణ కాలుష్యం అనారోగ్యం, జీవవైవిధ్యానికి విఘాతం లాంటి దుష్ఫలితాలు ఏర్పడుతాయి. శిలాజ ఇంధన వినియోగాలను తగ్గిస్తూ, భవిష్యత్తులో ఆశాజనకమైన పర్యావరణహిత సాంప్రదాయేతర పునరుత్పత్తి చేయదగిన శక్తి వనరుల వాడకాన్ని ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి వనరుల వాడకం, శక్తి ఉత్పత్తి, ఇంధన వనరులను ఆదా చేస్తూ వినియోగించడం, శక్తి ప్రాధాన్యతలను వివరించడం లాంటి అనేకఅంశాలను సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా 22 అక్టోబర్ రోజున ప్రపంచ శక్తి దినం పాటిస్తారు. ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చరిత్ర డార్జిలింగ్‌లో 1897లో ప్రారంభమైంది. 1902లో ప్రథమ హైడ్రోపవర్ స్టేషన్ శివ సముద్రం, కర్ణాటకలో వెలిసింది. స్వాతంత్ర్యానంతరం శక్తిమంత్రిత్వశాఖ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రవాణా, పంపిణీ చేయడం పెద్దఎత్తున ప్రారంభమైంది. యన్‌టిపిసి, యన్‌హెచ్‌పిసి, యన్‌ఈఈపిసిఓ, పిజిసిఐయల్, యన్‌పిజి లాంటి కేంద్రప్రభుత్వ విద్యుత్ సంస్థలు క్రియాశీలంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణా, పంపిణీల పనిచేస్తున్నాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ, పవర్ ప్రొడక్షన్‌కు సహకరిస్తోంది. విద్యుత్‌ను ఆదాచేయడం ఉత్పత్తి చేయడంతో సమానమని ప్రతి ఒక్కరు భావించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని విచక్షణతో తగ్గించాలి. గృహాల్లో వ్యర్థంగా నడుస్తున్న ఫ్యాన్లు, లైట్లు, ఎసి, నీటి కులాయిలను ఆపేయాలి. వాహనాలను కాలక్షేప పనులకు వినియోగించరాదు. ప్రజారవాణాను అధికంగా వాడుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించుకునే యల్‌ఈడి బల్బులను, శక్తినిఆదా చేసేఫ్రిజ్, ఎసి, వాషింగ్ మిషన్లను వాడాలి. శక్తివినియోగం తక్కువగా ఉండే దినచర్యను పాటించాలి. గీజర్ల వాడకాన్ని వీలైనంత తగ్గించాలి. ఇంటిని ఫాల్స్ రూఫింగ్ చేయించాలి. విద్యుత్‌ను ఉచితంగా అందిస్తే వ్యర్థం ఎక్కువ అవుతుంది. ఇంటి నిర్మాణంలో మెళకువలతో విద్యుత్ వాడకాన్నితగ్గించవచ్చు. శిలాజ ఇంధనాలను పొదుపుచేస్తే, కాలుష్యాన్ని తగ్గించినట్లే అని గర్వపడాలి. ప్రపంచ జనాభాలో 13శాతం మందికి విద్యుత్ అందడం లేదని తెలుసుకొని విలాసాల కోసం విద్యుత్‌ను అనవసరంగా వ్యర్థంచేయరాదు. పవర్ లేని సమాజం ఆర్థిక సంక్షోభంలో అవస్థలు పడుతుందని తెలుసుకోవాలి. ●

విద్యారంగం ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలి

తండ ప్రభాకర్ గౌడ్

సర్కారు బడుల్లో పిల్లలు తగ్గడానికి ఎవరు కారణమని టీచర్లను పాలకులు ప్రశ్నిస్తున్నారు. టీచర్లు తమ పిల్లలను తాము బోధించే బడిలో ఎందుకు చదివించడం లేదు? తమ బోధనపై తమకే నమ్మకం లేదా? అంటూ టీచర్లను ఆత్మరక్షణలోకి నెడుతున్నారు. ఈ ప్రశ్నలు అనేక సంవత్సరాల నుండి వస్తూనే ఉన్నాయి. కానీ ప్రశ్నించేవారు సమస్య మూలాల్లోకి వెళ్లి ఆలోచించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పాలకులదూరదృష్టి లోపం వల్ల పాఠశాల విద్య 'పద్యశిల'పైకి చేరింది. ఎలాంటి ప్రణాళిక, ముందుచూపు లేకుండా తామరతంపరగా 18 రకాల మేనే జ్మెంట్లలో 41వేల 369 పాఠశాలలను స్థాపించారు. వీటిలో తాగునీరు, టాయిలెట్ లాంటి కనీస సదుపాయాలను పట్టించుకోలేదు. మరోవైపు ప్రైవేట్ రంగంలో బడ్జెట్ పాఠశాలలు మొదలుకొని కార్పొరేట్ కాన్వెంట్ల వరకు దశాబ్దాల క్రితమే గురుకుల విధానం వైపుమరలాయి. రాష్ట్రంలో ఉన్న 26వేల 257 లోకల్ బాడీ, ప్రభుత్వపాఠశాలల్లో నేటికీ మధ్యాహ్నభోజనం, రాగిజావతోనే సరిపెడుతున్నారు. 750 మందికిపైగా విద్యార్థులు గల 85 హైస్కూలు, 51 నుండి 750 మంది విద్యార్థులు గల 272 లోకల్ బాడీ ప్రభుత్వ హైస్కూళ్లను నేటికీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చలేక పోవడం ప్రభుత్వాల విధాన లోపాన్ని, వైఫల్యాన్ని ఎత్తి చూపుతూఉంది. నేడు తల్లిదండ్రుల ఆలోచన విధానం డేస్కూళ్ల నుండి హాస్టల్ వైపు మళ్లింది. ఉన్నత ఆదాయ వర్గాలు ఎప్పుడూ తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించగా, క్రమంగా పైకి వస్తున్న దిగువ, మధ్యతరగతి, వర్గాల ప్రజలు తమ పిల్లలను కూడా రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చేర్పిస్తున్నారు. ప్రజల ఆదాయ స్థాయిలు పెరగడం, తోటివారిని అనుకరించడం, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో మంచినీరు, టాయిలెట్లు వంటి కనీస సదుపాయాల కొరత, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ బోధన లేకపోవడం, టీచర్ల కొరత, కొన్ని సామాజిక వర్గాల పిల్లలు ప్రైవేట్‌కు వెళుతూ ఉండ డం, హాస్టల్ వసతి లేకపోవడం, పరిశుభ్రత లోపించడం, ఐఐటి, నీట్, ఒలంపియాడ్ వంటి ఫౌండేషన్ కోర్సులు లేకపోవడం, క్రీడా సదుపాయాల కొరత, వంటి కారణాల వల్లేగాక నేటి సెల్‌ఫోన్ యుగంలో 'ఇంటికంటే గురుకులం పదిలం' అన్న భావన తల్లిదండ్రుల్లో ఏర్పడింది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామంటున్న

పాలకులు ఈ సమస్యను గుర్తించాలి. ఇప్పటికే 1000కి పైగా ఉన్న గురుకులాలకు తోడు 28సమీకృత గురుకులాలను ఐదువేలకోట్ల రూపాయల ఖర్చుతో స్థాపిస్తూ ఉన్నారు. కానీ 1,07,259 మంది టీచర్లతో 21 లక్షల 50వేల 626 మంది విద్యార్థులు గల లోకల్ బాడీ, ప్రభుత్వ పాఠశాలల గతి ఏం కావాలి? ఈ పాఠశాలల నుండి విద్యార్థుల వలస రేటు పెరిగింది. ఇతర 16 రకాల యాజమాన్య పాఠశాలకు ప్రభుత్వం కొత్తగా పెడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు అవసరమైన విద్యార్థులను అందించే వనరుగా గ్రామీణ బడులు మారాయి. మొత్తం 26,287 మండల పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో 100 లోపు విద్యార్థులు గల పాఠశాలలు 20920 ఉన్నాయంటే సమస్య తీవ్రత ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఏ క్షణం రేషన లైజేషన్ జరిగినా వేలాదిమంది టీచర్లు మిగులు తేలుతారు. మరి ఈపాఠశాలలను బాగు చేయకుంటే విద్యపై పెడుతున్న ఖర్చు వృధాఅవుతుంది. వచ్చే

భారత్-చైనా సరిహద్దుల్లో పెట్రోలింగ్‌కు ఒప్పందం

శాంతి సామరస్య వాతావరణం కోసం ఇరుదేశాల కసరత్తులు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: అంతర్జాతీయ సరిహద్దు, వాస్తవాధీనరేఖవెంబడి పెట్రోలింగ్ నిర్వహించేందుకు భారత్‌చైనాలమధ్య ఒప్పందం జరిగింది. దీనితో 2020 నుంచి పెరుగుతున్న ఉద్రిక్తతలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లవుతుంది. అలాగే సైనికదళాలు కూడా స్వేచ్ఛగా వెనక్కి వచ్చేందుకు మార్గం ఏర్పడుతున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యాకు వెళుతున్న క్రమంలో ఈఒప్పందం జరగడం శుభపరిణామమని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం దేప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు వీలు కలుగుతోంది. దౌత్యపరమైనా, మిలిటరీ సంప్రదింపులు రెండువైపులా కొనసాగాయని, అనేక రౌండ్లచర్చలు జరిగిన తర్వాత ఈ ఒప్పందానికి మార్గం ఏర్పడటం రెండుదేశాలమధ్య సంబంధాలు మెరుగుదలకు నిదర్శనమని విదేశాంగ కార్యదర్శి అన్నారు. భారత్ చైనా సరిహద్దుప్రాంతాల్లో నిత్యం పెట్రోలింగ్ నిర్వహించేందుకు ఈ ఒప్పందం అత్యంత కీలకంగా ఉంటుందన్నారు. రెండుదేశాలమధ్య సైనికదళాల పరంగా ఉద్రిక్తతలు సడలించేందుకు అనేక దఫాలుగా చర్చలుజరిగాయి. సరిహద్దుప్రాంతాల్లోనే ఈ చర్చలు జరగడం గమనార్హం.

చివరకు సరిహద్దుప్రాంతంలో కీలక ప్రాంతాల్లో రెండువైపులా గస్తీ తిరిగేందుకు అంగీకారం కుదిరింది. 2020 నుంచి ఈ ప్రాంతంలో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. బ్రిక్స్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో ఈకీలక ఒప్పందం జరగడం భారత్‌చైనా సంబంధాల్లో కొత్త శకానికి నాంది పలికినట్లయింది. ఈఏడాది ఆగస్టు 29వ తేదీనే చిట్టచివరి ఇండోచైనా సరిహద్దు వ్యవహారాల సమావేశం జరిగింది. ఎల్‌ఎసివద్ద నెలకొన్న సమస్యలపై రెండువైపులా నిష్పాక్షికమైన, పారదర్శకతతో కూడిన చర్చలుజరిగాయని తేలింది. శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు ఈచర్చలు దోహదంచేస్తాయని భారత్ అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే భారత్ ఆర్మీచీఫ్‌జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ రెండువైపులా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పట్ల సానుకూల సంకేతాలు వస్తున్నాయని, దౌత్యపరంగా కూడా చర్చలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. అయితే క్షేత్రస్థాయిలో వీటిని అమలుచేయడం అనేది రెండుదేశాల మిలిటరీ కమాండర్లపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. భారత్, చైనా మిలిటరీ కమాండర్లుకూడా ఈ పరిస్థితులపై నిరంతరం చర్చలుజరుపుతున్నారు. తూర్పు లడక్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతలు సడలించేందుకు అత్యవసరప్రాతిపదికన శాంతి, సామరస్య వాతావరణం అక్కడ నెలకొల్పే లక్ష్యంతోనే ఈచర్చలుసాగాయి. కొన్ని ఏరియాల్లో ఇప్పటికీ సైనికదళాల ఉపసంహరణ జరగలేదు. భారత్‌చైనా దళాలు గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతంలో ఉపసంహరణ జరిగిన తర్వాత కూడా పరిస్థితుల యథాస్థితికి వచ్చాయి. సెప్టెంబరు 2022లో ఉపసంహరణ జరిగినా మళ్లీ చైనా దళాలు యథావిధిగా అక్కడ మొహరించాయి.

భారత్‌ప్రాదేశిక ప్రాంతంలో భారీ స్థాయిలో మైదాన ప్రాంతాలను ఆక్రమించుకున్నట్లు చెప్పుకుంటున్నాయి. దేప్సాంగ్ మైదాన ప్రాంతాల్లోని ఉత్తరభాగంలో ఇప్పటికీ చైనా దళాలు మొహరించే ఉన్నాయి. 2020 జూన్‌నెలలోనే తూర్పు లడక్ ప్రాంతంలోని గల్వాన్‌లో తీవ్రస్థాయి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణలోనే 20 మంది భారత సైనికులు మరణించారు.

40 మందికిపైగా చైనా సైనికులు కూడా మృతిచెందారు. మరికొందరు తీవ్ర గాయాల పాలయినట్లు అప్పట్లో వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. అప్పటినుంచే తీవ్రస్థాయికి చేరిన ఉద్రిక్తతలు ఇపుడు తాజా ఒప్పందంతో పూర్తిగా సద్దుమణుగుతాయన్న భావన సర్వత్రా వినిపిస్తోంది.

నువ్వు మాకు రాజు కాదు

ఆదివాసీ సెనేటర్ లిడియా థోర్పే

ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో బ్రిటన్ రాజు చార్లెస్‌కు అవమానం

క్యాన్‌బెర్రా, అక్టోబరు 21: బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో అనుకోని సంఘటన ఎదురైంది. అవమానం జరిగింది. ఆ దేశానికి అధికారికంగా పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడటం పూర్తయిన వెంటనే స్థానిక ఆదివాసీ సెనేటర్ లిడియా థోర్పే రాచరికానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. 'మా భూమిని తిరిగి ఇచ్చేయండి. మా నుంచి దోచుకొన్నవి మొత్తం వాపస్ ఇవ్వండి. ఇది మీ భూమి కాదు.. మీరు మా రాజూ కాదు. ఆస్ట్రేలియా ఆదివాసీలపై ఐరోపా వలసదారులు నరమేధానికి పాల్పడ్డారు' అని ఆమె దాదాపు పెద్దపెద్దగా కేకలు వేశారు. వలస విధానాన్ని థోర్పే ఎప్పుడూ వ్యతిరేకిస్తారని పేరుంది.

2022లో థోర్పే ప్రమాణ స్వీకార సమయంలో కూడా వలస రాజ్యపాలకురాలంటూ క్వీన్ ఎలిజిబెత్-2ను అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో నాటి ఛాంబర్ ప్రెసిడెంట్ సులిన్స్ ఆమెను ఉద్దేశించి 'సెనేటర్ థోర్పే.. మీరు ప్రమాణస్వీకారం కార్డులో ప్రచురించిన అంశాన్ని మాత్రమే చదవాలి' అని సరిచేశారు. ఆస్ట్రేలియా రాణి హోదానుంచి క్వీన్ ఎలిజిబెత్-2ను తప్పించి.. పార్లమెంట్ సభ్యులు ఎన్నుకొన్న వారిని నియమించేలా 1999లో ఓటింగ్ జరిగింది. నాడు స్వల్ప మెజార్టీతో ఈ తీర్మానం వీగిపోయింది. మరోవైపు దేశంలో ఆదివాసీ కన్సల్టేటివ్ అసెంబ్లీ ఏర్పాటుకు తీర్మానాన్ని కూడా 2023లో పార్లమెంట్ భారీ మెజారిటీ తిరస్కరించింది.

ఆస్ట్రేలియా దాదాపు 100 యేళ్లకుపైగా బ్రిటన్ వలస రాజ్యంగా ఉంది. ఈ సమయంలో వేలమంది ఆదివాసీ ఆస్ట్రేలియన్లు హత్యలకు గురయ్యారు. ఆ తర్వాత 1901లో ఆ దేశం అప్రకటిత స్వాతంత్ర్యం సాధించింది. కానీ, పూర్తిస్థాయి రిపబ్లిక్‌గా ఏర్పడలేదు. ప్రస్తుతం దానికి కింగ్‌ఛార్లెస్-3 రాజుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ఆస్ట్రేలియా, సమవో దేశాల్లో 9 రోజుల పర్యటన మొదలు పెట్టారు.

అసంతృప్తి జ్వాలలతోనే అజ్‌సూ 8 సీట్లలో పోటీ

రాంచి, అక్టోబరు 21: ఎన్నికలసందడి నెలకొన్న జార్ఖండ్‌లో అల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (అజ్‌సూ) మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులనుప్రకటించింది. సీట్ల కేటాయింపులపై బిజెపితో తీవ్ర అసంతృప్తితో ఉన్నప్పటికీ ముందు ఎనిమిది స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటించింది. సీట్లకేటాయింపుల ఒప్పందం ప్రకారం ఎన్డీయే మిత్రపక్షాలు అజ్‌సూ పార్టీ పదిస్థానాల్లో పోటీచేయాలి. జెడియు రెండు, ఎల్జేపి ఒకటి, కాషాయం పార్టీ 68 స్థానాల్లోను పోటీచేయాల్సి ఉంటుంది. అజ్‌సూ పార్టీ చీఫ్ సుదేష్ మహతో తన సాంప్రదాయక సీటు సిల్లీనుంచేపోటీచేస్తున్నారు. మరో సీనియర్ నాయకుడు లంబోదర్ మహతో గోమియా స్థానంనుంచి పోటీచేస్తారు.

గిరిధ్ ఎంపి చంద్ర ప్రకాష్ చౌదరి సతీమణి సునీత చౌదరి రామ్‌ఘర్‌నుంచి మాజీ ఎమ్మెల్యే కమల్‌కిశోర్ భగత్ సతీమణి నీరుశాంతిభగత్ లోహర్‌డా గానుంచి పోటీచేయున్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే రామచంద్ర సాహిస్ జుగ్సలాయ్‌నుంచి పోటీచేస్తే నిర్మల్ మహతో మండునుంచి పోటీచేస్తారు.

గండేర్‌బాల్‌ప్రాంతంలో ఉగ్రవాదుల దాడి

ఆరుగురు కార్మికులు, వైద్యుడుమృతి

శ్రీనగర్, అక్టోబరు 21: రాష్ట్రంలోని గండేర్‌బాల్ జిల్లాలో గత రాత్రి జరిగిన ఉగ్రమూకల దాడిలో ఆరుగురు నిర్మాణరంగ కార్మికులతోపాటు ఒక వైద్యుడు కూడా అకాల మృత్యువు పాలయ్యారు. ఉగ్రవాదులు ప్రైవేటు కంపెనీ హౌసింగ్ కార్మికులపై దాడులు జరపడంతో ఈఘోరం జరిగింది. వారంతాకూడా ఒక టన్నెల్ నిర్మాణంలో పనులు చేస్తున్నారు. ఈసంఘటన జరిగినవెంటనే ఆర్మీ, పోలీసులు ఈ ప్రాంతం మొత్తం మూసివేసి గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. స్థానికులు, స్థానికేతరులు కూడా ఈ క్యాంప్ సైట్‌లోకి వచ్చారు. ఇద్దరు ఉగ్రవాదులు ఈ కాల్పులకు తెగబడినట్లు తెలుస్తోంది. మృతులు డాక్టర్ షానవాజ్ కాశ్మీర్‌లోని బుద్గాం సమీపంలోని నయిద్‌గామ్ ప్రాంతానికి చెందినవారుకాగా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు చెందిన గుర్మీత్ సింగ్, మధ్యప్రదేశ్‌నుంచి అనిల్‌కుమార్ శుక్లా, డిజైనర్‌గా జమ్మునుంచి వచ్చిన శశి అబ్రాల్‌లు కూడా మృతుల్లో ఉన్నారు. వీరుకాకుండా సేఫ్టీమేనేజర్ కలీమ్, బీహార్‌నుంచి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఉగ్రవాదులు వెంటతెచ్చిన ఇన్సాస్ రైఫిల్‌ను వదిలేసి వెళ్లిపోయారు. కంపెనీకి చెందిన రెండు వాహనాలను కూడా దగ్ధంచేసారు. పోలీసులు మీడియాను సైతం ఆప్రాంతానికి అనుమతించలేదు. మనిగామ్ అంటే 50 కీలోమీటర్ల దూరంలోనే నిలిపివేసారు. జమ్ముకాశ్మీర్ కొత్త ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇదొక ఘోరమైన పిరికిపందల దాడి అని స్థానికే తరులపై కార్మికులపై కావాలనే దాడులుచేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. వీరంతా రాష్ట్రానికి అవసరమైన కీలక మౌలికవనరుల ప్రాజెక్టులో పనిచేస్తున్నారని, ఇద్దరు చనిపోగా మరో ముగ్గురు ఈ మిలిటెంట్ల దాడిలో తీవ్రగాయాలపాలయి చికిత్సపొందుతూ చనిపోయారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, నిరాయుధులైన అమాయక ప్రజలపై దాడులుచేయడం అత్యంత దయనీయమని అన్నారు.

జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని, ఆర్మీ, భద్రతా బలగాలు కూడా స్వేచ్ఛగా విధులు నిర్వహించవచ్చన్నారు. బాధ్యులైనవారు శిక్షకు గురవక తప్పదని హెచ్చరించారు. కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ కూడా ఘోరమైన దాడి అని పేర్కొన్నారు. అమాయకులైన కార్మికులు కీలక ప్రాజెక్టులో పనిచేస్తుంటేహత్యచేసారని అన్నారు. జమ్ము కాశ్మీర్‌లోని సోనామార్గ్‌లో గగన్‌గిర్ ప్రాజెక్టు కార్మికులపై దాడులుచేసి హతమార్చారని అన్నారు. దేశం మొత్తం ఇలాంటిఘోరమైన దాడులకు వ్యతిరేకమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి అమానవీయ చర్యలకు తావులేదని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్‌కు చెందిన ఒక కార్మికుడి మృతదేహాన్ని షోపియన్ జిల్లాలో గుర్తించారు. ఆతని శరీరంపై బుల్లెట్ గాయాలున్నట్లు తెలిపారు. ఇటీవలికాలంలోజరిగిన అన్ని దాడుల కంటే ఘోరమైన దాడిగా ఈ దాడి అని ఓమర్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే ఈ దాడులు జరగడం విచారకరమని ఆయన అన్నారు.

23న ప్రియాంక వాయనాడ్‌లో నామినేషన్

న్యూఢిల్లీ, అక్టోబరు 21: సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయనున్నట్లు తెలిసిందే. ఈనెల 23వ తేదీ ఆమె తన నామినేషన్ దాఖలుచేస్తారని కాంగ్రెస్ ప్రకటించింది. ఆమె తల్లి సోనియా గాంధీతోపాటు, సోదరుడు రాహుల్ గాంధీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కల్పెట్టాలోని రిటర్నింగ్ అధికారికి ఆమె బుధవారం తన నామినేషన్‌పత్రాలు అందచేస్తారు. యుడిఎఫ్ అభ్యర్థిగా వాయనాడు పార్లమెంటరీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఆమె కాంగ్రెస్ తరపున పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్మన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ఎల్వోపీ రాహుల్ గాంధీలు ప్రియాంకతోపాటు వాయనాడ్‌కు వస్తారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొంటారు. కల్పెట్టా కొత్త బస్టాండ్‌నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు భారీర్యాలీకూడా జరుగుతుంది. 12 గంటలకు ప్రియాంక తన నామినేషన్‌పత్రాలను కలెక్టర్‌కు అందచేస్తారని కేరళ కాంగ్రెస్ యూనిట్ వెల్లడించింది. పార్టీకేడర్ ఇప్పటినుంచే బిల్‌బోర్డులు పెడుతునానరు. ఆమె పేర్లతో గోడలపై రాతలు పెంచారు. వాయనాడు లోక్‌సభ స్థానం మూడు జిల్లాలపరిధిలో ఉంది. వాయనాడు, కోజికోడ్, మాలాప్పురం జిల్లాలో ఈ నియోజకవర్గపరిధిలోకివస్తాయి. వాయనాడ్ స్థానానికి వచ్చే నవంబరు 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది. లెక్కింపు నవంబరు 23వ తేదీ జరుగుతుంది. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు.

జార్ఖండ్ కొత్త డిజిపిగా అజయ్‌కుమార్ సింగ్

న్యూఢిల్లీ, అక్టోబరు 21: కేంద్ర ఎన్నికల సంఘం జార్ఖండ్ డిజిపిగాసీనియర్ మోస్ట్ ఐపిఎస్ అధికారి అజయ్‌కుమార్‌సింగ్‌ను నియమించింది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తుత డిజిపి అనురాగ్‌గుప్తాపై ఫిర్యాదులు ఎక్కువ రావడంతో తక్షణమే ఆయన్ను మార్చాలని, ముగ్గురి సీనియర్ ఐపిఎస్‌లపేర్లు పంపించాలని కోరింది. 1989 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ ముగ్గురు ఐపిఎస్‌ల ప్యానెల్‌నుంచి ఎన్నికల సంఘం ఎంపికచేసింది. రెండురోజుల క్రితమే జార్ఖండ్‌ప్రభుత్వం ఈ ముగ్గురుపేర్లను పంపించింది. గత ఎన్నికల్లో అనురాగ్ గుప్తా వ్యవహారశైలిపై అందిన ఫిర్యాదులమేరకు ఎన్నికల సంఘండిజిపిని మార్చే నిర్ణయాన్ని ప్రకటించింది. 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన గుప్తాకు గతజులై 26వ తేదీ డిజిపిగా ప్రభుత్వం నియమించింది. సింగ్ కూడా 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర డిజిపిగా నియమితులయ్యారు. ఆయనకు ముందున్న డిజిపి నీరజ్‌సిన్హా పదవీవిరమణ చేయడంతో డిజిపిగా సింగ్ నియామకం తప్పనిసరి అయింది. మాజీ డిజిపి నీరజ్ సిన్హా, జార్ఖండ్‌ప్రభుత్వంపై దాఖలయిన కోర్టుధిక్కార పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో సింగ్ నియామకం అనివార్యం అయింది.

సిన్హా సూపరాన్యుయేషన్ తర్వాత కూడా డిజిపి పోస్టుకు వస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇందుకు సంబంధించి యుపిఎస్‌సి దాఖలుచేసిన విజ్ఞప్తులను పరిశీలించాలని సూచించింది. 2021 జులై 14వ తేదీ కోర్టు ధిక్కార పిటిషన్‌పై రాష్ట్రప్రభుత్వం, ఉన్నతస్థాయి అధికారులకు నోటీసులు జారీచేసింది. యుపిఎస్‌సి కూడా నోటీసులు అందుకుంది. 2021లో సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వం, యుపిఎస్‌సిలను నిలదీసింది. రెండేళ్ల కాలపరిమితిగల పూర్తిస్థాయి డిజిపిని నియమించడానికి బదులు తాత్కాలిక డిజిపిని ఎందుకు నియమించాల్సి వచ్చిందని, కోర్టు ధిక్కారనేరం కాదా అని ధనుమాడింది. ఆ తర్వాత జులైలో గుప్తా నియామక నోటిఫికేషన్ కూడా వివాదాల్లో చిక్కుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ ఇలాంటి కీలక నిర్ణయాల్లో మిత్రుల సలహాలను కూడాతీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యలు చేసారు. ఈనెలలోనే ఎన్నికలసంఘం ప్యానెల్ పేర్లు పంపించాలని సూచించింది. కాగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో గుప్తాను స్పెషల్‌బ్రాంచ్ ఎడిజి విధులనుంచి తొలగించారు. పక్షపాత వైఖరితో ఉన్నారన్న ఫిర్యాదులు అందడమే ఇందుకు కారణం.

ఢిల్లీలో రెసిడెంట్ కమిషనర్‌గా ఆయన విధులు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకూ జార్ఖండ్‌కు రాకూడ దని ఆయనపై ఆంక్షలుకూడా విధించారు. రాజ్య సభ ఎన్నికల సమయంలో కూడా 2016లో గుప్తా అదనపు డిజిపిగాఉన్నారు.

ఆసమయంలో కూడా ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అభియోగాలు ఎదురయ్యాయి. దీనితో ఎన్నికల సంఘం ఆనాడు ఒక విచారణ కమిటీని నియమించి ఛార్జిషీట్‌కూడా విడుదలచేసింది. ఆయనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

ఉక్రెయిన్ యుద్ధంలో భారత్‌కు మధ్యవర్తిత్వం చేసే సత్తా ఉంది: యుకె మాజీ పిఎం కామెరూన్



లండన్, అక్టోబరు 21: ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో మధ్యవర్తిత్వం చేయగలశక్తి భారత్‌కు ఉందని యుకె మాజీ ప్రధాని డేవిడ్ కామెరూన్ పేర్కొన్నారు. ప్రస్తుత సంక్షోభ తీవ్రతను ఈ చర్య తగ్గించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌డిటివి ప్రపంచ సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉక్రెయిన్ భూభాగాలను రష్యా విలీనం చేసుకోకుండా చూడాల్సి ఉంటుందన్నారు. అదే సమయంలో 2015లో మోడీతో లండన్‌లోని వెంబ్లీ స్టేడియంలో జరిగిన ఓ ఘటనను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మా దేశంలో ప్రధానమంత్రి లేదా పార్టీ నాయకుడు 4,000 మందితో మాట్లాడితే చాలా అ దృష్టంగా భావిస్తాం. కానీ, ఓ ప్రత్యేక సందర్భంలో వెంబ్లీ స్టేడియంలో ప్రధాని ఏకంగా 85,000 మందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సదస్సులో నేను మాట్లాడుతూ.. యుకెకు తొలి మహిళా ప్రధానిని అందించిన కన్జర్వేటివ్ పార్టీనే.. దేశానికి బ్రిటిష్-ఇండియన్ ప్రధానిని కూడా ఇస్తుందని చెప్పాను. నాడు అక్కడే వెనుక వరుసలో కూర్చొన్న కుర్రాడు రిషి సునాక్ ప్రధాని అవుతారని నాకు తెలియదు' అని అన్నారు. యుద్ధంపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ శుక్రవారం స్పందించారు. ఈ సంక్షోభం ఎప్పుడు ముగుస్తుందో కచ్చితంగా చెప్పలేమన్నారు. అదే సమయంలో రష్యా యుద్ధంలో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ త్వరలో మాస్కోలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బ్రిక్స్ పశ్చిమ దేశాలకు వ్యతిరేక గ్రూప్ కాదని.. పశ్చిమ దేశాలు లేని గ్రూప్ అని మోడీ చేసిన వ్యాఖ్యలను పుతిన్ సమర్థించారు. రష్యా అధ్యక్షతన కజక్ వేదికగా ఈ నెల 22 నుంచి 24 వరకు 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరపనున్నారు. ఈ సందర్భంగా సభ్య దేశాల అధినేతలతో భారత ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. యేడాది వ్యవధిలో మోడీ రష్యాలో పర్యటించడం ఇది రెండోసారి.

భర్త దీర్ఘాయుష్షుకోసం కర్వా చౌత్..

రోజంతా ఉపవాసం, ఆ తర్వాత విషమిచ్చిన భార్య!

లక్నో, అక్టోబరు 21: భర్త క్షేమం, దీర్ఘాయుష్షు కోసం చేసే కర్వా చౌత్ సందర్భంగా ఓ మహిళ రోజంతా ఉపవాసం చేసి పూజలు చేసింది. ఆ తర్వాత భర్తకు విషమిచ్చి చంపింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. నిందితురాలిని అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడ ధామ్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన 32 యేళ్ల శైలేష్‌కుమార్, అతడి భార్య సవిత ఆదివారం కర్వా చౌత్ ఆచరించారు. ఈ సందర్భంగా భర్త దీర్ఘాయుష్షు కోసం సవిత పూజలు చేయడంతోపాటు ఉపవాసం కూడా ఉన్నది. శైలేష్ కూడా భార్య పూజల కోసం అన్ని ఏర్పాట్లు చేశాడు.

కాగా, ఆదివారం సాయంత్రం సవిత ఉపవాసాన్ని విరమించింది. కొద్ది సేపటికే భర్త శైలేష్‌తో ఆమె వాగ్వాదానికి దిగింది. ఆ తర్వాత భార్యభర్తలిద్దరూ కలిసి భోజనం చేశారు. అయితే తన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని సవిత అనుమానించింది. ఈ నేపథ్యంలో విషం కలిపిన ఆహారాన్ని అతిడికి పెట్టింది. భోజనం తర్వాత పొరుగింటికి వెళ్లి ఏదో తీసుకురమ్మని భర్తను పంపింది. అతడు బయటకు వెళ్లగానే ఆ ఇంటి నుంచి ఆమె పారిపోయింది.

మరోవైపు విషాహారం తిన్న శైలేష్ కొంతసేపటికి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ విషయం తెలిసిన సోదరుడు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. విషం కలిపిన ఆహారాన్ని భార్య పెట్టిందని శైలేష్ చెప్పగా సోదరుడు ఫోన్‌లో రికార్డ్ చేశాడు. ఆ తర్వాత చికిత్స పొందుతూ అతడు మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు శైలేష్ భార్య సవితను అరెస్టు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రిమినల్ పరువునష్టం కేసులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు

ప్రధాని మోడీ విద్యార్హతల కేసులో ట్రయల్ కోర్టు సమన్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 21: ప్రధాని నరేంద్రమోడీ విద్యార్హతలపై వ్యాఖ్యలుచేసిన ఢిల్లీ మాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో కూడా చుక్కెదురయింది. ప్రధాని విద్యార్హతలపై వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్‌పై క్రిమినల్‌పరువునష్టం కేసు దాఖలయిన సంగతి తెలిసిందే. గుజరాత్ యూనివర్సిటీ ఈ కేసును దాఖలుచేసింది. మీడియా సమావేశాల్లోను, బహిరంగ సభల్లోని ప్రసంగాల్లోకూడా మోడీవిద్యార్హతలపై తరచూ కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకున్న గుజరాత్ యూనివర్సిటీ ఇవి తమ యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొంటూ వర్సిటీ రిజిస్ట్రార్ పియూష్ పటేల్ క్రిమినల్ డిఫేమేషన్ కేసును దాఖలు చేసారు. కేజ్రీవాల్‌పైనా, ఆప్ నేత సంజయ్ సింగ్‌పైనా ఆయన ఈకేసులు దాఖలుచేసారు. 2016లో ఈకేసు దాఖలయింది. అరవింద్ కేజ్రీవాల్ దాఖలుచేసిన పారదర్శకత డిమాండ్‌పై కేంద్ర సమాచార కమిషన్ స్పందించింది. ఢిల్లీ యూనివర్సిటీ, గుజరాత్ యూనివర్సిటీలకు వెంటనే పిఎం మోడీ డిగ్రీ వివరాలు అందచేయాలని సూచించింది. అయితే ఇందుకుప్రతిగా దాఖలయిన పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు సిఐసి ఉత్తర్వులను పెండింగ్‌లో ఉంచింది. దీనితో వివరాలు ఇవ్వడానికి వర్సిటీలు పెండింగ్‌లో ఉంచాయి. అలాగే గుజరాత్ హైకోర్టు కూడా కేజ్రీవాల్ అభ్యర్థనలను కొట్టివేసింది. దీనిపై సుప్రీంకోర్టుకు అప్పీలుచేసిన కేజ్రీవాల్ తనపై దిగువకోర్టు జారీచేసిన పరువునష్టం సమన్లను రద్దుచేయాలని కోరారు. అయితే సుప్రీం కోర్టు బెంచ్‌పై ఉన్న న్యాయమూర్తులు జస్టిస్ హృషీకేష్ రాయ్, ఎస్‌విఎన్ భట్టిలు కేజ్రీవాల్‌పిటిషన్‌ను నిర్వ్వందంగా తోసిపుచ్చారు. దిగువ కోర్టు నుంచి సుప్రీంకోర్టువరకూ సాగిన ఈ క్రిమినల్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కూడా సమన్ల రద్దును తిరస్కరించడంతో ఆయన ఇపుడు దిగువకోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది.

109 మందితో ఇండోనేసియా అధ్యక్షుడి జంబో కేబినెట్

జకార్తా, అక్టోబరు 21: ఇండోనేసియా కొత్తఅధ్యక్షుడుగా ప్రమాణంచేసిన ప్రబోవో సుబియాంతో అతిపెద్ద కేబినెట్‌ను ఏర్పాటుచేసిసంచలనం సృష్టించారు. ప్రపంచదేశాల్లోనే అత్యంత పెద్ద దయిన కేబినెట్‌ను కొత్త అధ్యక్షుడు ఏర్పాటు చేసారు. 1966 తర్వాత ఇదే పెద్ద కేబినెట్ అని ఆదేశ నిపుణులు చెపుతున్నారు. మొత్తం 109 మంది సభ్యులతో ఆయన శక్తివంతమైన కేబినెట్‌ను ఏర్పాటుచేసారు. కేబినెట్ మంత్రులు, ఉపమంత్రులు, జాతీయ ఏజెన్సీల అధిపతులను ప్రకటించారు. ఇండోనేసియా జాతీయ పతాకం రంగుల తరహాలోనే రెడ్ అండ్ వైట్ కేబినెట్ అన్నట్లుగా ఆయన కేబినెట్ ఏర్పాటుచేసారు. సుబియాంతో ఆగ్నేయాసియాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న ఇండోనేసియాకు ఎనిమిదవ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఆయనకు ముందు అధ్యక్షుడుగా ఉన్న జోకో విడోడో కూడా 34 మంది మంత్రులు, ప్రభుత్వ ఏజెన్సీల అధిపతులను నియమించారు. ఇండోనేసియా మొట్టమొదటి అధ్యక్షుడు సుకార్నో 1966 ప్రాంతంలో మొట్టమొదటిసారిగా 132 మంది మంత్రులతో కేబినెట్ ఏర్పాటుచేసారు. 1965 తిరుగుబాటు అణిచివేత తర్వాత ఉద్రిక్త వాతావరణంలో ఆయన అప్పుడు కేబినెట్ ఏర్పాటు చేసారు. ఆ తర్వ

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

హన్మకొండ బ్యూరో జిల్లా, అక్టోబరు 21, ప్రభాతవార్త : రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చి గరిష్ట ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎరుమాముల మార్కెట్‌కు వచ్చిన పత్తిబస్తాను కొనుగోలు చేస్తామన్నారు. పత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులు సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టరన సత్య శారద మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు.

కేశవరావు జాదవ్ స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలి

సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: నిఖార్సయిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ స్మారక చిన్నాహాలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ సిఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఫ్రంట్ ప్రతినిధులు కపిలవాయి దిలీప్‌కుమార్, విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మణ్, పాశం యాదగిరి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కోటి మహిళా యూనివర్సిటీకి సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మపేరు పెట్టడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే నిఖార్సయిన తెలంగాణ ఉద్యమకారుడిగా, మిస్టర్ తెలంగాణగా ప్రజల మన్ననలు పొందిన కేశవరావు జాదవ్‌ను గత ప్రభుత్వాలు విస్మరించాయని నేటి ప్రజాప్రభుత్వమైన ఆయన సేవలను గుర్తించాలన్నారు. ఆయన ఎక్కువకాలం ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలకు పేరు పెట్టాలని, ఆయన జన్మించిన హుస్సేని అలం, ఉస్మానియా, 10 పాత జిల్లా కేంద్రాల్లో విగ్రహాలు నెలకొల్పాలన్నారు. అలాగే జాదవ్ జీవితాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చి పాఠ్యాంశంగా విద్యార్థులకు బోధించాలని ఆ దిశగా సిఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిధులు చంద్రశేఖర్, రాజు, భార్గవ్, ఉదయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌కు ఏడుగురు సభ్యుల నియామకం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమీషన్‌లో ఏడుగురు సభ్యులను నియామకం చేస్తూ అగ్రికల్చర్ కోఆరేషన్ డిపార్టుమెంట్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. వ్యవసాయ కమీషన్‌లో ఆరుగురు సభ్యులను ఏడుగురుకు పెంచుతూ సవరణ చేశారు. దీనికి అనుగుణంగా సభ్యులగా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, అడ్వకేట్ లడ్డు సునీల్ అలియాస్ ఎం సునీల్‌కుమార్, ఖమ్మంకు చెందిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన గడుగు గంగాధర్, నాగర్‌కర్నూల్‌కు చెందిన కెవినర్సింహారెడ్డి, సూర్యపేటకు చెందిన చేతి వెంకన్నయాదవ్, మారికంటి భవానిని సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్‌గా సీనియర్‌నాయకుడఏ కోదండరెడ్డి నియమిస్తూ గతంలో ఉత్తర్వులు జారీచేయగా ఆయన బిఆర్‌కె భవన్‌లో ఆఫీసులో బాధ్యతలు తీసుకున్నారు.

ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

అనూష (ఫైల్)

హైదరాబాద్ (కొంపల్లి), అక్టోబరు 21, ప్రభాతవార్త: బాచుపల్లి నారాయణ కాలేజ్‌లో ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష అనే విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దసరా సెలవులకు వెళ్లిన అనూషను సోమవారం తల్లిదండ్రులు మధ్యాహ్నమే హాస్టల్‌లో వదిలి తిరుగుప్రయాణం అయ్యారు. తల్లిదండ్రులు సిటీ దాటేలోపే అనూష స్పృహ కోల్పోయిందని తల్లిదండ్రులకు కాలేజీ యాజమాన్యం సమాచారం ఇచ్చింది. కాలేజీకి వెళ్లేసరికి అనూష ఉరి వేసుకొని చనిపోయిందని యాజమాన్యం తెలిపింది. తల్లి దండ్రులు వచ్చేసరికి కాలేజీ సిబ్బంది, బాచుపల్లి పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు.

పంటల బీమాలో సాంకేతిక పరిజ్ఞానం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త : రాష్ట్రంలో పంటల బీమా పథకంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. మధ్యప్రదేశ్‌లో అమలు చేస్తున్నట్లుగా రాష్ట్రంలో ఆ మాదిరి పంటల బీమాను వర్తింప చేయనున్నారు. దీని ద్వారా పంట నష్టాన్ని అత్యంత సక్రమంగా అంచనా వేయచ్చని వ్యవసాయ శాఖ అంటోంది. ఒక వైపు మాన్యువల్‌గాను, అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం ద్వారాను పంటల నష్టాన్ని అంచన వేసేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపడుతోంది. అదేవిధంగా ప్రధానంగా ప్రీమియం సొమ్ము కంటే పంటలకు జరిగిన నష్ట పరిహారం ఎక్కువైన పరిస్థితుల్లో సదరు బీమా కంపెనీకి నష్టం రాకుండా ప్రభుత్వమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించే ఆలోచన చేస్తోంది. ప్రీమియం కన్నా పంటలకు జరిగిన పరిహారం ఎక్కువగా ఉంటే కంపెనీలు నష్టపోకుండా అవి లబ్ది పొందేలా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే కంపెనీలకు చెల్లించే విధంగా మార్పులు చేస్తోంది.

ఉద్యోగావకాశాల కల్పనపై ప్రభుత్వ సంకల్పానికి న్యాయస్థానాల మద్దతు

జిఒ 29తో బిసిలకు ఎలాంటి అనర్థం ఉండదు:

పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్

నిజామాబాద్(హైదరాబాద్) అక్టోబరు 21, ప్రభాతవార్త : తెలంగాణ యువతకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వాలనే ప్రభుత్వ చిత్తశుద్ధికి సుప్రీంకోర్టు,హైకోర్టులు సమర్థించాయని టిపిసిసి అధ్యక్షుడ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్ పర్యటనకు సోమవారం వెళ్లిన టిపిసిసి చీఫ్.. సుప్రీంకోర్టు తీర్పుపై స్పందిస్తూ జివో 29 వల్ల రిజర్వేషన్‌కు ఏలాంటి అనర్థం జరుగదని నేను బిసి బిడ్డగా విద్యార్థులకు భరోసా ఇస్తానని ఆయన చెప్పారు.పరీక్షలు రాసే నిరుద్యోగలకు శుభాకాంక్షలు తెలిపారు. 13 సంవత్సరాల తరువాత ఈ అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించడం హర్షణీయం అని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ వారి స్వార్థం కోసం గ్రూప్ 1 విద్యార్థులను పావులుగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు. నిజామాబాద్ జిల్లాకు మరో మెడికల్ కాలేజి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్‌గా నియమి తులైన వేణు బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల పార్టీగా కాంగ్రెస్ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి రాజకీయ లబ్ధి కోసం యువతను రెచ్చగొడుతున్నాయని ఆరోపించారు. నాణ్యమైన వైద్యవిద్యను అందించి జిల్లా నుంచి ఎంతోమంది డాక్టర్లను తయారించనున్నామని ఆయన వివరించారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలలో రాణిస్తున్న నిజామాబాద్ యువతకు అధునాతమైన క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామనితెలిపారు.

పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవ వేళ హోంగార్డుల సేవలను మరచిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఘనంగా జరిగింది. నగరంలో ని గోషామహల్‌లో శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనగా ఇతర ప్రాంతాలలో మంత్రులు, పోలీసు అధికారులు పాల్గొని విజయవంతం చేశారు. పోలీసు అమరవీరు సంస్మరణ రోజున పోలీసుల త్యాగాలను అందరు కొనియాడినా వారితో పాటు నిత్యం ఎండనక, వాననక వుండే హోంగార్డుల గురించి మరచిపోవడం హోంగార్డులను ఆవేదనకు గురిచేసింది. ఆఖరుకు గోషామహల్‌లో జరిగిన సభలో విధి నిర్వహణలో మరణించిన పోలీసులకు స ర్కారు అందించే నష్ట పరిహారం క్యాటగిరీల వారిగా పెంచుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

ఇదే సమయంలో శాశ్వతంగా అంగ వైకల్యం వున్న వారు, తీవ్రంగా గాయపడ్డ వారికి కూడా ఆర్థిక సహాయాన్ని పెంచారు. అయితే విధి నిర్వహణలో హోంగార్డులు మరణిస్తే వారికి అందిస్తున్న నష్ట పరిహారంలో మాత్రం ఎలాంటి పెం పుదల లేక పోవడం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న హోంగార్డులను కలచి వేసింది. ప్రస్తుతం హోంగార్డులు విధి నిర్వహణ లో మరణిస్తే బీమా పాలసీ కింద లభించే ఐదు లక్షల రూపాయలతో పాటు మరో 15 వేల రూపాయలు వారి కుటుంబీకులకు అందుతున్నాయి, కొందరు హోంగార్డు లు బ్యాంకులతో బీమా పాలసీలు వేరుగా ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సర్కారు హామీగా వుంది. ఈ పాలసీలో వున్న వారికి 20 నుంచి 30 లక్షల రూపాయల వరకు అందుతుంది. అయితే తాజాగా పోలీసుల విషయంలో విధి నిర్వహణలో మరణిస్తే ప్రకటించిన నష్ట పరిహారం తరహాలో తమకు కూడా ఎంతో కొంత పెంచి వుంటే బాగుండేదని హోంగార్డులు అంటున్నారు. ఈ విషయంలో సర్కారు తమ పట్ల ఔదార్యం చూపాలని వారు వేడుకుంటున్నారు. సర్కారు కొత్తగా స్థాపించనున్న యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో తమ పిల్లలకు రిజర్వేషన్ ఇచ్చినట్లు విధి నిర్వహణలో మరణించిన వారికి కొంత నష్ట పరిహారం పెంచాలని వారు కోరుతున్నారు.

డిజిటలైజేషన్ విద్య లక్ష్యంగా 'మౌరిటెక్'

విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి: మంత్రి డా. సీతక్క

వెంకటాపూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. మౌరిటెక్ ఐటి సంస్థకు సిఎస్ఆర్ నిధులతో 10 కంప్యూటర్లను కొనుగోలు చేసి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మౌరిటెక్ ఐటి సంస్థ ముందుకు పోతుందని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డిజిటైలేజేషన్ విద్యను పెంపొందించేందుకు కంప్యూటర్లను అందుబాటులోకి తీసుకు వచ్చి సమాజ సేవ చేస్తుందని ఆమె అన్నారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న మౌరిటెక్ ఐటి సంస్థ మంత్రి సీతక్క అభినం దించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. సమాజ హితం కోసం పాటుపడే వారికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని, మండల విద్యా శాఖాధికారి టి. ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిఒ 29ని తక్షణమే రద్దు చేయాలి

ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో బిసిలకు తీరని అన్యాయం

గవర్నర్‌కు బిసి సంక్షేమ సంఘం, బిసి మేధావుల ఫోరం, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త : రాష్ట్రంలో జీవో నంబర్ 29ని తక్షణమే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ మేధావుల ఫోరమ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర గవర్నర్‌కి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా బీసీలకి తీరని అన్యాయం జరుగుతుందని, గ్రూప్-1 నోటిఫికేషన్‌లో జీవో నంబర్ 29 ద్వాగరా ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వ విధానం బీసీలకి తీవ్ర నష్టం చేకూరుతుందని బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గవర్నర్‌కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. బీసీలకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది ఉద్యోగాల నియామకాల్లో బీసీలకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీసీ మేధావుల ఫోరం అధ్వర్యంలో 20 బీసీ సంఘాల ప్రతినిధుల బృందం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిసి విజ్ఞప్తి చేశారు. జనాభా లెక్కలు లేకుండా ఎలాంటి శాస్త్రీయత లేకుండా ఉద్యోగాల నియామకాల్లో అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం అమలు చేయడం మూలంగా బీసీలకి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల నియామకాల కోసం విడుదల చేసిన జీవో నంబర్ 29 వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేసే విధంగా ఉందని .. గవర్నర్‌గా జోక్యం చేసుకొని బీసీలకి న్యాయం జరిగేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

కరెంట్ భారాలపై బహిరంగ విచారణ ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలపై భారాలు పడేలా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దాఖలు చేసిన పిటీషన్లపై రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. దీనికి సంబంధించి సోమవారం ఛైర్మన్ టి శ్రీరంగరావు తో కూడిన విద్యుత్ నియంత్రణ కమిషన్ విద్యుత్ సంస్థలు దాఖలుచేసిన పిటిషన్లపై వివిధ వర్గాను విచారణను ప్రారంభించింది.

ఇది ఈ నెల 25వ తేదీ వరకూ కొనసాగనుంది. ఐదురోజులపాటు జరు గుతున్న ఈ బహిరంగ విచారణలో భాగంగా హైద రాబాద్, నిజామాబాద్, సిరిసిల్లాలలో నిర్వ హించ నుంది. హైదరాబాద్‌లో జరిగిన విచారణలో పలు వురు విద్యుత్‌రంగ నిపుణులు, పారిశ్రా మికవేత్తల నుండి రాత పూర్వక అభ్యంతరాలు కవిషన్‌కు అందాయి.

ఈ విచారణలో ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1,200 కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల పెంపు, అలాగే హెచ్‌టి కేటగిరి 700 కోట్ల రూపాయలు, ఎల్‌టి కేటగిరిలో 100 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల పెంపు, ఫిక్స్‌డ్ చార్జీలు పెంపు2023-24కు సబంధించి 963.18 కోట్ల రూపాయల ట్రూ అప్ చార్జీల వసూలు, 2024-29 మధ్య కాలానికి ట్రాన్స్ మిషన్, ఎస్ఎల్‌డీసీ, బిజినెస్ పిటఇషన్లపై విద్యుత్ నియంత్రణా కమిషన్ విచారణ చేసింది.

పీడిత ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా

సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్

హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 21, ప్రభాతవార్త: ఆదివాసులు, దళితుల కోసం, పీడిత ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అని తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాలు, పౌరహక్కుల సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జిఎన్. సాయి బాబా సంస్మరణ సభ జరిగింది. ఈ సంద ర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ ము ఖ్యంగా మైనారిటీలు, వివిధ వర్గాల ప్రజల హక్కుల కోసం ఆదివాసీ ప్రాంతాల్లోని సుసంప న్నమైన ఖనిజ సంపదను తన జీవితకాలంలో పరి రక్షించడం కోసం పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా అని అన్నారు. ఈ విధంగా ఆయా వర్గాల పక్షాన నిలిచి పోరాటం చేసినందుకు పదేళ్లపాటు అక్రమంగా జైలు జీవితాన్ని అనుభ వించారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో ప్రముఖ రచయిత్రి, మీనకానందసామి, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సరోజగిరి మాట్లాడుతూ రాజ్యం ప్రజలపై ఏ విధంగా అణచివేతకు గురిచేసిన అంశాలను విపులంగా తమ ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రబీర్ పురకాయస్థ, గీతా హరిహరన్‌తో పాటు రాజకీయ పార్టీలు, వివిధ పౌర, మానవ హక్కులు, బహుజన సంఘాల నాయకులు తమ ప్రసంగంలో ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా మానవ హక్కులను ఏ విధంగా పరిరక్షించడంలో విజయం సాధించారనే అంశాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎఎస్. వసంతకుమారి, ఎన్. వేణుగోపాల్, డాక్టర్ జి. రమాదేవి, కె.రవి చందర్, ఫణి, జి.పద్మకుమారి, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు ఉపకులపతిగా రాజిరెడ్డి

ములుగు, అక్టోబరు 21, ప్రభాతవార్త: శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు)కు నూతన ఉపకులపతిగా నియమితులైన డాక్టర్ డి. రాజిరెడ్డి సోమవారం వైస్ చాన్సలర్ ఛాంబర్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఉపకులపతి డాక్టర్ బి. నీరజాప్రభాకర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఎం.రాజశేఖర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డి.విజయ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివాసన్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి.లక్ష్మీనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు, అధికారులు, విశ్వవిద్యాలయ నాన్‌టీచింగ్ సిబ్బంది నూతన ఉపకులపతి రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.రాజిరెడ్డి

ఐదు పెండింగ్ డిఎలు ఇవ్వండి

ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త : ఎన్నో యేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను చెల్లించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం నాంపల్లిలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉద్యోగుల జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ 26న జరిగే కేబినెట్ భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు. జీవో నం.317తో రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులందరికీ సత్వరమే న్యాయం చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగదు రహిత వైద్య సేవలు అందే విధంగా నూతన హెల్త్ స్కీంను అమలు చేయాలనీ, ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ, గతంలో ఉద్యోగులు పడ్డ ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని ఈ సందర్భంగా సమావేశంలో ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు విజ్ఞప్తి చేశారు.

ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంబిఎస్‌సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం

సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా

ఎస్సీ వర్గీకరణ జరగాలి

ఎస్సీ 57 ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం

హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 21, ప్రభాతవార్త: సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును యధాతదంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ పేరుతో నిరసనదీక్ష చేపట్టారు. ఈ దీక్ష నుద్దేశించి వెంకటేశం మాట్లాడుతూ పార్టీలు, ప్రభుత్వాలు దళితులు అంటే కేవలం మాల, మాదిగలే అనుకుంటున్నారని, ఎస్సీల్లో ఉన్న 57 ఉప కులాలను అందరూ మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఎస్సీ ఉపకులాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్షకు ఒయు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మద్దతు తెలపగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న, ప్రధాన కార్యదర్శి టి.ఎన్.స్వామి, రాష్ట్ర నాయకులు తుల్జాపురి శోభాబాయి, గజ్జె రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.3 కోట్ల గంజాయి, డ్రగ్స్ దగ్ధం

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త : ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్‌లోని ఏ

కోల్ బేరింగ్ ప్రాంతాల్లో కాలుష్యం విస్తరించకుండా

అటవీకరణపై దృష్టి సారించాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త: కోల్ బేరింగ్ ప్రాంతాలలో కాలుష్యం విస్తరించకుండా అటవీకరణపై దృష్టిసారించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ ఆవరణలో ఎండిఓలతో జరిగిన వర్క్‌షాప్‌లో పాల్గొని ఎండిఓలకు స్టార్ రేటింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదేశాల ఆధారంగా మేం లక్ష్యాలను నిర్దేశిస్తామన్నారు. మీరు వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తారు. ఇది మొదటి ప్రయత్నం అన్నారు. రానున్న రెండు రోజుల పాటు ఇలాంటి సమన్వయ సమావేశాలను నిర్వహించుకుందామన్నారు. రానున్న రోజుల్లో దేశంలో ఎదురయ్యే పవర్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి జరగాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు లేకుండా విద్యుత్ ఉత్పత్తిసాధ్యం కాదు. అందుకోసం బొగ్గు ఉత్పత్తిని పెంచే దిశగా మరింత కృషి జరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికుల సంక్షేమం, గనుల కోసం భూములు వదిలి వెళ్లున్న వారందరి సంక్షేమం గురించి ఆలోచించాలన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఎండిఓలు తమ ప్రాంతం నుంచి ఉద్యోనయగాలు తెచ్చుకుంటామని అనుకోవద్దు అన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారా? కాంట్రాక్ట్ ఉద్యోగాలిస్తారా? మీ ఇష్టం కానీ స్థానికులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. మైనింగ్ పూర్తయిన గనులను మూసివేయడాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు.



హైదరాబాద్‌లో ట్రావెల్స్ బస్సుల ఇష్టారాజ్యం

- రహదారులపై భారీగా ట్రాఫిక్‌జామ్‌లు
- పికప్ పాయింట్ల కోసం ఎక్కడపడితే అక్కడ బస్సులను గంటల తరబడి ఆపుతున్న నిర్వాహకులు
- చోద్యం చూస్తున్న పోలీసులు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ట్రావెల్స్ బస్సులతో కొత్త రకం ట్రాఫిక్ జాంలు తలెత్తుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ రాత్రి ఏడు గంటల నుంచే ట్రావెల్స్ బస్సులు గ్రేటర్ పరిధిలోని రహదారులపై రాకపోకలు సాగించడం, పికప్ పాయింట్ల కోసం ఎక్కడపడితే అక్కడ బస్సులను గంటల తరబడి ఆపుతుండడంతో ఆ మార్గాలలో ప్రయాణించే వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రావె ల్స్ బస్సుల ఇష్టారాజ్య పరిస్థితులకు బ్రేక్ వేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు పదే పదే కోరుతున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

హైదరాబాద్ మహా నగరం అంతకంతకూ విస్తరిస్తుండడంతో ఇదే సమయంలో దేశ విదేశాలకు చెందిన లక్షలాది మంది ఇక్కడ ఉద్యోగాలు చేయడం తెలిసిందే. వేరే ప్రాంతాలకు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు వెళ్లేందుకు రైళ్లకంటే ట్రావెల్స్ బస్సులను ఎక్కువగా ఇష్టపడుతుండడంతో వీటికి గడచిన కొన్నేళ్లుగా విపరీతమైన డి మాండ్ ఏర్పడింది. హైదరాబాద్ నుంచి దేశంలోని అనేక ప్రాంతాలకు నిత్యం వేలాది బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయంటే పరిస్థితులను ఊహించుకోవచ్చు. హైద రాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, షిరిడి, ముంబాయితో పాటు ఎపిలోని అన్ని పట్టణాలు, దక్షిణాది రాష్ట్రాలలోని అన్ని ముఖ్య నగరాలకు ఇక్కడి నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం లక్ష మందికి పైగా ప్రయాణీకులు ట్రావెల్స్ బస్సులో రాకపోకలు సాగిస్తున్నారు. కాగా వీరిని పికప్ చేసుకునేందు కు ట్రావెల్స్ నిర్వాహకులు జంట నగరాలు, శివార్లలో పదుల సంఖ్యలో పికప్ పాయింట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ పికప్ పాయింట్లకు ఆయా ప్రాంతాల పోలీసు ల నుంచి కానీ రవాణా శాఖ నుంచి కానీ ఎలాంటి అనుమతులు లేక పోవడం గమనార్హం. ఉదాహరణకు కూకట్‌పల్లి, జీడిమెట్ల నుంచి విజయవాడ తిరుపతి, బెంగళూరు పట్టణాలకు వెళ్లే బస్సులు నగరం నుంచి శివారు ప్రాంతాలకు దాటే క్రమంలో కనీసం 20కిపైగా పికప్ పాయింట్ల నుంచి ప్రయాణీకులను ఎక్కించుకుంటున్నా యి. సచివాలయం, లిబర్టి, లక్‌డికాపూల్, మొహదీపట్నం, రేతిబౌలిల నుంచి కూడా పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ బస్సుల వల్ల ట్రాఫిక్ జాంలు తప్పడం లేదు. ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు తమ ప్రయాణీకులను తరలించేందుకు మినీ బస్సులు, కార్లు అడ్డదిడ్డంగా రోడ్లపై నిలుపుతుండడంతో అసలే రద్దీగా వుండే ప్రధాన మార్గాలు మరింత ట్రాఫిక్ జాంలకు దారితీస్తోంది. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, సచివాలయం, లిబర్టి, బషీర్‌బాగ్, సికింద్రాబాద్ తదితర పాంతాలలోనూ ట్రావెల్స్ బస్సుల రాకపోకలతో వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. పికప్ పాయింట్లన్నీ ట్రాఫిక్ రద్దీ ఎక్కువ గా వున్న ప్రాంతాలలో వుండడంతో ప్రైవేటు బస్సులు ఆగగానే ఒక్కసారిగా ట్రాఫిక్ స్తంభించి పోతోంది. ట్రావెల్స్ బస్సులు వచ్చేందుకు పావుగంట ముందు మినీ బ స్సులు రోడ్లపై తిష్టవేస్తాయి. ఈ బస్సుల వెనకాల లేదా పక్కనే ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు ఆపుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాలలో గంటల తరపడి ట్రాఫిక్ నిలిచిపోతూ వాహదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. వాస్తవానికి రాత్రి పది గంటల తరువాతే ట్రావెల్స్ బస్సులు నగర రోడ్లపై రావాలని నిబంధన వున్నా కొన్న నెలలుగా ఏడు గంటల నుంచే వస్తుండడం విశేషం. దీనివల్ల గ్రేటర్ పరిధిలో రహదారులు ట్రావెల్స్ బస్సుల కారణంగా ట్రాఫిక్ జాంలలో చిక్కుకుంటున్నాయి. ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులు గప్‌చిప్‌గా వుంటుండడం విమర్శలకు తావిస్తోంది.

శివారు ప్రాంతాలకు తరలింపు ఎప్పుడు?

ఇదిలావుండగా ట్రావెల్స్ బస్సులను నగరంలోకి రాకుండా, పూర్తిగా శివారు ప్రాంతాల నుంచి బయలు దేరేందుకు వీలుగా ప్రభుత్వం 12 ఏళ్ల క్రితం రూపొందించిన ప్రణాళిక అతీగతీ లేకుండా పోయింది. శివార్లలో వున్న ప్రభుత్వ భూములను ఇందుకోసం సర్వే కూడా చేశారు. పది చోట్ల అప్పట్లో ఐదేసి ఎకరాల చొప్పున రవాణా శాఖకు రెవెన్యూ శాఖ భూములు ఇచ్చినా దీనికి సంబంధించిన ప్రతిపాదన ఎక్కడి వరకు వచ్చిందనేది ఎవరికీ తెలియకుండా వుంది. కొన్నిచోట్ల ఈ భూములు అన్య క్రాంతం కాగా ఇంకొన్ని చోట్ల ఖాళీగా వున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ట్రావెల్స్ బస్సులు వందల సంఖ్యలో నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో వీటిని జంట నగరాలలో పూర్తిగా నిషేధించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ కుదరకుంటే రాత్రి 11 గంటలు లేదా 12 గంటల తరువాత వచ్చే విధంగా చూ డాలని వారు కోరుతున్నారు. ఇదే సమయంలో ట్రావెల్స్ నిర్వాహకులు నగరంలో ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసుకున్న పికప్ పాయింట్లను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ట్రావెల్స్ బస్సుల కోసం ఆయా ప్రాంతాలలో వున్న మైదానాలు, ఇతర విశాల ఖాళీ ప్రాంతాలను తాత్కాలిక ప్రాతిపదికన కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు

ఆలయాలపై దాడులు అరికట్టాలి

గవర్నర్ జిష్ణుదేవ్‌ను కలిసిన బిజెపి ఎంపిలు

హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బిజెపి నేతలు కోరారు. సోమవారం గవర్నర్‌ను ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, బిజెఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు కలిశారు. రాష్ట్రంలో ఆలయాలపై జరుగుతున్న దాడులను వివరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ధార్మిక సంఘాల నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వాటిని ఎత్తివేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో నిఘా వ్యవస్థ పనిచేస్తుందా అంటూ ప్రశ్నించారు. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే సిఎం ఎందుకు స్పందించడం లేదన్నారు.

పోలీస్ విచారణకు రమ్మన్నందుకే వెనక్కి పిలిపించాం

దౌత్యవేత్తల రీకాల్‌పై విదేశాంగమంత్రి జైశంకర్

న్యూఢిల్లీ, అక్టోబరు 21: భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో రెండుదేశాలమధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. కెనడా పోలీసుల విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా ప్రభుత్వం కోరడాన్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. అందువల్లనే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను వెనక్కిపిలిపించామని ఆయన చెప్పారు. ఆదేశంతో సంబంధాలనుప్రస్తుతం అంచనావేయాలేమన్నారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోడాన్నే మంచిదని భావించామని అన్నారు. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏంజరుగుతున్నదన్న అంశాలు తెలుసుకోవడం కెనడాకు ఇబ్బందికరంగా మారినట్లు స్పష్టం అవుతున్నదని, అదేభారత్‌లోకెనడా దౌత్యవేత్తలు మన సైన్యం పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడంనిర్దేశితపౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోదని కెనడాపై విదేశాంగమంత్రి మండిపడ్డారు. కెనడాలోనుభారత్‌లోకూడా వారి తీరు భిన్నంగా ఉందని, భారత్‌కు చెందిన నాయకులు, దౌత్యవేత్తలను బహిరంగంగానే బెదిరిస్తున్నారని అదే మనం చెపితే వాక్‌స్వాతంత్ర్యం అంటున్నారన్నారుజ భారత హైకమిషనర్‌ను బెదిరించినాభావప్రకటనాస్వేచ్ఛ కిందకు వస్తుందని అంటున్నారన్నారు. అదేభారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్‌నుంచి కోపంతో బయటకు వచ్చారని ఒకజర్నలిస్టు అంటేమాత్రం విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూన్నరని విమర్శిస్తున్నారని మంత్రి ఎద్దేవాచేసారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్యదేశాలప్రనభావం ఎక్కువగా ఉండేదన్న జై శంకర్ గత 20-25 ఏళ్లలోపరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు.

24న ఎపి, తెలంగాణపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం

హాజరుకావాలంటూ 2 రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21: ఏపీ,తెలంగాణ మధ్య విభజన సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పందేళ్లయినప్పటికీ,ఇంకా అనేక అంశాలు ఓ కొలిక్కి రావాల్సి ఉంది. ఈ ఆపరిష్కృత అంశాలపై కేంద్ర హోం శాఖ చొరవ తీసుకుని సమావేశాలను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో ఈనెల 24న కేంద్ర హోం శాఖ అధ్వర్యంలో కీలక సమావేశం ఏర్పాటు కానుంది. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశంలో ఏపీ,తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనే ఈ సమావేశానికి హాజరు కావాలని రెండు తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు హోం శాఖ సమాచారం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్‌విభజన చట్టంలోని 13వ షెడ్యూలులో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పురోగతిపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈనెల 24న ఢిల్లీ వెళ్ల నున్నారు. విభజన చట్టంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు విద్య,మౌలిక సౌకర్యాల కల్పనకు సంబంధిందచి ఏడు హామీలను పొందుపరిచింది. పదేండ్ల వ్యవధిలో వీటిని కల్పించాలని చట్టంలో నిర్దేశించడంతో వాటి ప్రొగ్రెస్‌పై కేంద్ర హోం కార్యదర్శి నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో సంబంధిత కేంద్ర శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు వివరించనున్నారు. తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం అప్పట్లో హామీ ఇచ్చింది. ఇందుకు అవసరమైన నిధులను కూడా కేంద్ర ప్రభుత్వమే సమకూర్చేలా స్పష్టత ఇచ్చింది. వీటిపై రాష్ట్ర,కేంద్ర అధికారులు ఈ సమావేశంలో సమీక్ష చేయనున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ హోదా) ఏర్పాటు చేసేలా అప్పటి కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చినా 2019 నాటికే ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మొత్తం రూ.825 కోట్లను కేంద్ర ప్రభుత్వం తరఫున అందించేలా హామీ ఇచ్చి ఆ ఆర్థిక సంవత్సరంలోనే రూ.400 కోట్లను మంజూరు చేసింది.

కానీ తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి మాత్రం గతేడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటన చేసి డిసెంబర్‌లో విభజన చట్టం అమలులోకి వచ్చిన తొమ్మిదిన్నరేండ్ల తర్వాత) నోటిఫికేషన్ ఇచ్చింది. కానీ నిర్దిష్టంగా ఎంత మొత్తంలో నిధులు ఇవ్వనున్నది మాత్రం వెల్లడించలేదు. కాజీపేటలో రైల్‌కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పనున్నట్లు చట్టంలో పేర్కొన్నా దాన్ని పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాపు స్థాయికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం పరిమితం చేసింది. గడిచిన పదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోచ్ ఫ్యాక్టరీ కోసం కేంద్రానికి విజ్ఞప్తులు చేసింది. ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి... ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు ఈ విషయాన్ని విజ్ఞప్తి చేశారు. ఇక బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి చొరవ తీసుకోనున్నట్లు అప్పటి కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ ఆర్థికంగా సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ మెకాన్(మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్) నివేదికలో స్పష్టం చేసింది. బయ్యారం పరిసర ప్రాంతాల్లో లభ్యమయ్యే ముడి ఇనుములో నాణ్యత తక్కువగా ఉన్న కారణంగా కేవలం పిల్లెట్ల తయారీకి మాత్రమే పనికొస్తుందని పేర్కొన్నది. గత రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా గనులతో అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి అవసరమైతే రైలు అనుసంధానం కోసం రెండు ప్రభుత్వాలు సంయుక్తంగా ఖర్చును భరించేలా సూచించింది.

కానీ ఆ ప్రతిపాదనలకు ఎలాంటి పురోగతి లేదు. కాగా, కేంద్ర హోం శాఖ ఈనెల 24న నిర్వహించే సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ,మానవ వనరుల అభివృద్ధి శాఖ,ఇనుము-ఉక్కు మంత్రిత్వ శాఖ, విద్యుత్ శాఖతో పాటు బొగ్గు మంత్రిత్వ శాఖ,ఉపరితల రవాణా శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ తదితర విభాగాల అధికారులు హాజరు కానున్నారు.

గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థులకు సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21: రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు, ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండీ అని సూచించారు. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సిఎం రేవంత్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఎయిర్‌ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు

సిక్కువేర్పాటువాద నేత గురుపత్వంత్‌సింగ్ పన్ను విడియో

న్యూఢిల్లీ, అక్టోబరు 21: దేశంలో గడచిన కొన్ని రోజులుగా విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈక్రమంలోనే ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను ఎయిర్ ఇండియాకు హెచ్చరికలుచేసారు. నవంబరు ఒకటినుంచి 19 తేదీలమధ్యలో ఎయిర్ ఇండియా విమానాల్లోప్రయాణించవద్దని ఆతడు హెచ్చరించారు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లరు జరిగి 40 ఏళ్లు కావసునతన్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడిజరిగే అవకాశం ఉందని పన్ను చెప్పాడు. అందులో ఆయా తేదీల్లో ఆసంస్థ విమానాల్లోప్రయాణించవద్దని ఒక విడియో సందేశం విడుదలచేసాడు. కాగా పన్నూ ఇలాంటి హెచ్చరికలు చేయడం ఇదేమీ తొలిసారికాదు. గత నవంబరులోనూ ఇలాంటి విడియో విడుదలచేసాడు.

పామాయిల్‌తో అధిక లాభాలు

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త : పామాయిల్ సాగను చేపట్టడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్‌ను సాగు చేసినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందని చెప్పారు. గుర్రలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైందన్నారు. అయితే రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి పత్తి దిగుబడి తగ్గిందని వెల్లడించారు. తెలంగాణలోని రైతులు సంప్రదాయ పంటల నుండి ఉద్యాన పంటల వైపు మళ్లేలా చూడాలని సూచించారు. రాష్ట్ర వ్యాపితంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే సమయంలో మద్దతు ధరలు లేకుండా దోపిడీకి పాల్పడి కొనుగోళ్లలో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేసి చేసినట్లయితే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా పత్తి రైతులను మోసం చేసే దళారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అసభ్యంగా ప్రవర్తించిన ఉన్మాది అరెస్టు

హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 21, ప్రభాతవార్త: మహిళలను చూసి వారిపట్ల తీవ్ర అసహ్యంగా ప్రవర్తించిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాలపాలు చేశారు. సమాజంలో ముఖ్యంగా మహిళల పట్ల అత్యంత జుగుప్సాకరంగా ప్రవర్తించిన ఆ వ్యక్తి కదలికలను ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ జిల్లా రామగుండంకు చెందిన భూత్కూరి రమేష్(34) గత కొంత కాలంగా నగరంలోనరి షేక్‌పేట ప్రాంతంలో ఉంటూ ఓ ప్రఖ్యాత సంస్థలో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య గత కొంతకాలంగా దూరంగా ఉంటున్నది. దీంతో మొబైల్ ఫోన్‌లో బూతు చిత్రాలను తిలకిస్తూ తనకెదురైన మహిళల పట్ల అసభ్యకర రీతిలో మానవమృగంలా ప్రవరినతంచసాగాడు. ఇదే కోవలో ఈనెల 16 వ తేదీన స్కూటర్‌పై కూర్చొని ఎదురుగా ఉన్న షోరూంలో మహిళలవైపు అసభ్యంగా, వెకిలిగా చూడడం ప్రారంభించాడు. ఈ సమయంలో అకస్మాత్తుగా ప్యాంట్‌జిప్ తీసి మహిళల వైపు తిరిగి నీచంగా చేయరాని పనులు చేశాడు. ఈ దృశ్యాలన్నీ ఎదురుగా ఉన్న సీసీ కెమరాలలో నిక్షిప్తమయ్యాయి. దీంతో ఎదురుగా ఉన్న దుకాణంలోని మహిళా సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు ముందు షేక్‌పేటలోని ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే బస్‌స్టాప్‌లో ఇలాగే వ్యవహరించాడని పోలీసులకు ఆలస్యంగా తెలిసింది. రెండురోజుల్లో ఇలాంటి కేసులు నమోదు అవుతుండడంతో ఫిలింనగర్ పోలీసులు ఈ విషయమై సీరియస్‌గా దృష్టిపెట్టారు. ఆయా ప్రాంతాలలో సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించి బ్లాక్ కలర్ యాక్టివాలో వెళుతున్న పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో నిందితుడిని పోలీసులు కనుగొని విచారించగా తానే ఆ చండాలపు పనిచేసినట్లు అంగీకరించాడు. తన భార్య దూరంగా ఉండడంతో తాను ఆరునెలల నుంచి ఫోర్న్ వీడియోలు చూస్తూ ఈ విధంగా చేశానని పోలీసుల ముందు అంగీకరించాడు. పోలీసులు అతని ఫోన్‌ను పరిశీలించగా ఫోన్‌మొత్తం బూతు బొమ్మలతో నిండిపోయి ఉంది. ఈ నిందితుడిని పట్టుస్తకోవడానికి పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి రిమూండ్‌కు తరలించారు.

చేపల చెరువు విషయమై మిన్‌పూర్‌లో ఉద్రిక్తత

ఇరువర్గాలను సమన్వయపర్చిన అధికారులు

పుల్‌కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండల పరిదిలోని మిన్‌పూర్‌లో చేపల చెరువు విషయంలో గ్రామస్థుఉ, ముదిరాజ్‌ల మధ్య వివాదం చోటుచేసుకుంది. గ్రామంలోని చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకునే విషయమై గత జూన్‌లో తలెత్తిన వివారం చిలికి చిలికి గాలివానా మారింది. గడిచిన 5 మాసాలుగా గ్రామంలో ఆయా వర్గాల మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారయింది. గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగిన దానిని గ్రామస్థులు వర్సెస్ ముదిరాజ్ ఘర్షణకు దారి తీస్తోంది. ఎప్పటి లాగే ఆదివారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత వైరంతో జరిగిన గొడవ సోమ వారంఉదయం కల్లు దుకాణంలో తలెత్తిన మరో వివాదం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గ్రామం లో అర్ధరాత్రి నుంచి పోలీసు బలగాలు పికె టింగ్ నిర్వహించారు. సోమవారం అందోల్-జోగిపేట ఆర్‌డిఓ పాండు, పుల్కల్ తహసీల్దార్ కృష్ణ, సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య, జోగి పేట, కొండాపూర్ సిఐలు అనిల్‌కుఆర్, చంద్రయ్య, సంగారెడ్డి మహిళ పోలీసు ఠాణా సిఐ ప్రమీల, స్థానిక ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్, మత్యశాఖ పీడి నర్సింహారావు గ్రామానికి చేరుకుని ప్రజలతో సమావేశం అయ్యారు.

గ్రామస్థులు వర్సెస్ ముదిరాజ్‌లు

పెళ్లి చేసుకోండి..16 మంది పిల్లల్ని కనండి

సామూహిక వివాహ వేడుకల్లో తమిళనాడు సిఎం స్టాలిన్

కేంద్రం తెచ్చే డీలిమిటేషన్‌పై సెటైర్లు

చెన్నై, అక్టోబరు 21: కొత్తగా పెళ్లిచేసుకునే జంటలు ఎక్కువమంది పిల్లల్ని కనాలని తమిళనాడు సీఎం ఎంకెస్టాలిన్‌కోరారు. ప్రస్తుత పరిస్థితుల దృష్టాయ 16 రకాల సంపదలకు బదులుగా 16 మంది పిలల్ని కనాల్సిన సమయం వచినచందని అన్నారు. ఆరాష్ట్ర హిందూమత, ధర్మాదాయ శాఖ సోమవారంనిర్వహించిన సామూహిక వివాహాల కార్యక్రమంలోపాల్గొన్న సీఎం స్టాలిన్ సమక్షంలో 31 జంటలకు వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన



జంటలు ఎక్కువమంది పిల్లలను కనాలని సూచించారు. 16 మంది పిల్లలను కనాల్సినపరిస్థితి ఉందన్నారు. పూర్వకాలంలో కొత్తగా పెళ్లయిన జంటలు 16 రకాల సంపదలుపొందాలని పెద్దలు ఆశీర్వదించేవారని సీఎం స్టాలిన్ గుర్తుచేసారు. మీకు 16 కలిగి సుబిక్షంగా జీవించాలని పెద్దలుకోరుకునేవారు. అంటే 16 మంది పిల్లలుకాదు 16 రకాల సంపదలను సూచిస్తోంది. వీటిని ఆవు, ఇల్లు, భార్య, పిల్లలు, విద్య, జిజ్ఞాస, జ్ఞానం, క్రమశిక్షణ, భూమి, నీరు వయసు, వాహనం, బంగారం ఆస్తి, పంట ప్రశంసలు అని రచయిత విశ్వనాథన్ తన పుస్తకంలో పేర్కొన్నారని తెలిపారు. మరో వైపు కొత్త జంటలను 16 రకాల సంపదలు పొందాలన ఇప్పుడు ఎవరూ ఆశీర్వదించడంలేదన్నారు. తగినంత సంతానం కలిగి సుఖంగా జీవించాలని మ ఆత్రమే అనుగ్రహిస్తారని చెప్పారు. అయితే పార్లమెంటరీ నియోజకవర్గాలను తగ్గించే అవకాశం ఉన్నదన్నారు. మీరు ఆశ్చర్యపోయేలా 16 మంది పిల్లలను మనం కలిగి ఉండాలన్న దుస్థితి రావచ్చని, ఈ విషయం మరిచిపోవద్దని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు కూడా ఇలాంటి వ్యాఖ్యలే ఇటీవలచేసారు. జనాభా సమతుల్యతపై వృద్ధ

'ఝాన్సీ ఐపిఎస్' ట్రైలర్ లాంచ్

లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురు ప్రసాద్ దర్శకత్వంలో తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన ఘన విజయాన్ని సాధించిన ఝాన్సీ ఐపిఎస్ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. ఈ చిత్రం తెలుగు హక్కులు ఆర్‌కె ఫిలిమ్స్ అధినేత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ సొంతం చేసుకున్నారు. అ సందర్భంగా చిత్ర నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడే యోధురాలు. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు కంపోజ్ చేసిన 8 ఫైట్స్ లక్ష్మీ రాయ్ కెరీర్‌లో మైలు రాయిగా నిలిచిపోతాయి. ఈ చిత్రానికి కూడా ఫైట్స్ హైలెట్‌గా నిలుస్తాయి. లక్ష్మీరాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్‌లో ఉంటాయి. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ రెండో వారంలో అత్యధిక థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, లక్ష్మీ రాయ్ ఎంతో టాలెంటెడ్ ఆర్టిస్ట్. ట్రైలర్ చూశాను. ఫైట్స్ అదరగొట్టారు. తమిళ, కన్నడ భాషల్లో ఈ చిత్రం సూపర్ హిట్ అయింది. ఇలాంటి చిత్రాలకు మంచి థియేటర్స్ దొరకాలి. ఈ చిత్రం తెలుగులో కూడా ఘన విజయం సాధించి రామకృష్ణ గౌడ్‌కి మంచి పేరు, డబ్బు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలుగు నిర్మాతల మండలి సెక్రెటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, విజయశాంతి నటించిన ప్రతిఘటన, ఇలాంటి సినిమాలకు ఇన్స్పిరేషన్. ప్రతిఘటన చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, ఈ ఝాన్సీ ఐపిఎస్ చిత్రం కూడా ఘన విజయాన్ని సాధించాలని కోరుతున్నాను అన్నారు. ప్రముఖ డాన్సర్, నటి ఆక్సఖాన్ మాట్లాడుతూ, గతంలో లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు ఎన్నో వచ్చాయి. కానీ లక్ష్మీ రాయ్ నటించిన ఝాన్సీ ఐపిఎస్ చిత్రానికి ప్రత్యేకత ఉంది. మూడు పాత్రల్లో అద్భుతంగా నటించారు లక్ష్మీరాయ్. నటుడు జెవిఆర్ మాట్లాడుతూ, ఆర్కే ఫిల్మ్స్ పతాకంపై తెలుగులో విడుదల చేస్తున్న ఝాన్సీ ఐపిఎస్ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారు. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

'సముద్రుడు' ప్రీ రిలీజ్ ఈవెంట్

కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ సముద్రుడు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. హీరో సుమన్ ఈ సినిమాలో ఒక ముఖ్యపాత్రలో నటించారు. సుమన్ యాక్షన్ సీక్వెన్స్, సినిమాలో ఉండే కామెడీ కథానుగుణంగా ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దర్శకుడు వి.సముద్ర, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రెటరీ టి. ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అలాగే చిత్ర యూనిట్ సభ్యులు, సుమన్, కో ప్రొడ్యూసర్ జ్ఞానేశ్వర్, సోములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది. ఈ సందర్భంగా ఈ సినిమాకి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సముద్ర మాట్లాడుతూ, సముద్రుడు టైటిల్ దర్శకుడు నగేష్ నన్ను చూసి పెట్టడం జరిగింది. రమాకాంత్ మంచి హీరోఅవుతాడని తారకరత్న ఎప్పుడో చెప్పారు. ఈ మాటని నిజం చేస్తూ ఈ రోజు రమాకాంత్ హీరోగా సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. టి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, మొదటి సినిమానే మైథాలజికల్ సినిమా దర్శకుడు నగేష్. ఇది ఇతనికి 12వ సినిమా. అదేవిధంగా తన స్నేహితుడు దర్శకుడు సముద్ర తనకే సపోర్టుగా ఉండటం మంచి విషయం. దర్శకుడు దర్శకత్వం ఒకటే కాకుండా 24 శాఖల పైన పట్టు సాధించి నిర్మాతకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ప్రమోషన్స్ డిస్ట్రిబ్యూషన్ అన్ని చూసుకున్న వ్యక్తి నగేష్ అన్నారు. నటుడు శ్రవణ్ మాట్లాడుతూ, సముద్రుడు సినిమా నా హృదయానికి హత్తుకున్న సినిమా. చాలా కష్టపడి సినిమాని తీసాం. సముద్రంపైన జాలర్ల జీవితాన్ని చూపిస్తూ ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ వస్తున్న మంచి సినిమా. ఖచ్చితంగా ఈసినిమా దర్శకుడికి, నిర్మాతకి మంచి పేరు, డబ్బు తెచ్చిపెట్టాలని అదే విధంగా హీరో రామాకాంత్ పెద్దస్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరకుంటున్నాను. నటులు రామరాజు మాట్లాడుతూ, సముద్రుడు టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్. ఈసినిమాలో ఒక మంచిపాత్రలో నటించాను. ఖచ్చితంగా ఈసినిమా ప్రేక్షకులందరికీ ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత కీర్తన మాట్లాడుతూ, మా ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన దర్శకుడు వి. సముద్రకి టి.ప్రసన్నకుమార్‌కి హీరో సుమన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దర్శకుడు నగేష్, హీరో రమాకాంత్, అవంతిక, భానుశ్రీ ఇలా ఈ సినిమాలో నటించి సపోర్ట్ చేసిన నటీనటులందరికీ కృతజ్ఞతలు అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, మీకు నేను హీరో సుమన్ తెలిసిన వ్యక్తి మా అన్న రామరాజు. చెన్నైలో ఉన్నప్పుడు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని నటుడినయ్యాను. మొట్టమొదట చెన్నైనుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇండస్ట్రీ నుంచి సెటిల్‌అయిన వ్యక్తిని నేను. ఎన్నో కష్టాలు అధిగమించి హైదరాబాద్‌లో తెలుగుఇండస్ట్రీలో సెటిల్‌అయ్యాను. అదేవిధంగా నగేష్ ఫస్ట్ మైథాలజికల్ తీసి బ్రహ్మ,విష్ణు,శివుడు క్యారెక్టర్లతో సినిమాను దర్శకత్వం వహించిన వ్యక్తి.

'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె' సీజన్ 4 తొలి ఎపిసోడ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న బిగ్గెస్ట్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె సీజన్ 4 మొదటి ఎపిసోడ్‌లో ముఖ్య అతిథిగా కనిపించనున్నారు. ఈ ఎపిసోడ్ షూట్ కోసం

ముఖ్యమంత్రి చంద్రబాబు అన్‌స్టాపబుల్ సెట్స్‌కి విచ్చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి పుష్పగుచ్చం అందించి బాలకృష్ణ ఆహ్వానించారు. దీనికి సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. తొలి ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, బాలకృష్ణ మధ్య అద్భుతమైన సంభాషణల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్టోబరు 25న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె సీజన్4 ఫస్ట్ ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఈ ఎక్సయిటింగ్ ఎపిసోడ్ కోసం ఆడియన్స్ గెట్ రెడీ.

'మట్కా' వింటేజ్ బ్రాండ్ న్యూ పోస్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎలైటెడ్ మూవీ మట్కా రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా మేకర్స్ మట్కా 25 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో ఇంటెన్స్ అండ్ వింటేజ్ అవతార్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మట్కా వరుణ్‌తేజ్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డివోపి: ఎ కిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

నవంబర్ 8న 'జితేందర్ రెడ్డి'

రాకేష్ వేర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి. ఉయ్యాలా జంపాల, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1980 కాలంలో జగిత్యాల చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'జితేందర్ రెడ్డి'. ముదుగంటి క్రియేషన్స్‌పై ముదుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. జితేందర్ రెడ్డి సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ట్రైలర్‌కు మిలియన్ పైగా వ్యూస్ రావటం విశేషం. అంతేకాకుండా, సినిమా టీజర్, గ్లిమ్స్, రెండు పాటలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. నిజ జీవిత సంఘలనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కటం ఆసక్తికర అంశం. కాలేజీ రోజుల నుంచే ప్రజా సమస్యల కోసం పోరాడుతూ నక్సలైట్లతో జితేందర్ రెడ్డి చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో చూపించారు. అంతేకాకుండా, ఆ తర్వాత అతను రాజకీయాల్లోకి రావటం, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్‌తో మాట్లాడటం ట్రైలర్‌లో చూపించారు. ఇప్పటికే భారీ అంచనాలను మూటగట్టుకున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో చిత్ర వర్గాలు సినిమా విజయం మీదనమ్మకంగా ఉన్నాయి. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో వైశాలిరాజ్, రియాసుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవిప్రకాష్. పలువురు ముఖ్య పాత్రలు పోషించారు. దర్శకుడు: విరించి వర్మ, నిర్మాత: ముదుగంటి రవీందర్ రెడ్డి, సహనిర్మాత: ఉమ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాణిశ్రీ పొడుగు, ధాయాగ్రాహకులు: వీఎస్ జ్ఞానశేఖర్, సంగీత దర్శకులు: గోపి సుందర్, ఎడిటర్: రామకృష్ణ అర్రం, పీఆర్: మధు విఆర్.

'తస్కరించుట' సినిమా ప్రారంభోత్సవం

సన్నీ హీరోగా పరిచయం అవుతున్న సినిమా తస్కరించుట. ఈ చిత్రాన్ని రెచెల్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నం.1 సినిమాగా ప్రొడ్యూసర్ షేక్ అఫ్రీన్ నిర్మిస్తున్నారు. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ కథతో దర్శకుడు శివప్రసాద్ చలువాది రూపొందిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో తస్కరించుట సినిమా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్ పూరి, ప్రొడ్యూసర్ బెల్లంకొండ సురేష్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్ పూరి స్క్రిప్ట్ అందజేసి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. అనంతరం మూవీ పోస్టర్ లాంచ్ చేశారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా "అతిథిగా వచ్చిన హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ, తస్కరించుట మూవీ టైటిల్ పోస్టర్ బాగుంది. హీరోగా పరిచయం అవుతున్న సన్నీకి కంగ్రాట్స్. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. హీరో సన్నీ మాట్లాడుతూ, మా తస్కరించుట మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన హీరో ఆకాష్ పూరి గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేస్తున్నాం. క్రైమ్ కామెడీ జోనర్‌లో మూవీ ఉంటుంది. మీ అందరికీ నచ్చేలా సినిమా చేస్తాం అన్నారు. నిర్మాత షేక్ అఫ్రీన్ మాట్లాడుతూ, మా మూవీ తస్కరించుట గ్రాండ్‌గా లాంచ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది. గెస్ట్‌లుగా వచ్చిన ఆకాష్ పూరి గారికి, బెల్లంకొండ సురేష్ గారికి మా ఎంటైర్ టీమ్ తరపున థ్యాంక్స్ చెబుతున్నాం. ఒక ఇంట్రెస్టింగ్ క్రైమ్ కామెడీ సినిమాతో త్వరలోనే మీ ముందుకు వస్తాం. మా సంస్థకు తస్కరించుట సినిమా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. దర్శకుడు శివప్రసాద్ మాట్లాడుతూ, తస్కరించుట సినిమాను సరికొత్త క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందించబోతున్నాం. వచ్చే నెల 15వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. ఒక సరికొత్త ప్రెజెంటేషన్‌తో సినిమా చేయబోతున్నాం. పేరున్న ఆర్టిస్టులు మా మూవీలో నటించబోతున్నారు. వారి వివరాలు త్వరలో వెల్లడిస్తాం అన్నారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ- చిన్న చిత్రాలు ఆదరణ పొందాలి. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఆకాష్ పూరి ఈ ఓపెనింగ్‌కు రావటం సంతోషంగా ఉంది. తస్కరించుట సినిమాతో ఈ మూవీ టీమ్ ప్రేక్షకుల మనసుల్ని తస్కరించాలని కోరుకుంటున్నా అన్నారు. నటీనటులు: సన్నీ, తదితరులు, టెక్నికల్ టీమ్: ఆర్ట్: కె.రాకేష్, ఎడిటింగ్: వెంకట్, సినిమాటోగ్రఫీ: అజయ్ ఎర్రగుంట్ల, మ్యూజిక్: రోహిత్, పీఆర్ఓ: బి.వీరబాబు, స్టోరీ స్క్రీన్‌ప్లే: పండు చరణ్, ప్రొడ్యూసర్: షేక్ అఫ్రీన్, డైరెక్టర్: శివప్రసాద్ చలువాది.

'ప్రభాస్'కు టోక్యో అభిమానుల అడ్వాన్స్ బర్త్‌డే విషెస్

రెబెల్ స్టార్ ప్రభాస్ ఎల్లలులేని ఛరిష్మాతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. జపాన్‌లో ప్రభాస్‌ను ఇష్టపడే అభిమానుల సంఖ్య మరీ ఎక్కువ. ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ముందుగానే ఆయనకు బర్త్ డే విశేష్ చెబుతూ సెలబ్రేషన్స్ చేసుకున్నారు జపాన్‌లోని టోక్యో రెబెల్ స్టార్ ఫ్యాన్స్. రాధే శ్యామ్ సినిమా ప్రత్యేక ప్రదర్శన చూసిన అనంతరం హ్యాపీ బర్త్ డే ప్రభాస్ అంటూ బ్యానర్స్ చూపిస్తూ ప్రభాస్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభాస్‌కు టోక్యో ఫ్యాన్స్ చేసిన బర్త్ డే సెలబ్రేషన్స్ విడియోస్, ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు ప్రభాస్ పుట్టిన రోజు సందడి ఆల్రెడీ మొదలైంది. అటు ఆయన సూపర్ హిట్ సినిమాల రీ రిలీజ్‌లు, కొత్త సినిమాల అప్‌డేట్స్ సిద్ధమవుతున్నాయి. అభిమానులు ఈ స్పెషల్ డేను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవడానికి సంతోషంగా సన్నద్ధమవుతున్నారు.

అందరికి నచ్చే మూవీ 'రహస్యం ఇదం జగత్'

ఇటీవల తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సైన్స్‌ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. మన పురాణాలు, ఇతి హాసాల గురించి.. శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఓ కొత్త అనుభూతి కలిగించడానికి రాబోతోన్న చిత్రం రహస్యం ఇదం జగత్. నవంబర్ 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్శ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం టీజర్ అమెరికాలోని డల్లాస్ విడుదల చేశారు. ఆ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో కోమల్ భరద్వాజ్ మాట్లాడుతూ, సైన్స్‌ఫిక్షన్ మైథాలాజికల్ అంశాలు జోడించిన నేటితరం ప్రేక్షకుల మెప్పు పొందే విధంగా రూపొందించాం. తప్పకుండా ఈ చిత్రం సరికొత్త ఎక్స్‌పీరియిన్స్ ఇస్తుందని చెప్పగలనని అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన కోమల్‌కి థాంక్స్. అమెరికా ఫుల్‌టైమ్ పనిచేస్తూ సినిమా పట్ల ఫాషన్ వున్న యూఎఎస్‌లో వున్న వాళ్లకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. అందరూ ఎంతో తపనతో చేసిన సినిమా ఇది. తప్పకుండా మీరందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారనే నమ్మకం వుంది అన్నారు. మరో కథానాయకి స్రవంతి మాట్లాడుతూ, ఓ మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు నాకు ఆనందంగా వుంది. యూఎస్‌లో వుండే నేను ఈ రోజు మీ ముందు వున్నానంటే దర్శకుడు ఇచ్చిన ఈ గొప్ప అవకాశమే కారణం. టీజర్ అందరికీ నచ్చింది తప్పకుండా సినిమాని కూడా ఆదరిస్తారని నమ్మకం వుందని అన్నారు. గీత రచయిత రమేష్ మాట్లాడుతూ, కోమల్ మంచి అభిరుచి గల దర్శకుడు. టీజర్ చూడగానే ఇదొక సమ్‌థింగ్ డిఫరెంట్ సినిమాలా అనిపించింది. ఈ చిత్రంలో ఓ మంచి పాట రాశానుని తెలిపారు. సంగీత దర్శకుడు గ్యానీ మాట్లాడుతూ, రహస్య ఇదం జగత్ వన్ ఇయర్ బ్యాక్ స్టాట్ చేశాం. వెరీ బిగ్‌థింక్ తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుందని అన్నారు.

తారాగణం: రాకేష్ గలేభే, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం, కార్తీక్ కందాల, శివకుమార్ జూటూరి, ఆది నాయుడు, ఏబెల్‌కో సెంటినో, టామ్ అవిలా, లాస్య రవినూతల తదితరులు.

ఆరోగ్యానికి మునగాకు లడ్డూ..

మారుతున్న జీవనశైలి, ఆహారపుటలవాట్లు, కాలుష్యం కారణంగా చాలామంది మహిళలు.. జుట్టు రాలడం, గోళ్లు పొడిబారడం.. వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది ఆరోగ్యకరమైన, జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఈ సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ఇలాంటి సమస్యలకు సహజసిద్ధమైన పదార్థాలతోనే చెక్ పెట్టొచ్చంటున్నారు. అయితే ఇలాంటి సమస్యలకు సహజసిద్ధమైన పదార్థాలతోనే. చెక్ పెట్టొచ్చంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ పోషకాహార నిపుణురాలు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ సిమ్రత్ కథూరియా మునగాకుతో చేసిన లడ్డూ తినడం వల్ల జుట్టు రాలే సమస్యను తగ్గించవచ్చంటున్నారు. ఇది జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. లక్షల కొద్దీ వ్యూస్‌ని సొంతం చేసుకున్న ఈ లడ్డూ తయారీ గురించిన మరిన్ని వివరాలు తెలుసుకుందాం..

కావాల్సిన పదార్థాలు : గుమ్మడి గింజలు: 1/3 కప్పు, పిస్తా గింజలు-1/3 కప్పు, కొబ్బరి పొడి-2/3 కప్పు, మునగాకు పొడి-2 టేబుల్ స్పూన్లు, యాలకులు-మూడు, కిస్‌మిస్-3/4 కప్పు.

తయారీ : ముందుగా ఒక కడాయి తీసుకుని అందులో కొబ్బరి పొడి, పిస్తా గింజలు, గుమ్మడి గింజలు వేసి దోరగా వేయించాలి. ఆ తర్వాత కిస్‌మిస్‌ని కూడా దోరగా వేయించాలి. వీటన్నింటిని మిక్సీ బౌల్‌లోకి తీసుకుని మునగాకు పొడి, యాలకులను జత చేసి మిక్సీ పట్టుకోవాలి. వచ్చిన మిశ్రమాన్ని ఉండల్లా చేసుకుంటే లడ్డూలు రెడీ. ఈ లడ్డూని రోజుకు ఒకటి చొప్పున తీసుకోవాలి.

ప్రయోజనాలు ...

- .కొబ్బరి పొడిలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టు, గోళ్లకు పోషణ అందించడంతోపాటు హైడ్రేట్‌గా ఉంచడానికి సహాయపడతాయి.
- పిస్తాలో బయోటిన్, విటమిన్-ఈతో పాటు ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ ఆమ్లాలు మెండుగా ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను దృఢంగా చేసి పెరుగుదలను ప్రేపించడంలో సహాయపడతాయి.
- కిస్‌మిస్‌లో ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.
- మునగాకుల్లో విటమిన్ ఎ,సి, విటమిన్ బి కాంప్లెక్స్, అమైనో యాసిడ్స్, ఐరన్ జింక్, క్యాల్షియం, కాపర్, పొటాషియం, మెగ్నీసియం, మాంగనీసు, సిలికా, ఒమేగా3, ఒమేగా-6 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఎంతో సహాయపూడతాయి. □

మహిళలు పరస్పరం సహకరించుకోవాలి..

'ఆడపిల్లవి.. వ్యాపారం చేయగలవా.. అనుభవం ఉందా.' మగవారితో మార్కెట్‌లో పోటీపడలేవు, 'పెళ్లి చేసుకొని వెళ్లిపోతే.. మా పెట్టుబడులు వృథా.. అంటూ బిజినెస్ చేయాలనుకునే మహిళల చుట్టూ ఎన్నో ప్రశ్నలు, మరెన్నో అనుమానాలు. ఇవి వారి అడుగులకు సంకెళ్లు. అయితే, ఈ బంధనాలను తెచ్చుకుని ఆంత్రప్రెన్యూర్‌లుగా రాణించాలనుకునే స్త్రీలకు తాము అండగా నిలబడతాం అంటోంది 'వి-హబ్' వారి కలలకు రెక్కలిచ్చి.. వ్యాపారవేత్తలుగా స్థిరపడేలా తోడుంటామంటోంది. స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలుస్తోన్న ఆ సంస్థ సిఇవో సీత పల్లచోళ్ల ఆ వివారాలను తెలుసుకుందాం.

ఆడవాళ్ల పనికి లెక్కగట్టకపోయినా, గుర్తింపు ఇవ్వకపోయినా.. ప్రపంచాన్ని నడిపిస్తోన్న అతి పెద్ద కార్మిక శక్తి మాత్రం స్త్రీలే. ఆమెకు కాస్త బలమందిస్తే చాలు అద్భుతాలు చేయగలదని నా నమ్మకం. అందుకే, నా ఆలోచనలు ఎప్పుడూ మహిళాసాధికారత కోసం కృషి చేసే దిశాగానే సాగుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పుడు వి-హబ్ వేదికగా వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలెన్నో రూపొందించాం. అయితే, ఈనాటి నా ప్రయాణానికి పునాది కెరియర్ ఆరంభంలోనే పడింది.

అప్పుడే మొదటి సారి విన్నా....

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. ఇక్కడే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివా. అందరమ్మాయిల్లానే నేనూ ఐటి రంగంలో స్థిరపడాలని కలలు కన్నా సిబిఐటిలో ఇంజినీరింగ్ చేశా. సత్యం స్కూల్ ఆఫ్ లీడర్‌సిప్‌లో తొలి ఉద్యోగం ఇప్పుడెంతో ప్రాచుర్యంలో ఉన్న ఎం పవర్‌మెంట్, లీడర్‌షిప్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ కోచింగ్, మెంటారింగ్.. వంటి పదాల్ని 2008లో మొదటి సారి అక్కడే విన్నా. ఆ ప్రయాణం ఎన్నో విషయాలను నేర్పింది. వ్యాపారవేత్తగా నన్ను నేను నిరూపించుకోవాలన్న ఆలోచన కలిగించింది. దాంతో ఇంజినీరింగ్ విద్యలో థియరీతో పాటు ప్రయోగాత్మక విద్య అవసరం అని భావించి ట్రాన్స్‌ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అనే స్టారప్ స్థాపించా. తరవాత సింగపూర్ వెళ్లిపోయా. అక్కడ ఓ టెక్ కంపెనీ ఏర్పాటులో ఫౌండింగ్ మెంబర్‌గా పనిచేసే అవకాశం లభించింది. ఈ సంస్థ సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆపై ఓ క్రౌడ్ పండింగ్ స్టార్లప్‌ని నిర్వహించా. ఈ జర్నీలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లెన్నో అర్థం చేసుకోగలిగా. అందుకే వీటి పరిష్కారానికి మహిళలు పరస్పరం సహకరించుకోవాలి. ఒకరికొకరు స్ఫూర్తినివ్వాలి అనే నినాదంతో ఇండియాకి తిరిగి వచ్చి ఏంజెల్ సమిట్‌ని ప్రారంభించా. ఇందుకోసం దేశవ్యాప్తంగా పలు వేదికలు ఏర్పాటు చేసి ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు ఒకతాటిమీదకు వచ్చే ప్రయత్నం చేయగలిగా.

వి-హబ్ ఏం చేస్తుందంటే... పదహారేళ్లపాటు స్టార్లప్ రంగంలో పనిచేసిన అనుభవమే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న వి హబ్ సిఇవోగా కొత్త బాధ్యతల్నీ అందించింది. ఇది నా లక్ష్యానికి దగ్గరగా ఉన్న పని కావడంతో నేనూ ఉత్సాహంగా విధుల్లో చేరిపోయా. జీవితంలో మహిళలు చాలారకాల పాత్రల్లో ఒదిగిపోతారు. ఎన్నో రకాల బాధ్యతలూ నిర్వర్తిస్తారు. అయినా వారి శ్రమకు గుర్తింపు దక్కదు. వారి లక్ష్యాలకు సరైన మద్దతు, సహకారం దొరకదు. అందుకే తమ లక్ష్యాల్ని కలల్ని నెరవేర్చుకోవాలనే మహిళలకు వి-హబ్ అండగా నిలబడుతుంది. ప్రీ ఇంక్యుబేషన్, యాక్సిలరేషన్ కార్యక్రమాలతో ఐడియా దశ నుంచి వారి ఉత్పత్తులు మార్కెట్‌లోకి వెళ్లేవరకూ ఎవరికి ఏది అవసరమో గుర్తించి టైలర్‌మేడ్ సొల్యూషన్స్‌ని అందిస్తాం. ఆలోచనా దశ నుంచి వారు తన లక్ష్యం చేరుకునే వరకూ అన్ని విధాలుగా సాయపడతాం. వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, మార్కెట్, క్రెడిట్ లింకేజీలు, ఇతర నిధుల అవకాశాలను కల్పిస్తాం. సంబంధిత రంగాల నిపుణులను తీసుకొచ్చి మెంటారింగ్ చేయిస్తాం. దేశీయ, అంతర్జాతీయ నిధుల సేకరణ మార్గాలను చూపిస్తాం. అర్బన్ ఇన్నోవేషన్, సోషల్ ఇంపాక్ట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ విభాగాలతో..నగరాల్లోని స్త్రీలకే కాకుండా, గ్రామీణ ప్రాంత మహిళలకూ ఆలంబనగా వ్యవహరిస్తుంది మా సంస్థ. అలాగని వి హబ్ కేవలం టెక్ స్టార్టప్స్‌కో, కుట్లూ, అలికలు, వస్త్రనత వ్యాపారాలకో పరిమితం కాదు. మహిళలు తమ కలలకు రెక్కలు తొడుక్కునేందుకు ఏ రంగంలోనైనా తోడుండే వన్ స్టాప్ సొల్యూషన్ ఇది. □

వీటితో పని ఈజీ

ఎంత చేసినా కిచెన్‌లో పని ఓ పట్టాన పూర్తవదు. అలాగని ఇతర పనులు వదులుకొని ఎక్కువ సమయం వంటగదిలోనే ఉండిపోలేం. అయితే కొన్ని చిన్న చిన్న వస్తువులు/యాక్సెసరీస్‌ని అందుబాటులో ఉంచుకుంటే కిచెన్‌లో పని చకచకా పూర్తవుతుందంటున్నారు నిపుణులు. ద్వారా సమయమూ ఆదా అవుతుంది. అలాంటి కిచెన్ టూల్సే ఇవి.

- పదార్థాలు అమర్చిన కవర్లను ప్యాక్ చేయడానికి లేదా సీల్ చేయడానికి చాలామంది రబ్బర్లను ఉపయోగిస్తుంటారు. అయితే పెద్ద పెద్ద ప్యాకింగ్‌ల కోసం ఇవి సరిపోకపోవచ్చు. కాబట్టి వాటికి బదులుగా కొన్ని సీలింగ్ క్లిప్స్‌ని హ్యాండీగా ఉంచుకుంటే పని సులువతుంది. వీటితో పాటు ప్యాకెట్‌ని పూర్తిగా సీల్ చేయడానికి ఓ మినీ బ్యాగ్ సీలర్ కూడా ఉపయోగపడుతుంది.
- కొలతల స్పూన్లు, మిక్సింగ్ బౌల్స్‌ని అందుబాటులో ఉంచుకుంటే అవసరమున్నప్పుడు వెంటనే వాడుకోవచ్చు. త్వారా కొలత సరిగ్గా సరిపోతుంది. తక్కువ పదార్థాల కోసం పెద్ద బౌల్స్‌ని వాడి పని పెంచుకోకుండా జాగ్రత్తపడచ్చు.
- ఉడికించిన కాయగూరలు/పాస్తా/నూడుల్స్ వంటివి వడకట్టుకోవడానికిచ వింతపండు రసం నుంచి గుజ్జు ను వేరు చేయడానికి..చిన్న చిన్న రంధ్రాలున్న ఓ జల్లెడ లాంటి బౌల్ని అందుబాటులో ఉంచుకుంటే సరి. అయితే అది కూడా ప్లాస్టిక్ కంటే స్టీల్‌ది ఎంచుకోవడం మంచిది.
- చిన్నచిన్న సీసాల దగ్గర్నుంచి పెద్ద క్యాన్ల దాకా సీల్ చేసిన మూత ఓపెన్ చేయాలంటే కాస్త కష్టపడాల్సిందే! అదే ఓ క్యాన్ ఓపెనర్ని చేతికి అనువుగా ఉంచుకున్నారంటే పని సులువవుతుంది. ప్రస్తుతం అన్ని రకాల మూతల్ని తెరవడానికి మల్టీ-ఫంక్షన్ క్యాన్ ఓపెనర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.
- వాడుతున్న కొద్దీ కిచెన్ కత్తులు పదును కోల్పోతాయి. అలాగని పదే పదే కత్తులు/కత్తెరలు పదును పెట్టే వాళ్ల దగ్గరికి వాటిని తీసుకెళ్లలేం. అదే ఇంట్లోనే నైఫ్ షార్ప్‌నర్ ఉంటే ఎప్పుడంటే అప్పుడు దాన్ని ఉపయోగించుకోవచ్చు. □

కండ బలానికి..

బరువు పెరగకూడదు. కండ మాత్రం పెరగాలి అనుకుంటున్నారా? అయితే మీరు ఈ మజిల్ ఫుడ్ గురించి తెలుసుకుందాం..

అవిసులు: శరీరం కొవ్వుతో నిండిపోయి ఓ ఆకృతింటూ లేకుండా బరువు పెరిగే వారు తగ్గే క్రమంలో అవిసె గింజలకి ప్రాధాన్యం ఇవ్వాలి. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులని పంచే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. ఈ గింజలతో చేసే స్మూతీలు, లడ్డూలు మేలు చేస్తాయి.

పెరుగు : పెరుగే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. జీర్ణశక్తి పెరగాలన్నా, బరువు తగ్గాలన్నా, ప్రొటీన్ అందాలన్నా పెరుగు తినడమే మేలైన మార్గం.

బీన్స్: శాకాహారులకు బి విటమిన్ మొదలుకుని ప్రొటీన్లు, పీచుని అందించి చక్కని కండ బలాన్ని అందించే ఆహారం బీన్స్ గింజలు.

చికెన్ : మసాలాలు వేసి వేపుళ్ల రూపంలో ఉన్న చికెన్‌ని కాకుండా.. మసాలా తగ్గించి సలాడ్ పద్ధతిలో తింటే మంచిది. కండబలం పెరుగుతుంది.

గుడ్లు: ఆరు నగ్రాముల ప్రొటీన్‌తో పాటు వ్యాధి నిరోధక శక్తి పెంచే జింక్, క్యాల్షియం, లూటిన్, జియాంతిన్ వంటివన్నీ పుష్కలంగా అందిస్తుంది గుడ్డు. □

నోరూరించే సొరకాయ రొట్టె

గుజరాతీల వంటకాలకు ఒక ప్రత్యేక రుచి పరిమళం ఉంటాయి. వాళ్లు ఆరోగ్య సూత్రాలు పాటించడం కొంచెం ఎక్కువే. అందుకే వీలైనప్పుడల్లా మట్టి పాత్రల్లో వండటానికి ప్రయత్నిస్తారు. అన్నిటినీ మించి కారం తక్కువగా వాడతారు. కూరలూ, చిరుతిళ్లూ.. ఏవీ స్పైసీగా ఉండకపోగా కొంచెం తియ్యగానే ఉంటాయి. గుజరాత్‌లో ఇష్టంగా తినే పదార్థాల్లో 8హాండవో' ఒకటి. ఇది సొరకాయతో చేసే రొట్టె. తమ తమ ఇష్టాన్ని బట్టి ఇతర దుంపలు, కూరగాయలు జతచేస్తారు. ఇంతకీ ఈ వంటకం ఎలా చేస్తారంటే..బియ్యం, కందిపప్పు, శనగపప్పు, మినపప్పు, పెసరపప్పులను నానబెట్టి గ్రైండ్ చేయాలి. అందులో కాస్త పెరుగు, కొన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండిలా తయారు చేయాఇ. సొరకాయ, క్యారెట్‌ల తరుగు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద, పాలకూర, కొత్తిమీర, ఉప్పు, కారం, పంచదార, బేకింగ్ సోడా, నిమ్మరసం..వీటన్నిటినీ పిండిలో కలిపి, అవెన్ బేక్ చేసి.. తాలింపు వేస్తే ఘుమఘుమలాడే 'హాండవో' తయారైపోతంఉది. వింటనే నోరూరుతోంది? అయితే మీరూ చేసి చూడండి. □

ఫోన్ ఎంతసేపు ఇచ్చారు ?

'అమ్మా బోర్ కొడుతోంది'.. ఈ మాట వినగానే చాలామంది 'కాసేపు టివి చూసుకో' అనేస్తారు. స్క్రీన్ చూపించడం ఇష్టం లేని తల్లులైతే ఆటలు ఆడుకోమనో, బొమ్మలు గీయమనో చెబుతారు. సరేనని వెళతారా..మళ్లీ కొద్ది సేపటికే 'బోర్' అంటూ విసిగిస్తారు. మనల్ని పని చేసుకోనివ్వడం లేదనో..బాగా అల్లరి చేస్తున్నారనో చివరికి ఫోన్ టీవిలకు సరేనంటే ఇక ఆ లోకంలో పడి తిండీ నిద్రనీ మర్చిపోతారు. ఇది కాస్త ఊహ తెలిసిన వారి పరిస్థితి.

ఇక ఏ షాపింగ్‌కో.. రెస్టరంట్‌కో వెళితే.. అకనకడా ఫోన్, ట్యాబ్ ఒళ్లో పెట్టుకుని తలని దాంట్లో దూర్చేసే చిన్నరులే ఎక్కువగా కనిపిస్తారు. ప్రశాంతంగా భోజనం చేయనిస్తారు. కాసేపు విసిగించకుండా ఉంటారని అలా వాటిని చేతిలో పెడతాం. కానీ రంగుల తెరపై ఆడిపాడేఆ బొమ్మలు పిల్లల మెదళ్లపై ఎంత దుష్ప్రభావం చూపుతాయో తెలుసా? ఒకసారి ఫోన్ తీసుకుని చూడండి. కోపంతో చిందులేస్తారు. ఏడ్చీ గోల చేసేస్తుంటారు. గోల ఆపుతారని తిరిగి ట్యాబ్ చేతిలో పెట్టగానే మ్యాజిక్ చేసినట్టుగా గోలంతా మాయం అంటే అది వారిని కంట్రోల్ చేస్తోందనేగా అర్థం?

మనదే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి మెడికల్ కమ్యూనిటీ వాళ్లు, పాలసీ మేకర్స్ కూడా దీన్నో సమస్యగా చూస్తున్నారు. స్వీడన్ ప్రభుత్వంమైతే పిల్లల స్క్రీన్ సమయం మీద నియమావళినీ రూపొందించిందట. దాని ప్రకారం రెండేల్లలోపు వారికి ఫోన్ ఇవ్వడానికి లేదు. పెద్దపిల్లలైనా పరిమితికి మించి డిజిటల్ స్క్రీన్ చూపించడం నిషిద్ధమే! ఇవి పిల్లల ఆలోచనలను కట్టేయడమే కాదు..నిద్రకి దూరం చేస్తాయి. డిప్రెషన్‌కీ దారితీస్తాయి. అందుకే అది దూరమైతే కోపం, గోడవ చేయడం, ఏడవడం, ఎదుటివారిని కొట్టడం వగైరా! నిజానికి ఇది పిల్లల్లో ఇతరులపై దాడిచేసే గుణాన్నీ ప్రేరేపిస్తోందట. కాబట్టి బలవంతంగానైనా దూరంగా ఉంచండి అటోంది 'యేనిసెఫ్' ఏడ్చినా, బోర్ కొడుతోందన్నా వాళ్లనలా వదిలేయమంటోంది.

ఈ చర్య కోపాన్నీ చిరాకునీ భరించడం నేరునపతుందట. బోర్ కొట్టడమూ మంచిదేనట. వాళ్లలోంచి సృజనాత్మకతను బయటకు తీస్తుందట. ఇది చెప్పినంత సులువు కాదు. కానీ చేయక తప్పదు. చేస్తారా మరి? □

మాధవదాసు

ఒకప్పుడు వంగ దేశములో మాధవదాసు అనే భక్తుడు ఉండేవాడు. అతని భార్య మరణించిన తర్వాత తన ఆస్తినంతా పేదలకు పంచి ఒక పసుపు పచ్చని వస్త్రాని ధరించి జగన్నాథుని దర్శనానికి వెళ్ళాడు. అక్కడ జగన్నాథుని దర్శించి దేవాలయానికి కొంత దూరంలో ఏకాంతంగా కూర్చొని ధ్యానంలో నిమగ్నమయ్యాడు. జగన్నాథుడు అర్చకులు తనకు పెట్టిన నైవేద్యాన్ని అలాగే బంగారపు తట్టలో తెచ్చి మాధవదాసు ముందుంచాడు. మాధవదాసు కళ్ళు తెరచి చూసేసరికి తన ముందు మధుర పదార్థలున్నాయి కానీ ఎవరూ లేరు. వాటిని భుజించి మాధవదాసు మళ్ళీ ధ్యానంలోకి వెళ్లిపోయాడు. అక్కడ ఆలయంలో బంగారు తట్ట పోయిందని అలజడి రేగింది. సముద్ర తీరంలో ధ్యానం చేస్తున్న మాధవదాసు ముందు ఆ తట్టను చూసి రక్షకభటులు అతన్ని పట్టుక వెళ్ళి నిర్దాక్షిణ్యంగా కొట్టారు. మాధవదాసు ఏ మాత్రమూ చలించక భగన్నామ స్మరణ చేస్తూ ఉండిపోయాడు. ఆలయ ప్రధాన అర్చకునికి ఆ రాత్రి కలలో జగన్నాథుడు కనపడి నీవు భగవంతునికి నైవేద్యం పట్టుకరావద్దు.నీవు నా కోసం తెస్తున్నావు. నేను తింటుంటే కొడుతున్నావు అన్నాడు. అప్పుడతడు మాధవదాసు భక్తిని, భగవంతుని లీలను తెలుసుకొన్నాడు అని చెబుతారు భగవాన్ సత్యసాయి. ఈ కథ ద్వారా మనకు కొన్ని ముఖ్యమైన విషయాలు బోధపడతాయి. భక్తుని యోగక్షేమాల్ని భగవంతుడు నిరంతరం చూస్తూనే ఉంటాడు. భగవంతునికి, భక్తునకు తేడాలేదని తెలుస్తుంది. ఆలయంలో దేవుని పూజించి, బయట జీవుని శిక్షిస్తే హింసిస్తే ఆ దేవుడు సమ్మతించడు. ఇక మాధవదాసు దైవం ఇచ్చిన ఆహారాన్ని స్వీకరించి సంతోషించలేదు. శిక్షించినపుడు దుఃఖించలేదు. అలా ఉంటాన్ని నేర్చుకోవాలి.

ఆధ్యాత్మికం

- రాచమడుగు శ్రీనివాసులు

నూనె తకువా.. రుచి ఎక్కువ

కూరలూ, టిఫిన్ల తయారీలో **నూనె తక్కువగా వాడాలి.** రుచి మాత్రం అదిరిపోవాలి అనుకుంటున్నారా.. అలాంటప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా ఈ సీసాలను వాడుకోవచ్చు. వీటితో స్ప్రేచేస్తే నూనె బిందువులు పడీపడనట్లుగా.. అలా అలా పడతాయి. వంటకాలను నూనెలో ముంచి తీయాల్సిన అవసరమే ఉండదు. ఓ పక్క ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకుంటునే మరోపక్క ఎప్పటిలా రకరకాల రుచులనూ ఆస్వాదించొచ్చు. పైగా వీటిని వాడటం, శుభ్రం చేసుకోవడం కూడా తేలికే. చూడచక్కని ఈ సీసాలు వంటింట్లో ఎక్కువ స్థలాన్ని ఆక్రమించకుండా ఓ పక్కన ఒదిగిపోతాయి కూడా □

చిన్న విషయాలూ మర్చిపోతున్నారా?

రోజూ మనం కలిసి మాట్లాడే స్నేహితురాలే అయినా ఉన్నట్టుండి ఒక్కోసారి తన పేరు వెంటనే గుర్తు రాదు. నచ్చిన సినిమాని ఎన్నో సార్లు చూస్తుంటాం. అయినా హీరోయిన్ పేరు అడిగితే టక్కుల చెప్పలేకపోతాం. కొన్ని సందర్భాల్లో అయితే ఇంటి తాళం చెవి ఎక్కడ పెట్టామో కూడా గుర్తు రాదు. చాలామందికి ఇలాంటి పరిస్థితి ఏదో ఒక సందర్భంలో ఎదురవుతుంది.

ఇలా చిన్న చిన్న విషయాలను సైతం మరచిపోవడానికి వృత్తిపరమైన ఆందోళన, ఒత్తిడి వంటివి కారణమవుతాయంటున్నారు నిపుణులు. ఇలాంటి మతిమరుపును దూరం చేసుకోవాలంటే రోజువారీ జీవనశైలిలో కొన్ని అంశాల్ని అలవాటుగా మార్చుకోవాలంటున్నారు.

పజిల్స్‌తో పదును.. రోజూ పత్రికలు చదవడం చాలామందికి ఉండే అలవాటు. అయితే చాల పత్రికల్లో సుడోకు, పిజిల్స్ పొడుపు కథలు, ఆజిక్‌తో ముడిపడి ఉండే ప్రశ్నలు.. వంటివి కూడా ప్రచురిస్తాం. కానీ ఇవన్నీ పిల్లల కోసమనో లేదంటే అంతగా ఆలోచించేఓపిక లేదనో వాటిని వదిలేస్తుంటారు చాలామంది. కానీ ఈ పజిల్స్ పూర్తి చేస్తున్నప్పుడు మన మెదడు చాలా చురుకుగా పనిచేస్తుంది. ఎక్కడ ఎ పదం నింపామో కూడా గుర్తుపెట్టుకుంటుంది. అందుకే రోజూ ఏదో ఒక సమయంలో వీటిని సాధన చేయడం ద్వారా మతిమరుపును దూరం చేసుకొని జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు.

యోగా... మతిమరపుకి మరో ప్రధాన కారణం తీవ్రమైన ఒత్తిడి. ఆఫీసులో పని భారం అధికంగా ఉన్నా లేదంటే ఏ పనైనా సరిగ్గా పూర్తికాకపోయినా.. ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ పనులు చేయాల్సి వచ్చినా.. మన మెదడుపై ఒత్తిడి పడుతుంది. ఈ క్రమంలో చాలా విషయాల్లో మనకు తెలియకుండానే మతిమరుపు వస్తుంటుంది. దీనికి యోగా చక్కటి పరిష్కారం అంటున్నారు. నిపుణులు. యోగా సాధన చేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఫలితంగా మనలో ఒత్తిడి తగ్గిపోతుంది. దీనితో పాటు ధ్యానం కూడా ఒత్తిడిని దూరం చేసి ఏకాగ్రతను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

తగినంత నిద్ర..... నిద్ర మెదడుకు పూర్తి విశ్రాంతినిస్తుంది. అందుకే సరిపడినంత సేపు నిద్రపోకపోతే మెదడు పనితీరు తగ్గిపోతుంది. ఫలితంగా సమయానికి ఏమీ గుర్తురావు. అలాగేమెదడు కూడా ఒత్తిడికి గురవుతుంటుంది. కాబట్టి రోజూ ఏడెనిమిది గంటలు కచ్చితంగా నిద్రపోవాలి. దీనివల్ల ఉదయం లేవగానే మనసుకు ఉల్లాసంగా, శరీరానికి ఉత్సాహంగా అనిపిస్తుంది. మధ్యకం దూరమై మెదడుకూ ప్రశాంతత చేకూరుతుంది. ఇవన్నీ మతిమరుపును దూరం చేసేవే! అంతేకాదు.. ఉదయాన్నే నిద్ర లేచే వారిలోనూ మెదడు చురుగ్గా పనిచేస్తుందని పలు అధ్యయనాల్లోనూ వెల్లడైంది.

లివర్స్ చేద్దాం... మీరు చేతికి వాచీ ఎలా పెట్టుకుంటారు? టైం చూడటానికి వీలుగా అంటారా? అయితే ఈసారి అలా కాకుండా వాచీని తిరగేసి పెట్టుకోండి. ఎందుకంటే ఇది మన జ్ఞాపకశక్తిన్ని పెంచుతుందట. తిరగేసి వాచీ పెట్టుకున్నప్పుడు మెదట్లో సమయం తెలుసుకోవడానికి కాస్త ఇబ్బంది పడతాం.కానీ అలవాటయ్యే కొద్దీ సమయం చూడడం సులభమవుతుంది. అంటే ఏదశలో వాచీ పెట్టుకున్నా సమయాన్ని గుర్తించగలిగే సామర్థం మెదడుకు అలవడుతుంది. తద్వారా మెదడు చురుకుదనం పెరుగుతుంది. రోజూ వ్యాయామం చేయడం, కాఫీ, టీలకు దూరంగా ఉండడం, నక్రియేటివిటీని పెంచుకోవడం వంటి అలవాట్ల వల్ల కూడా మెదడు చురుకై మతిమరుపు సమస్య దూరమవుతుందంటున్నారు నిపుణులు. □



విజేత తనీషా

ఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్‌డబ్ల్యూ) 15వ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన క్రీడాకారిని తనీషా కశ్యప్ విజేతగా నిలిచింది. బెంగుళూరులో ముగిసిన ఈ టెన్నిస్ సమాఖ్య టోర్నమెంట్‌లో అస్సాంకు చెందిన 22 ఏళ్ల తనీషా మూడు సెట్‌ల పోరాటంలో విజయాన్ని అందుకుంది. ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ ఫైనల్లో భారత్‌కే చెందిన ఆకాంక్షతో జరిగిన మ్యాచ్‌లో 6-7 (5/7). 6-1, 6-1తో గెలుపొందింది. తద్వారా తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య టైటిల్‌ను సొంతం చేసుకుంది. 2 గంటల 19 నిముషాల పాటు జరిగిన ఈ తుది పోరులో తనీషా 10 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో చేజార్చుకున్న తనీషా ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకుంది. కేవలం రెండు గేమ్‌లను మాత్రమే కోల్పోయి మ్యాచ్‌ను దక్కించుకుంది.

తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయిన తనీషా ప్రత్యర్థి సర్వీస్‌ను తొమ్మిది సార్లు బ్రేక్ చేసింది. ఛాంపియన్ తనీషాకు 2,352 డాలర్లు (భారత్ కరెన్సీలో 1 లక్షా 97 వేల రూపాయలు), రన్నరప్‌లో భారత్ ప్లేయర్ ఆకాంక్షకు 1,470 డాలర్లు (1 లక్షా 23 వేల రూపాయలు) మేర ప్రైజ్ మనీగా లభించాయి.

దీపికకు రజతం

ఢిల్లీ: భారత్ స్టార్ దీపికా కుమారి ఆర్చరీ ప్రపంచ కప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఫైనల్స్‌కు చేరిన దీపికా చైనా క్రీడాకారిణి లి జియామన్‌పై ఓటమిపాలైంది. 2022 డిసెంబరులో బేబీకి జన్మనిచ్చిన మూడేళ్ల తర్వాత ప్రపంచ కప్ ఫైనల్‌కు తిరిగొచ్చిన దీపిక కుమారి ఆర్చరీ ప్రపంచ కప్‌లో మూడవ సీడ్‌గా నిలిచింది. భారత్ ప్రీమియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి ప్రపంచ కప్‌ఫైనల్‌లో చైనాకు చెందిన లీ జియామాన్‌తో జరిగిన సెమీస్ పోరులో 0-6 తేడాతో ఓడిపోయి తన 5వ రజత పతకాన్ని గెలుచుకుంది. ప్రపంచకప్ ఫైనల్స్‌లో దీపికి దీంతో 9సారి పాల్గొన్నట్లయింది. కాంస్యం కూడా కైవసం చేసుకుంది. ఇక పురుషుల రికర్వ్ విభాగంలో బొమ్మదేవర ధీరజ్ 4-2తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, దక్షిణ కొరియాకు చెందిన పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లీ వూ సియోక్ నుండి ధీటైన సవాల్‌ను ఎదుర్కొనలేకపోయాడు. దీంతో త్వరగానే అతడు నిష్క్రమించాల్సి వచ్చింది. మెక్సికో క్రీడాకారిణి అలెజాండ్రా వాలెన్సియాతో జరిగిన సెమీ ఫైల్స్‌లో అద్భుత విజయం సాధించిన తర్వాత దీపిక జోరును కొనసాగించలేకపోయింది. అలాగే ముగ్గురు సభ్యుల భారత బృందం కూడా రిక్తహస్తాలతో వెనుదిరిగింది. సెమీ ఫైనల్స్‌లో ఓటమి తర్వాత ప్రథమేష్ వుగే నాలుగో స్థానంలో నిలవగా, ప్రియాంష్, వెన్నం జ్యోతి సురేఖ పతక రౌండ్‌లకు చేరుకోలేకపోయారు.

భారత్ జోరు

హాకీ టోర్నీలో 6-4 గోల్స్ తేడాతో బ్రిటన్ చిత్తు

ఢిల్లీ: సుల్తాన్ జోహర్ కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు తన జోరును కొనసాగిస్తోంది. మలేషియాలో జరిగిన పోరులో భారత్ ఆటగాళ్లు 6-4 గోల్స్ తేడాతో బ్రిటన్ జట్టును ఖంగుతినిపించారు. మ్యాచ్ ఆరంభమైన కొన్ని నిముషాలకే ఆటగాళ్ల దాడులు మొదలయ్యాయి. ఈ క్రమంలో బోణీ బ్రిటన్ 2వ నిముషంలో కొడితే ఆఖరు వరకూ భారత్ అదరగొట్టింది. మొహ్మద్ కొనయిన్ దాద్ 7వ నిముషంలో రెండో సారి 2-2తో స్కోరు సమమైంది. ఇక అక్కడి నుండి భారత్ ప్రతాపానికి పై మెట్టుగా సాగింది. దిల్‌రాజ్ సింగ్ 17వ నిముషం, 50వ నిముషాల్లో, శారదానంద్ తివారీ 20వ నిముషం, 50వ నిముషాల్లో 2 గోల్స్ చేయ

డంతో బ్రిటన్ ఇక మ్యాచ్‌లో తేరుకోలేకపోయింది. మధ్యలో మన్‌మీత్ సింగ్ 26వ నిముషంలో గోల్ సాధించడంతో ఒక దశలో భారత్ 4-2 ఆధిక్యాన్ని అమాంతం పెంచుకుంది. ప్రత్యర్థి జట్టులో రోరి పెన్‌రోజ్ 2వ నిముషం, 15వ నిముషంలోను, మ ఐకేల్ రాయ్‌డెన్ 46వ నిముషం, 59వ నిముషంలో చెరో రెండు గోల్స్‌లో చేసి అంతరాన్ని అయితే తగ్గించగలిగారు. కానీ భారత్ కుర్రాళ్ల ధాటి నుండి పరాజయాన్ని తప్పించలేకపోయారు. ఆరంభంలోనే బ్రిటన్ శిబిరం గోల్ చేయడంతో భారత్ రక్షణ పంక్తి తమ లోపాలను వెంటనే సరిదిద్దుకుంది. దీనికి తోడు స్ట్రయికర్లు కూడా క్రమం తప్పకుండా ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై విజయవంతంగా లక్ష్యంపై గురిపెట్టడంతో భారత్ విజయం సులువైంది. ఇక తొలి మ్యాచ్‌లో భారత్ 4-2తో జపాన్‌ను చిత్తు చేసింది.

శ్రీలంక చేతిలో వెస్టిండీస్ పరాభవం

5 వికెట్ల తేడాతో లంక ఘన విజయం

ఢిల్లీ: శ్రీలంక పర్యటనలో వెస్టిండీస్ మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. పల్లెకెలె వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక 5 వికెట్ల తేడాతో విండీస్‌ను చిత్తు చేసింది. వర్షం అంతరాయం మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో లంక డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌కు ముందుకు జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను కూడా శ్రీలంక 2-1 తేడాతో గెలుచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 38.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలు కావడతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన లంక లక్ష్యాన్ని 37 ఓవర్లలో 232 పరుగులుగా నిర్ధారించారు. విండీస్ ఇన్నింగ్స్‌లో షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ 74 పరుగులతో నాటౌట్‌గాను, రోస్టన్ ఛేజ్ 33 పరుగులతో నాటౌట్‌ను, కిసీ కార్తి 37 పరుగులు చేశారు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు, వాండర్సే, అసలంక తలో 1 వికెట్ పడగొట్టారు. ఈ లక్ష్య ఛేదనలో శ్రీలంక 31.5 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. లంక బ్యాటర్లు నిషన్ మధుష్క 69 పరుగులు, చరిత అసలంక 77 పరుగులతో రెచ్చిపోయి బ్యాటింగ్ చేశారు. ఆఖర్లో కమిందు మెండీస్ 30 పరుగులతో ధాటిగా ఆడి నాటౌట్‌గా నిలిచాడు. విండీస్ బౌర్లలో గుడకేశ్ మోటీ 3 వికెట్లు, అర్జరీ జోసఫ్ 2 వికెట్లు పగడొట్టారు. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో శ్రీలంక ఘనంగా బోణీ కొట్టింది. రెండో వన్డే ఈ నెల 23వ తేదీన పల్లెకెలె వేదికగా జరగనుంది.

కామన్‌వెల్త్ నుంచి హాకీ కనుమరుగవుతోందా?

ప్యారిస్: కామన్‌వెల్త్‌గేమ్స్ పరంగా పారిస్ ఒలింపిక్స్‌లో కంచుపతకాలతో చరిత్రసృష్టించిన భారత్ హాకీ క్రీడాకారులకు షాకింగ్ వార్త ఎదురవుతోంది. గ్లాస్గో వేదికగా 2026లో జరిగే ప్రతిష్టాత్మక కామన్‌వెల్త్‌గేమ్స్‌లో హాకీ పై వేటు పడుతోంది. హాకీ పోటీల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నదని,అ ందుకని మెగా టోర్నీనుంచి ఈ ఆటను తప్పించాలని గ్లాస్గో అధికారులు భావిస్తున్నారు. ఇదే విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన విడుదలచేస్తారని సమాచారం. హాకీ పోటీలకు చెక్‌పెడుతున్నారా అన్నప్రశ్నపైఅ ంతర్జాతీయ హాకీ సమాఖ్యకాని,కామన్‌వెల్త్‌గేమ్స్ ఫెడరేషన్ కానీ పెదవి విప్పడంలేదు. ఈమౌనం నిజంగానే హాకీని విస్మరించాలనే ఆలోచనతో నిర్వాహకులు ఉన్నట్లు తెలుస్తోంది.కామన్‌వెల్త్‌గేమ్స్‌లో హాకీ ఇకపై కనుమరుగవుతున్నదా అనే అనుమానాలు మరింతగా పెరుగుతున్నాయి. రెండుమూడురోజుల్లోనే నిర్వాహకులు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అందరూ ఆశతో చూస్తున్నారు. ఇప్పటివరకూ కామన్‌వెల్త్‌క్రీడల సమాఖ్యనుంచి ఎలాంటి సమాచారంలేదని, ఎలాంటిప్రకటనను ఈస్థితిలో చేయలేమని అంతర్జాతీయ హాకీ సమాఖ్యచెపుతోంది. సిజిఎఫ్‌సైతం ఇదే తరహాలో స్పందించింది. కామన్‌వెల్త్‌క్రీడల షెడ్యూలు రేపటితో ఖరారవుతుందని సిజిఎఫ్ ఒక్క పదంతోముగిచింది. కామన్‌వెల్త్‌దేశాలు మాత్రమే పాల్గొనే ఈక్రీడలు 1998లో ప్రారంభించారు. ఆరంభ సీజన్‌ఋంచి ప్రతి ఏటా హాకీ పోటీలు పెడుతున్నారు. ఈ సారి ఆతిథ్య హక్కులు దక్కించుకున్న స్కాట్లాండ్ దేశం మాత్రం బడ్జెట్ సాకుతో రెండుమూడు క్రీడలను తీసివేయాలనినిర్ణయించింది. హాకీతోపాటు నెట్‌బాల్, రోడ్‌రేసింగ్‌క్రీడలను మినహాయించి ఇతరపోటీలను కొనసాగించాలని గ్లాస్గో ప్రతినిధులు సమాయత్తం అవుతున్నారు. ఆస్ట్రేలియా తప్పుకోవడంతో కామన్‌వెల్త్‌గేమ్స్ 2026 నిర్వహణకు స్కాట్లాండ్ ముందుకు వచినచంది. రెండేళ్ల తర్వాత జులై 23నుంచి ఆగస్టురెండో తేదీవరకూ ఈ క్రీడలు జరుగుతాయి.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 21: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలతో సోమవారం ట్రేడింగ్‌ను ఉత్సాహంగానే ప్రారంభించిన సూచీలు, ఆ జోరుకు ఎంతో సేపు కొనసాగించలేక పోయాయి. దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలకు తోడు, విదేశీ పెట్టుబడులు క్రమంగా తరలిపోవడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలను కోల్పోయిన సూచీలు స్వల్ప నష్టాలను మూటగట్టు

కున్నాయి. చివరికి సెన్సెక్స్ 73.48 పాయింట్ల నష్టంతో 81,151.27 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 72.95 పాయింట్లు కోల్పోయి 24,781.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ముగిసింది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారత్ పెట్రోలియం, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఆటో, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. రంగాల వారీగా ఆటో మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ఎఫ్‌ఎంసిజి, లోహ, విద్యుత్, రియాల్టీ, ఐటి, చమురు, గ్యాస్ షేర్లు 1-3శాతం మేర నష్టపోయాయి.

'ధర్మా ప్రొడక్షన్స్'లో అదర్ పూనావాలా వాటా కొనుగోలు

ముంబై, అక్టోబరు 21: కరణ్ జోహార్‌కు చెందిన ధర్మా ప్రొడక్షన్స్‌లో టీకాల తయారీ సంస్థ సీరం ఇన్‌స్టిట్యూట్ అధినేత అదర్ పూనావాలా భారీగా పెట్టుబడులు పెట్టనున్నారు. పూనావాలా నేతృత్వంలోని 'సెరెనె ప్రొడక్షన్స్' రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టి ధర్మ ప్రొడక్షన్స్‌లో 50 శాతం వాటాలను కొనుగోలు

చేయనుంది. ఈ విషయాన్ని ఇరు కంపెనీలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. మరోవైపు కరణ్‌కు కూడా దీనిలో 50శాతం వాటా ఉంటుంది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా కూడా కొనసాగుతారు. ఇక ఈ సంస్థ సిఇఒగా అపూర్వా మెహతానే ఉంటారు. ప్రస్తుతం వినోద పరిశ్రమ డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టడంతో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వివిధ ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న వైవిధ్య భరితమైన ప్రేక్షకులు నాణ్యమైన కంటెంట్‌ను కోరుకుంటున్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి సెరెనె, ధర్మా ప్రొడక్షన్లు కలిసి పనిచేస్తాయి అని ఒక ప్రకటనలో వెల్లడయింది. ' నా మిత్రుడు కరణ్‌తో కలిసి అత్యంత ప్రఖ్యాత సంస్థలో భాగస్వామి అయ్యేందుకు అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నాను. భవిష్యత్తులో ధర్మ ప్రొడక్షన్స్‌ను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తామని ఆశిస్తున్నా' అని పూనావాలా పేర్కొన్నారు. దీనిపై కరణ్ జోహార్ స్పందిస్తూ ప్రజలపై ముద్ర వేసే చిత్రాలను నిర్మించాలని మా తండ్రి ఆకాంక్షించారు. నా మిత్రుడు అదర్‌తో కలిసి ధర్మా ప్రొడక్షన్స్‌ను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తాం. భావోద్వేగ కథన శక్తి, భవిష్యత్తు వ్యాపార వ్యూహాల సమ్మేళనమే మా భాగస్వామ్యం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ధర్మా ప్రొడక్షన్స్ బహుముఖ కంటెంట్ శక్తి కేంద్రంగా మారుతుందని సిఇఒ మెహతా పేర్కొన్నారు. భారీ సృజనాత్మకతను తీసుకు వచ్చేందుకు ఈ బంధం ఉపయోగపడుతుందన్నారు.



14% పెరిగిన వాహనాల ఎగుమతులు

ముంబై, అక్టోబరు 21: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల కాలంలో భారత వాహనాల ఎగుమతులు 14శాతం పెరిగాయని పరిశ్రమల సంఘం సియామ్ తెలిపింది. ప్రధానంగా ప్యాసింజర్ వాహనాలతో పాటు టూవీలర్ విభాగాల్లో ఎక్కువ వృద్ధి కనిపించింది. సియామ్ విడుదల చేసిన డేటా ప్రకారం, ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య మొత్తం 25,28,248 వాహనాలు ఎగుమతి అయ్యాయి. గతేడాది ఇదే సమయంలో 22,11,457 వాహనాలు విదేశాలకు సరఫరా అయ్యాయి. లాటిన్ అమెరికాతో పాటు ఆఫ్రికా న్నాయని సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర చెప్పారు. ముఖ్యంగా ఆఫ్రికన్ దేశాలు, ఇతర ప్రాంతాల్లో కరెన్సీల విలువ తగ్గిపోవడంతో ఆయా దేశాల్లో కొనుగోళ్లు తగ్గాయి. ఆ ప్రభావం వాహనాల ఎగుమతులపై కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. విదేశీ మార్కెట్లలో ద్రవ్య సంక్షోభం కారణంగా అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఆటోమొబైల్ ఎగుమతులు 5.5శాతం క్షీణించాయి. మొత్తం ఎగుమతుల్లో ప్యాసింజర్ విభాగంలో 12శాతం వృద్ధి నమోదు కాగా, 3,59,145 వాహనాలతో 16శాతం వృద్ధి నమోదైంది.

టాటా ట్రస్టుల కీలక నిర్ణయం!

ముంబై, అక్టోబరు 21: రతన్ టాటా మరణం తర్వాత టాటా ట్రస్టుల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక కథనం ప్రకారం, సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్టులలో నిర్ధిష్ట-కాల పరిమితి నియామకాల వ్యవస్థకు ముగింపు పలికారు. అంటే ట్రస్టీలు శాశ్వత సభ్యులుగా మారుతారు. గురువారం జరిగిన రెండు ట్రస్టుల బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ఈ మార్పు తర్వాత ఇకపై బోర్డుసభ్యులు తామంతట తాము రాజీనామా చేసేంత వరకు కొనసాగుతారు. అదే సమయంలో కొత్త సభ్యుల నియామకానికి ఇకపై బోర్డు ఏకగ్రీవ సమ్మతి కావాల్సి ఉంటుంది. అక్టోబరు 11న టాటా ట్రస్ట్‌లకు అధిపతిగా నోయెల్ టాటా నియమితులైన తర్వాత ట్రస్టులు నిర్వహించిన రెండో బోర్డు సమావేశం ఇది. రెండు ట్రస్టులు సమిష్టిగా టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో సగానికిపైగా వాటాలను కలిగిఉన్నాయి. టాటా గ్రూప్ తరపున అన్ని దాతృత్వ కార్యకలాపాలను ఈ రెండు ట్రస్టుల ద్వారానే నిర్వహిస్తున్నారు. నివేదిక ప్రకారం, టాటా సన్స్‌లో సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు 27.98శాతం, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు 23.56శాతం వాటాలున్నాయి.

ఉద్యోగులకు శాపంగా మారిన ఏఐ!

న్యూఢిల్లీ, అక్టోబరు 21: కృత్రిమమేధ (ఏఐ) ఉద్యోగుల పాలిట శాపంగా మారుతుంది. వివిధ కంపెనీల యాజమాన్యాలు ఉద్యోగుల కార్యకలాపాల స్థానంలో ఏఐని వాడడం ప్రారంభించాయి. దాంతో ఆయా స్థానాల్లోని ఉద్యోగులను తొలగిస్తున్నాయి. థర్డ్‌పార్టీ ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించింది. గతంలో ఈ విభాగంలో ఉన్న 1100 మంది ఉద్యోగులను 400కు కుదించింది. ఫోన్‌పే అక్టోబరు 21న విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం, గత ఐదేళ్లలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో 90శాతం ఏఐ చాట్‌బాట్‌ను వినియోగిస్తున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 వరకు లావాదేవీలు 40 రెట్లు పెరిగాయి. కొవిడ్ 19 పరిణామాల వల్ల గతంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నా ఆటోమేషన్ విధానం కోసం ప్రణాళికలు సిద్ధం చేసింది. దానివల్ల ప్రస్తుతం కంపెనీ రెవెన్యూ పెంచుకునే ప్రయత్నంచేస్తోంది. కస్టమర్ సంతృప్తికి పెద్ద పీట వేస్తూ, అదేసమయంలో గణనీయంగా ఖర్చు ఆదా చేసేలా పనిచేస్తోంది. గతపదేళ్లలో కస్టమర్ నెట్ ప్రమోటర్ స్కోర్ పెరుగుతోందని కంపెనీ తెలిపింది. కంపెనీ వార్షిక నివేదికలో తెలియచేసిన వివరాల ప్రకారం కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఉద్యోగుల సంఖ్య 400కుచేరింది. ఇది గతంలో 1100గా ఉండేది. ఈ విభాగంలో 90శాతం ఏఐను వినియోగిస్తున్నట్లు కంపెనీతెలిపింది. దేశంఅంతటా సంస్థలో దాదాపు 22వేల ఉద్యోగులున్నట్లు పేర్కొంది. 1500 కంటే ఎక్కువ మంది అగ్రశ్రేణి ఇంజినీర్‌లకు కంపెనీ ఉపాధి కల్పిస్తోందని చెప్పింది. ఫోన్‌పే ఆగస్టులో తెలిపిన వివరాల ప్రకారం మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.5,064 కోట్ల ఆదాయం సమకూరినట్లు నివేదించింది. ఇది అంతకుముందు సంవత్సరంలో రూ.2,914 కోట్లుగా నమోదైంది. అంటే యేడాదిలో 74శాతం వృద్ధిని సాధించినట్లయింది. ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో ఇలా ఉద్యోగాలు కోల్పోయే వారి సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ విభాగంలో పనిచేస్తున్న వారు నిరాశ పడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు.



వాణిజ్యం

దీపక్ బిల్డర్స్ గంటల్లోనే 100% సబ్‌స్క్రిప్షన్

ముంబై, అక్టోబరు 21: దీపక్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ కంపెనీ సోమవారం పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకున్న కేవలం గంట లోపే భారీ స్పందన కనిపించింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన కనిపించింది. దీని ప్రభావంతో మొదటి గంటలోనే రిటైల్ ఇన్వెస్టర్లకు ఐపిఒలో కంపెనీ కేటాయించిన కోటా పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఎలాగైనా షేర్లను దక్కించుకోవాలని రిటైల్ ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఐపిఒ వెనుక పరిగెడుతున్నారు. ఇదే క్రమంలో కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.78.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ప్రస్తుతం రిటైల్ కోటా 1.81 శాతానికిపైగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒ వివరాలను పరిశీలిస్తే, కంపెనీ తాజా ఐపిఒ నుంచి మొత్తంగా

రూ.260.04 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో తాజా ఈక్విటీ ఇష్యూ కింద రూ.217.21 కోట్లను సమీకరించడానికి దాదాపు 1.07 కోట్ల ఫ్రెష్ షేర్లను విక్రయానికి ఉంచింది. అలాగే మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ కింద ఉంటుందని వెల్లడైంది. మెయిన్ కేటగిరీలో వస్తున్న కంపెనీ ఐపిఒ ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో అక్టోబర్ 28న లిస్టింగ్ కానున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.192-203 గా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా ఉంచడంతో ఒక లాట్ కొనుగోలుకు రూ.14,819గా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఐపిఒపై క్రేజ్ కొనసాగుతున్న వేళ చాలా మంది బ్రోకరేజ్ అభిప్రాయాన్ని పరిశీలిస్తున్నారు. ఈక్రమంలో దేశీయ బ్రోకరేజ్ సంస్థ స్వస్తిక్ ఇన్వెస్ట్‌మార్ట్ కంపెనీ ఐపిఒ వాల్యుయేషన్ సరైనదని తెలిపింది. 2017లో స్థాపించబడిన కంపెనీ ఉత్తర భారతదేశంలో ఇంజినీరింగ్ అండ్ నిర్మాణ సేవలను విస్తరిస్తోంది. కంపెనీ ఆదాయాలు కూడా మెరుగ్గానే ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.